ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 29.12.2025 | సంపుటి :12 సంచిక : 160 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370






హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## అసెంబ్లీ వేదికగా

# జలజగడం

### నేడు సభకు రానున్న మాజీ సీఎం కేసీఆర్



### ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న మాజీ సీఎం

### నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

హైదరాబాద్(జనంసాక్షి): అసెంబ్లీకి హాజరు కావాలని బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. నేటి నుంచి ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పార్టీ నేతలతో పేర్కొన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసానికి మాజీ మిగతా 2లో..

### నీటిపారుదలశాఖ అంశాలపై

## సీఎం సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అంశాలపై సమీక్ష చేపట్టారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు ఈసమీక్షలో పాల్గొన్నారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర్ణయాలు, తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే మిగతా 2లో..

### అసెంబ్లీ సమావేశాలు కనీసం

## 15 రోజులు నిర్వహించాలి: హరీశ్

హైదరాబాద్(జనంసాక్షి): శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి సగటున 32 రోజులు అసెంబ్లీ నడిపితే.. కాంగ్రెస్ సగటున 20 రోజులే సమావేశాలు నిర్వహించిం దన్నారు. "సభ నడిపేందుకు ప్రభుత్వం జంకుతోంది. మేం ఇచ్చిన అజెండాను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోదు. సభను కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది. ఎన్ని రోజులైనా మిగతా 2లో..



## జలాంతర్గామిలో

# రాష్ట్రపతి ముర్ము ప్రయాణం

దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుంచి కల్వరి శ్రేణి జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ఆమె బయలుదేరారు. రాష్ట్రపతి వెంట నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఉన్నారు. కల్వరి క్లాస్ జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము ప్రయాణించడం ఇదే తొలిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు.



## జనవరి 1 నుంచి

# నుమాయిష్

**చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇది మంచి సదవకాశం**

**పారిశ్రామిక వస్తు ప్రదర్శన ఫిబ్రవరి 15 వరకు కొనసాగనుంది**

**వివరాలు వెల్లడించిన మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్(జనంసాక్షి): నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేయనున్న 85వ అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శన(నుమాయిష్-2026)ను మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభిస్తారని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ ప్రదర్శనలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తమ స్టాళ్లు ఏర్పాటు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. జనవరి 1న ప్రారంభమై ఫిబ్రవరి 15 వరకు కొనసాగనుందన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి రాత్రి పదిన్నర వరకు, శని, ఆదివారాల్లో మిగతా 2లో..



## 'సిగాచీ' సీఈవో అరెస్ట్

### రిమాండ్‌కు తరలించిన పోలీసులు



హైదరాబాద్(జనంసాక్షి): సిగాచీ సంస్థ సీఈవో అమిత్‌రాజ్ సిన్హాను పటాన్‌చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది జూన్ 30న సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో భారీ విస్ఫోటం సంభవించి.. 54 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. వివిధ అంశాలపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో శనివారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా సిగాచీ సీఈవోను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## కొండాపూర్‌లోని పబ్‌లో ఈగల్ బృందం సోదాలు..

### 8 మందికి డ్రగ్ పాజిటివ్



హైదరాబాద్(జనంసాక్షి):కొండాపూర్‌లోని క్వేక్ ఎరీనా పబ్‌లో ఈగల్ బృందం సోదాలు నిర్వహించింది. డ్రగ్స్ తీసుకుంటూ 8 మంది పోలీసులకు చిక్కారు. మొత్తం 14 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. 8 మందికి పాజిటివ్ వచ్చిందని మిగతా 2లో..



### కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు

# దేశ ఆత్మకు గొంతుక

**పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాహుల్**

న్యూఢిల్లీ(జనంసాక్షి):కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మతాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. దిల్లీలోని ఇందిరాభవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు."ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు.మరోవైపు బీజేపీ, రాష్ట్రీయ స్వయం మిగతా 2లో..

### బంగ్లాదేశ్‌లో దాడులపై

## ప్రపంచం స్పందించాలి

అమెరికా కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా పిలుపు

### ఆపరేషన్ సిందూర్ సమయంలో

## పాక్ సైనికులు వణికిపోయారు

- భారత్ దెబ్బకు బంకర్లలో దాక్కున్నారు
- నన్ను కూడా బంకర్లలో దాక్కోవాలని సలహా ఇచ్చారు
- దాయాది అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ సంచలన వ్యాఖ్యలు

## జమ్మూలో పాక్ ఉగ్రవాదుల కలకలం

30మందికిపైగా దాగిఉన్నట్లు

నిఘా వర్గాల వెల్లడి

అప్రమత్తమైన భద్రతా బలగాలు



వివరాలు 2వ పేజీలో..

# పోటెత్తిన పుల్లెంల

### పోరుబిడ్డ పాక హనుమంతుకు కన్నీటి వీడ్కోలు

- వేల సంఖ్యల్లో తరలివచ్చిన ప్రజలు
- భారీ బందోబస్తు మధ్య అంతిమయాత్ర

చండూరు, డిసెంబర్ 28 (జనంసాక్షి): మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు అలియాస్ గణేష్ అంత్యక్రియలు ముగిశాయి. ఆయన స్వగ్రామమైన చండూరు మండలం పుల్లెంల గ్రామానికి ఆదివారం గణేష్ మృతదేహం చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. మాజీ మావోయిస్టులు, పౌర హక్కుల సంఘం నేతలు, విప్లవ రచయితల సంఘం ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 25న ఒడిస్సా ఎదురు కాల్పుల్లో మృతి హనుమంతు మృతిచెందిన విషయం విదితమే. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు మిగతా 2లో..



### కాంగ్రెస్ భావజాలం బతికి ఉంటేనే

# దేశ రక్షణ సాధ్యం

### మత విద్వేష రాజకీయాలతో సమాజానికి తీవ్రనష్టం

- ఉపాధి హామీ పథకాన్ని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్ర
- జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగ
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి



ఖమ్మం(జనంసాక్షి):దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలం ఒక్కటే మార్గం, కాంగ్రెస్ భావజాలం బతికి ఉంటేనే దేశ రక్షణ సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ సంపద, వనరులు దోపిడీకి గురవుతుంటే స్వాతంత్రం తీసుకువచ్చి ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మకమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం వివరించారు.ఈ దేశంలో కొన్ని శతాబ్దాలుగా మతాలు, కులాలు ఎలాంటి భేదం లేకుండా కలిసి జీవనం సాగిస్తున్నాయి కొందరు రాజకీయ లబ్ధి కోసం కులాలు మతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు, విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందవచ్చు కానీ అది సమాజానికి తీరని నష్టం చేకూరుస్తుందని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ దేశ సంపద, వనరులు కార్పొరేట్ వ్యవస్థలకు వ్యక్తులకు పంచడానికి కాదని అన్నారు. గొప్ప ఆశయంతో ఉపాధి హామీ పథకానికి లక్ష కోట్ల బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వంలో మిగతా 2లో..



# కొండలను మింగే అనకొండలు మనపాలకులు

- ఆరావళి ఆర్తనాదాలతో ఎగిసిపడ్డ నిరసన జ్వాలలు
- ప్రకృతి సంపదను కొల్లగొట్టి.. కోట్లు కూడగట్టి..
- అడవులు, గుట్టలను కనుమరుగుచేస్తున్న ఆధునిక దోపిడీ
- మైనింగ్ మాఫియా, కార్పొరేట్ల చేతుల్లో కీలుబొమ్మల్లా ప్రభుత్వాలు
- సహజ వనరుల రక్షణ కోసం తరలివస్తున్న సామాన్యులు
- స్థానికులు సహా గొంతుకలుపుతున్న సోషల్ మీడియా సైనికులు

**జనంసాక్షి ప్రత్యేక కథనం**

జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి (డిసెంబర్ 28) మావోయిస్టులు, ఆ పార్టీ అగ్రనేతల హత్యాకాండ దరిమిలా బొగ్గు విస్తరణ పూనుకున్న మైనింగ్ మాఫియాపై ఆదివాసీలు పెద్దఎత్తున తిరగబడ్డ ఉదంతం ఇటీవల చర్చనీయాంశమైంది. చత్తీస్‌గడ్ రాష్ట్రం అంబికాపూర్‌లో బొగ్గు విస్తరణకు వ్యతిరేకంగా వేలాదిమంది ఆదివాసీలు ఘటనా స్థలానికి వెళ్లి పోలీసులకు ఎదురు నిలిచారు. లాఠీచార్జి, టియర్ గ్యాస్‌ను లెక్కచేయకుండా తమ రక్షణ కోసం ప్రతిగా రాళ్ల దాడులకు దిగారు. మూడువారాల క్రితం జరిగిన ఈ ఘటన పెద్దగా వెలుగుచూడకపోయినప్పటికీ.. తాజాగా ఆరావళి పర్వతాల విషయమై కేంద్ర ప్రభుత్వం మీద తీవ్ర నిరసన వ్యక్తమైంది. దశాబ్దాలుగా అక్రమ మైనింగ్, రియల్ ఎస్టేట్, అటవీ నిర్మూలన మిగతా 2లో..

**అగ్గిపుల్ల, సబ్బుబిల్లా, కుక్కపిల్లా కాదేదీ కవితకనర్హం అనే శ్రీశ్రీ పంక్తిని పాలకులు పుణికిపుచ్చుకున్నారో ఏమోగానీ.. అడవులు, గుట్టలు, కొండలు, పర్వతాలు, చెట్టూచేమలూ అన్నతేడాలేకుండా మింగేస్తున్నారు. స్లో పాయిజన్ ఎక్కించినట్టుగా క్రమక్రమంగా ప్రకృతి విధ్వంసానికి తెరతీస్తున్నారు. చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా, సమస్త ప్రాణికోటికి రక్షక కవచాలుగా ఉన్నటువంటి వనరులనూ ఒక్కొక్కటిగా చెరబడుతున్నారు. కార్పొరేట్ల చేతుల్లో కీలుబొమ్మలా మారి అభివృద్ధి పేరిట ఆధునిక దోపిడీకి పూనుకుంటున్నారు. చెమ్మగిల్లుతున్న చెట్లూ.. గుండెలవిసేలా గుట్టలూ.. పర్వతాల హాహాకారాలూ ఇవేవీ పట్టని పాలకులు.. మైనింగ్ మాఫియాకు సకల అనుమతులిస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు. సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ఆర్తనాదాలు పెడుతున్న ఆరావళి పర్వతశ్రేణులపై 'జనంసాక్షి' ప్రత్యేక కథనమిది..!**

### ఆపరేషన్ సిందూర్‌తో

# ప్రపంచ దేశాలకు మన సత్తాచాటాం

- దేశ భద్రతపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం
- దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణం
- క్రీడల పరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయం
- 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ(జనంసాక్షి):'మన్‌కీ బాత్' కార్యక్రమం 129వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఇందులో భాగంగా 2025లో భారతదేశం గర్వించదగిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ ప్రపంచ దేశాలకు తన బలాన్ని చూపించిందని.. దేశ భద్రతపట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణంగా మారిందన్నారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు కూడా దేశ ప్రజల్లో ఇదే స్ఫూర్తి కనిపించిందని పేర్కొన్నారు. క్రీడల పరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయమని మోదీ పేర్కొన్నారు. 12 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుందని.. మహిళల క్రికెట్ జట్టు మొదటిసారి వన్డే ప్రపంచ కప్‌ను మిగతా 9లో..

### కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు

# దేశ ఆత్మకు గొంతుక


సేవక్ సంఘ్‌లకు ఉన్న సంస్థాగత బలాన్ని కొనియాడుతూ, కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందంటూ ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంతలోనే దిగ్విజయ్ వ్యాఖ్యలకు ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత శశిథరూర్ మద్దతు తెలిపారు. ఢిల్లీలోని ఇందిరా భవన్?లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ పక్క పక్కనే కూర్చొన్నారు. ఈ క్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా శశిథరూర్ సమాధానమిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతం కావాలి : శశిథరూర్

"మా సంస్థ (కాంగ్రెస్) బలోపేతం చేయాలి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేను, దిగ్విజయ్ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం. మేము స్నేహితులం. ఇది కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవం. మన విశేషమైన చరిత్రను, దేశానికి పార్టీ చేసిన సేవలను మనం గుర్తుచేసుకునే రోజు'' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు."బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైంది. 1885 ఐఎన్?సీ మొదటి సమావేశం నుంచి ఈ పార్టీ దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో, రాజకీయ పరిణామంలో ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈ రోజు ఇందిరాభవన్?లో స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరిగాయి" అని ఎక్స్‌లో శశిథరూర్ పోస్ట్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ సైనికులు వణకిపోయారు

- భారత్ దెబ్బకు బంకర్లలో దాక్కున్నారు
- నన్ను కూడా బంకర్లలో దాక్కోవాలని సలహా ఇచ్చారు
- దాయాది అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ సంచలన వ్యాఖ్యలు



ఇస్లామాబాద్(జనంసాక్షి):దాయాది దేశం పాకిస్తాన్ అసలు రంగు బయట పడింది. లోన లొటారం పైన పటారం అన్న చందంగా ఇన్ని రోజులు ఆపరేషన్ సిందూర్‌పై పాక్ నేతలు చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా బొక్కబోర్లాపడ్డారు.భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ సైన్యం బంకర్లలో దాక్కున్నారని ఏకంగా ఆ దేశ అధ్యక్షుడే ఒప్పుకోవడం సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో బయటకు వచ్చింది. పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తాజాగా ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌పై భారత్ దాడులు చేసింది. ఈ సందర్భంగా భారత్ దెబ్బకు పాకిస్తాన్ సైన్యం బంకర్లలో దాక్కున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారు. నన్ను కూడా బంకర్లలో దాక్కోవాలని సలహా ఇచ్చారు. కానీ, నేను అలా చేయలేదు అంటూ కామెంట్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్, ఆసిమ్ మునీర్ ఓవరాక్షన్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌ను పాక్ సైన్యం ధీటుగా ఎదుర్కొందని భారత్ యుద్ధ విమానాలనే కూల్చివేసినట్టు వ్యాఖ్యలు చేశారు. ఇక, తాజాగా జర్దారీ వ్యాఖ్యలతో పాక్ నేతలు, అధికారుల గాలి తీసినట్టు అయ్యింది.కాగా, పాకిస్తాన్ ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమవుతోంది. ఆపై అధ్యక్షుడు జర్దారీ చేసిన ఈ ప్రకటన పాకిస్తాన్ బలహీనమైన స్థితిని హైలైట్ చేస్తుంది. తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అప్పులతో సతమతమవుతున్న పాకిస్తాన్‌కు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక సైనిక సంసిద్ధతకు సామర్థ్యం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో, పాకిస్తాన్ సైన్యం బంకర్లలో దాక్కోవడం దాని అంతర్గత అభద్రతా భావాన్ని, ఒత్తిడిని బహిర్గతం చేసింది.

భారత్ దాడులు..

ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కు చావుదెబ్బ తగిలింది. పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ దాడి చేయడంతో పెద్ద సంఖ్యలో ముష్కరులు హతమయ్యారు. ఉగ్రవాద స్థావరాలు, శిక్షణా కేంద్రాలు నేలమట్టమయ్యాయి. పాక్ వైమానిక కేంద్రాలు, యుద్ధ విమానాలు సైతం ధ్వంసమయ్యాయి. ఆపరేషన్ సిందూర్‌తో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడం ఇప్పట్లో సాధ్యం కాదని సాక్షాత్తూ పాకిస్తాన్ సైన్యమే చెబుతోంది. భారత సైన్యం సత్తా ఏమిటో పొరుగు దేశానికి తెలిసొచ్చింది. దాంతో ముందు జాగ్రత్త చర్యగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) సరిహద్దు అయిన నియంత్రణ రేఖ(ఎల్ఓసీ) వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. కీలక ప్రాంతాల్లో కౌంటర్-డ్రోన్ వ్యవస్థలను మోహరించింది. మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడితే సిందూర్ మళ్లీ ప్రారంభమవుతుందని భారత ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. అందుకే ఆపరేషన్ సిందూర్ 2.0 భయం పాకిస్తాన్‌ను వెంటాడుతోంది.

## బెంగాల్ ఎన్నికల చీఫ్‌కు వై-ప్లస్ కేటగిరీ భద్రత

### సర్‌పై విమర్శల వేళ కేంద్రం ప్రభుత్వం అప్రమత్తం


కోల్‌కతా(జనంసాక్షి):పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మనోజ్ అగర్వాల్‌కు కేంద్ర ప్రభుత్వం సాయుధ భద్రత కల్పించింది. రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 58 లక్షలమంది పేర్లను తొలగించడంతో పలువురు ప్రభుత్వ నేతలు ఎన్నికల కమిషన్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో బీఎల్‌వోలు, ఇతర అధికారులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో మనోజ్ అగర్వాల్‌కు కూడా ముప్పు పొంచి ఉందని పలు కేంద్ర సంస్థలు ఇచ్చిన సమాచారం మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. భద్రతలో భాగంగా అగర్వాల్ భద్రత కోసం సీఐఎస్ఎఫ్ విభాగానికి చెందిన 12మంది సిబ్బంది ఆయనకు సెక్యూరిటీగా ఉంటారు. పశ్చిమ బెంగాల్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితా సవరణ విచారణలు జరుగుతున్నాయని.. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 3,234 కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అధికారిక లెక్కల ప్రకారం.. ఓటరు జాబితా నుంచి 58.20లక్షల పేర్లను తొలగించినట్లు వెల్లడించింది. వీరిలో దాదాపు 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, మరో 12లక్షల మంది వివరాలు తెలియలేదని పేర్కొంది. వీటిలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపడానికి ఓటర్లకు జనవరి 17 వరకు అవకాశం ఇవ్వడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఈసీ కేంద్రాలకు వస్తున్నట్లు తెలిపింది.

## శాంతికి ముందుకు రాకపోతే సైన్యంతో సమాధానమిస్తాం

### ఉక్రెయిన్ పుతిన్ హెచ్చరిక

**మాస్కో(జనంసాక్షి):**రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు శాంతి చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతియుత మార్గం ద్వారా సమస్య పరిష్కారానికి ఉక్రెయిన్ ముందుకు రాకపోతే.. సైనిక మార్గాలను అనుసరించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ భేటీ కానున్న నేపథ్యంలో.. పుతిన్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం.రష్యా మిలిటరీ కమాండ్ పోస్టును పుతిన్ సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరిసిమోవ్, రష్యన్ దళాలతో చర్చించారు. అనంతరం పుతిన్ మాట్లాడుతూ.. ఒక వేళ ఉక్రెయిన్ అధికారులు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు ఇష్టపడకపోతే.. ప్రత్యేక సైనిక చర్యతో తమ లక్ష్యాలను సాధిస్తామని హెచ్చరించారు

# కొండల్ని మింగే అనకొండలు మన పాలకులు



వల్ల ఆరావళి పర్వతాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి. రాజస్థాన్, హర్యానాలో డజన్ల కొద్దీ కొండలు పూర్తిగా కనుమరుగయ్యాయి. పేలుళ్లు, ధూళి కాలుష్యం, భూగర్భ జలాల క్షీణత ఇవన్నీ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అత్యంత పురాతన పర్వతాలు ప్రమాదంలో పడ్డాయని స్థానికులు, దేశంలోని పర్యావరణ ప్రేమికులు ఆందోళన బాట పట్టారు.

**నాలుగు రాష్ట్రాలకు రక్షణ**

ఆరావళి పర్వతాలు – ప్రపంచంలోనే అతి పురాతనమైన మడత పర్వత శ్రేణులు. ఈ పర్వతాలు ఢిల్లీ నుంచి హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకు సుమారు 700 కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయి. భారత్ రక్షణగా పెట్టని గోడలా ఉన్నాయి. ఆరావళి పర్వత శ్రేణి లేకుంటే ఉత్తర భారతదేశం ఏడారిలా మారిపోయి ఉండేది. హిమాలయాలకంటే కూడా పురాతణమైంది ఆరావళి పర్వత శ్రేణి. ప్రస్తుతం ప్రమాదంలో ఉన్నాయని సోషల్ మీడియాలో సేవ్ ఆరావళి అనే హ్యాష్‌ట్యాగ్ పేరిట వైరల్ అయింది. రాజస్థాన్ లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళనకు దిగారు. సుప్రీంకోర్టు తీర్పు క్రమంలో ఆరావళి పర్వతాలను కాపాడే ఉద్యమం మరింత ఉధృతం అయింది. దేశవాప్యంగా విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. విపక్షాలు సైతం ఆరావళి విధ్వంసాన్ని ఆపాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఆరావళి పర్వతాల్లో అరుదైన, గొప్ప ఖనిజాలు ఉన్నాయి. ఇప్పటికే మైనింగ్ చేస్తున్నారు. దీనివల్ల పర్యావరణం దెబ్బతినడమే కాదు.. వన్యప్రాణులకు కూడా దిక్కు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతోంది. ఇది మరణ శాసనమే అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ హెచ్చరించారు.

**సుప్రీం తీర్పునిచ్చినా..**

కేంద్ర ప్రభుత్వ కమిటీ సిఫార్సు మేరకు నవంబర్ 20న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో సేవ్ ఆరావళి ఉద్యమం మరింత ఊపందుకుంది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తున్నవాటిని పర్వతాలుగా చెప్పలేమనే వాదనను సుప్రీం కోర్టు అంగీకరించడం గమనార్హం. దీంతో ఆరావళి పర్వతాల్లో 100 మీటర్ల కంటే (328 అడుగులు) తక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాల్లో మైనింగ్ జరుపుకోవచ్చని కేంద్రం భావించింది. దీనిపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆరావళి విస్తీర్ణంలో 90 శాతానికిపైగా రక్షిత ప్రాంతంగానే ఉంటుందని పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ స్పష్టం చేశారు. మొత్తం 1.44 లక్షల చ.కి.మీ విస్తీర్ణంలో కేవలం 0.19శాతం పరిధిలోనే తవ్వకాలకు అనుమతి ఇచ్చినట్టు చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అత్యంత కఠినమైన నిబంధనలు ఉంటాయని, కొత్తగా ఎక్కడ పడితే అక్కడ మైనింగ్ లీజులు ఇవ్వబోమని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ ప్రాంతంలో మైనింగ్‌పై పూర్తి నిషేధం కొనసాగుతుందన్నారు.

**ధ్వంసం చేస్తే వినాశనమే..!!**

ఆరావళి పర్వతాల్లో అక్రమ మైనింగ్, అక్రమ కట్టడాలతో పర్యావరణం తీవ్రస్థాయిలో దెబ్బతింటుంది. మైనింగ్‌తో వచ్చే ధూళితో ఎడారి రాష్ట్ర రాజస్థాన్ దుర్భర పరిస్థితులను ఎదుర్కొవాల్సి వస్తుందంటున్నారు పర్యావరణవేత్తలు. ఎడారీకరణ తీవ్రతరమై దూళి తుఫానులు, నీటి కొరత పెరుగుతాయి. ఈ పర్వతాలు కనుమరుగైతే ఉత్తర భారతదేశం మొత్తం ఇసుక మేటలతో ఎడారిగా మారే ప్రమాదం ఉంది. వేడిగాలులు పెరిగి వర్షాభావ పరిస్థితులు తలెత్తి వ్యవసాయం కుదేలైపోతుంది. ఉష్ణోగ్రతలు హెచ్చి నివాస యోగ్య పరిస్థితులూ మృగ్యమవుతాయి. ఇసుక తుఫానుల వల్ల సారవంతమైన మైదానాలు సాగుకు అనుకూలించకుండా పోతాయి. అందుకే ఆరావళిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

**మోడీ గ్లోబల్ టాక్, లోకల్ టాక్ డిఫరెంట్**

**– జైరాం రమేష్, కాంగ్రెస్ నేత**

కాలుష్య ప్రమాణాలను సడలించడం, పర్యావరణం, అటవీ చట్టాలను బలహీనపరచడం, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్, పర్యావరణానికి సంబంధించిన ఇతర సంస్థలను నిర్వీర్యం చేయడం వంటివి కేంద్ర సర్కారు చేస్తోంది. పర్యావరణ సమతుల్యతపై మోదీ సర్కార్ దృఢ నిశ్చయంతో దాడి చేసిందనడానికి ఆరావళి పర్వతాలు మరొక ఉదాహరణ. పర్యావరణ సమస్యల విషయానికి వస్తే ప్రధాని మోదీ ప్రపంచ చర్చకు, ఆయన లోకల్ వాక్‌కు మధ్య ఎలాంటి సంబంధం లేదు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని బలిచేస్తే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు. ఆరావళి రక్షణకు కఠిన చట్టాలు, అటవీ పునరుద్ధరణ అవసరం. పాలకులు పగ తీర్చుకోవడం మాని, ప్రకృతిని కాపాడే బాధ్యత తీసుకోవాలి.

### కాంగ్రెస్ భావజాలం బతికి ఉంటేనే

# దేశ రక్షణ సాధ్యం



కేటాయిస్తే ఆ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర జరుగుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని ప్రపంచమంతా జాతిపితగా కొలుస్తుంటే స్వాతంత్రం వచ్చి ఆరు నెలలు తిరగకముందే ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తులు ఆయనను భౌతికంగా నిర్మూలించారు కానీ ఆయన ఆలోచనను నిర్మూలించలేరని డిప్యూటీ సీఎం అన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం, ఈ పథకాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎండగట్టేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు పేదల కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పోరాటం ఉధృతం చేస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ దేశానికి, రాష్ట్రానికి సమాజంలోని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేశాయో వివరించేందుకు జనవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలని డిప్యూటీ సీఎం కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆరోజు ప్రతి ఇంటిపైన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి, కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని వివరిస్తూ కరపత్రాలు పంచాలని, కండువాలు ధరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత ప్రజాస్వామ్య పునాదులపై, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారతదేశము ఎదగ దానికి కారణమైన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు.ఆనాటి నుంచి ఈరోజు వరకు పరిపాలనే కాకుండా సామాజిక మార్పునకు కూడా కాంగ్రెస్ పార్టీ పునాదులు వేసింది, అసమానతలు తొలగించి లౌకికవాదం, మహిళా సాధికరత, అంటరానితనం నిర్మూలన, ప్రతి పౌరునికి ఓటు హక్కు తన ప్రభుత్వాన్ని తనే ఎన్నుకునే అవకాశాలను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అలాంటి గొప్ప పార్టీ పుట్టినరోజు ఈరోజు అని డిప్యూటీ సీఎం వివరించారు.దేశం స్వాతంత్రం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనీసం గుండుసూది కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఆ పరిస్థితి నుంచి బయటికి వచ్చి హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే పరిస్థితి ఈరోజు వచ్చింది అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని డిప్యూటీ సి ఎం అన్నారు.పేదవాడు ఆత్మగౌరవంతో బతికేందుకు 20 సూత్రాల కార్యక్రమం, జమిందార్లు, జాకిర్దారులు, పెత్తందార్ల చేతుల్లో భూములు పెట్టుకుని పేదలకు నరకయాతన చూపిస్తుంటే భూ సంస్కరణల ద్వారా లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను బ్యాంకులు జాతీయం చేసి సామాన్యుడు కూడా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం కలిగిందంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని డిప్యూటీ సీఎం అన్నారు. పాలనలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆర్టిఐ చట్టం, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని యుజిసి ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. నవోదయ విద్యాలయాలు, సైంటిఫిక్ టెంపర్ మెంట్ ఈ దేశంలో నిలబడేందుకు సైన్స్ మరియు టెక్నాలజీ ముందు భాగంలో ఉండాలని నెహ్రూ కాలం నుంచి రాజీవ్ గాంధీ వరకు అనేక వ్యవస్థలను ఈ దేశంలో ఏర్పాటు చేశారు అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలతో పోటీపడి ఎందుకు ఐఐటీలు, ఐఐఎంలు కాంగ్రెస్ పాలనలోనే స్థాపించబడ్డాయి, అమెరికాలోని ప్రముఖ టెక్ కంపెనీల సీఈవోలుగా భారతీయులు రాణిస్తున్నారు అంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఐఐఎం వంటి మేనేజ్మెంట్ సంస్థలే కారణమని తెలిపారు.

## జమ్ములో పాక్ ఉగ్రవాదుల కలకలం

**శ్రీనగర్(జనంసాక్షి):**జమ్మూ ప్రాంతంలో 30 మందికి పైగా పాకిస్థానీ ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాలు పేర్కొనడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఉగ్ర స్థావరాలు గుర్తించడానికి భద్రతా దళాలు కొండలు, అడవులు, మారుమూల లోయల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఉగ్రవాదులను ట్రాక్ చేయడానికి డ్రోన్లు, థర్మల్ ఇమేజర్లు, గ్రౌండ్ సెన్సార్లను మోహరించినట్లు అధికారులు తెలిపారు. జమ్మూలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోవడంతో ఉగ్రవాదులపై నిరంతర నిఘా కోసం పర్వత ప్రాంతాల్లో తాత్కాలిక నిఘా స్థావరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో మంచు కురుస్తోండడంతో చొరబాట్లకు ఇదే అదునుగా భావించిన ఉగ్రమూకలు అంతర్జాతీయ సరిహద్దును దాటుకుని దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని సరిహద్దు భద్రతా దళం అధికారి వెల్లడించారు. అయితే ఆ ప్రయత్నాలను తమ దళాలు తిప్పికొడుతున్నాయన్నారు. సరిహద్దుల్లో ఉగ్ర కదలికల నేపథ్యంలో కశ్మీర్‌లోని గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయన్నారు.

## జనవరి 1 నుంచి నుమాయిష్

రాత్రి 11 గంటల వరకు ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రవేశ రుసుం రూ.50గా నిర్ణయించినట్లు చెప్పారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఉచితమన్నారు. నుమాయిష్‌లో 1,050 స్టాళ్లకు అనుమతిచ్చినట్టు తెలిపారు.

## కొండాపూర్‌లోని పబ్‌లో ఈగల్ బృందం సోదాలు..

పోలీసులు తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా క్వేక్ ఎరీనా పబ్‌లో ఉక్రెయిన్‌కు చెందిన ప్రముఖ డీజే ఆర్బాట్స్‌తో కాన్సర్ట్ నిర్వహించారు. ఈ క్రమంలో సైబరాబాద్ పోలీసులతో కలిసి పలు బబ్బుల్లో ఈగల్ బృందం తనిఖీలు నిర్వహించింది. డ్రగ్స్ కేసుల్లో 10 రోజుల్లో 27 మందిని ఈగల్ బృందం అరెస్ట్ చేసింది. అరెస్టయిన వారిలో ఐదుగురు విదేశీ మహిళలు సహా 17 మంది వినియోగదారులు ఉన్నారు. నిందితుల వద్ద నుంచి 68 గ్రాముల కొకైన్, 50.5 గ్రాముల ఎండీ ఎంఏ, 382 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

# అసెంబ్లీ వేదికగా జలజగడం

సీఎం చేరుకు న్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అం శంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వా త క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేస్తామని కేసీఆర్ఇప్పటికే ప్రకటించిన విషయం తెలి సిందే. కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశం లో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు సీఎం రేవంత్‌రెడ్డి కూడా దీటుగానే బదు లిచ్చారు. తనదైన శైలిలో ఆయన విమర్శలు గుప్పించారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగు తోంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా ఉండే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టింటి నట్లు, అసెంబ్లీని భ్రష్టు పట్టిస్తుందని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మొదటి టర్మ్‌లో ఏడాదికి 32 రోజులు అసెంబ్లీని నడిపిస్తే, కాంగ్రెస్‌రెండేళ్లలో 2024లో 24 రోజులు, 2025లో 16 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు పెట్టిందన్నారు. బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.కాంగ్రెస్ హయాంలో రెండు సంవత్సరాల్లో 40 రోజులు మాత్రమే సభ నడిపారని హరీశ్‌రావు ఆరోపించారు. అంటే సగటున 20 రోజులు మాత్రమే సభ నడిపారని పెట్టడం లేదని అన్నారు. ఏడాదికి 45 రోజులు అసెంబ్లీ పెట్టాలని అన్న కాంగ్రెస్ నేడు 20 రోజులకు కుదించిందని అసహనం వ్యక్తం చేశారు. ఇద్దరు ఎమ్మెల్యేలు చనిపోతే రెండు రోజులు సంతాప తీర్మానాలు పెట్టారు, మూడు శ్వేతపత్రాలు, ఒక రోజు కాళేశ్వరం కమీషన్ రిపోర్టు, బీసీ రిజర్వేషన్లపై ఒక రోజు మాత్రమే సభ పెట్టారన్నారు. ప్రతిపక్షంపై బురద జల్లడానికే సమావేశాలు పెడుతున్నారు తప్ప ప్రజా సమస్యలు చర్చించడానికి మాత్రం కాదని హరీశ్‌రావు విమర్శించారు. అసెంబ్లీని నడపడానికి ప్రభుత్వం భయపడుతోందన్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఇచ్చిన ఒక్క అంశంపై చర్చ పెట్టకపోతే అసెంబ్లీని నడిపి ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు.

### నీటిపారుదలశాఖ అంశాలపై సీఎం సమీక్ష

అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించారు. ప్రాజెక్టు ప్రతిపాదించినప్పటి నుంచి పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో నిర్ణయాలు, పురోగతి, గత రెండేళ్లుగా పనులు.. ఇలా అన్ని వివరాలు తీసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వనున్న ప్రజెంటేషన్‌కు సంబంధించి కూడా చర్చ జరిగినట్లు తెలిసింది.





# పోటెత్తిన పుల్లెంల

అలియాస్ గణేశ్ బూటకపు ఎన్ కౌంటర్ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ఆరోపించారు. అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీ.జే.పీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లకు పాల్పడుతోందన్నారు. అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కంగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల**

పాక హనుమంతు మృతదేహానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... చదువుకునే రోజుల్లో నల్లగొండ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో నాకు జూనియర్‌గా హనుమంతు ఉన్నాడని తెలిపారు. హనుమంతు నేను విద్యార్థి సంఘంలో పనిచేశామని గుర్తు చేసుకున్నారు. పీడిత ప్రజల కోసం తుది శ్వాస విడిచే వరకు కృషిచేసిన గొప్ప మహానీయుడని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కంగార్ పేరుతో నక్సలైట్లను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యలను మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఖండించారు. పేద ప్రజల కోసం పనిచేస్తున్న మావోయిస్టులను అరెస్టు చేసి జనజీవన స్రవంతిలో కలిపే విధంగా కృషి చేయాలి తప్ప ఎన్‌కౌంటర్లు చేసి ప్రాణాలు తీయడం సబబు కాదన్నారు. యావత్తు ప్రజానీకం కోసం పనిచేసిన నాయకులు ఎప్పటికీ తమ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.

# బంగ్లాదేశ్‌లో దాడులపై ప్రపంచం స్పందించాలి

వాషింగ్టన్(జనంసాక్షి):బంగ్లాదేశ్‌లో హిందువులకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులపై అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణలపై దీపూ చంద్రదాస్ అనే యువకుడిని ఓ మూక హత్య చేసిన సంగతి తెలిసిందే. దీన్ని రో ఖన్నా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి విద్వేషపూరిత చర్యలకు వ్యతిరేకంగా ప్రపంచం తన గొంతుకను వినిపించాలని ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్‌లో వస్త్ర కార్మికుడు దీపూ చంద్రదాస్ హత్య అత్యంత భయంకరమైనదని రో ఖన్నా అభివర్ణించారు. విద్వేషం, మతతత్వంతో జరుగుతున్న ఇలాంటి నీచమైన చర్యలను కచ్చితంగా ఖండించాలన్నారు. వాటికి వ్యతిరేకంగా అందరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు. అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి కూడా ఈ ఘటనను ఖండించారు. బంగ్లాదేశ్‌లోని అన్ని వర్గాల భద్రత కోసం ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మత, భావ ప్రకటన స్వేచ్ఛకు అమెరికా మద్దతిస్తుందన్నారు.యువ నాయకుడు ఇంక్విలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో ఆ దేశంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూ దాస్ హత్య జరిగింది. ఈ ఉదంతం మరవక ముందే అమృత్ మొండల్ అలియాస్ సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

**బంగ్లాదేశ్ ఉద్రిక్తతలపై లండన్‌లో నిరసనలు.. ఖలిస్థానీల అడ్డంకులు**


బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తతలకు వ్యతిరేకంగా లండన్‌లోని ఆ దేశ హైకమిషన్ వెలుపల చేపట్టిన ఆందోళనలను ఖలిస్థానీలు అడ్డుకున్నారు బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న హింసను వ్యతిరేకిస్తూ.. శనివారం హిందూ సమాజం నేతృత్వంలో కొందరు వ్యక్తులు లండన్‌లోని హైకమిషన్ వద్ద నిరసన చేపట్టారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఖలిస్థానీలు జెండాలతో భారత వ్యతిరేక నినాదాలు చేస్తూ.. నిరసరకారులను ఇబ్బందిపెట్టారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**కాంగ్రెస్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు..**

పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో మైనార్టీ ప్రజలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న హింసాత్మక ఘటనలను కాంగ్రెస్ నేత రషీద్ అల్వి ఖండించారు. దీనికి అక్కడి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వీటి పట్ల భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసినంత మాత్రాన ఎటువంటి ప్రయోజనం ఉండదని.. ఎందుకంటే భారత్‌లో కూడా మైనార్టీలు దారుణ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీకి భారత్‌పై ఉన్న వ్యతిరేకతను తెలియజేస్తున్నాయని భాజపా ఆగ్రహం వ్యక్తం చేసింది.

# పాలమూరు-రంగారెడ్డి చుట్టూ రాష్ట్ర రాజకీయం





**ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలన్నీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చుట్టూ తిరుగుతున్నాయి. కేసీఆర్, రేవంత్ రెడ్డి వయా కవిత అన్న చందంగా మారింది. ఈ మధ్యకాలంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధానంగా నది జలాలపై మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా తాము ఆరు అనుమతులు తీసుకువచ్చామని, 95 టీఎంసీలకు అనుకూలంగా ఉంటే కాంగ్రెస్ పార్టీ 45 టీఎంసీలకు ఎందుకు ఒప్పుకుందని లేవనెత్తారు. ఇదే క్రమంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ తప్పలను ఎత్తిచూపారు. కేసీఆర్ కూతురు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై నాయకుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టింది. దీంతో రాష్ట్ర రాజకీయమంతా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నదీ జలాల చుట్టూ తిరుగుతోంది.**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :

## కేసీఆర్.. రేవంత్ రెడ్డి.. వయా కవిత

- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను గంగలో కలిపిన అన్ని పార్టీలు
- డిండి లిఫ్ట్‌ను రద్దు చేసి.. రెండు జిల్లాలను కాపాడాలని డిమాండ్

పాలమూరు-రంగారెడ్డి ప్రజలకు మాత్రం నీటి రంగాల్లో తీవ్ర నష్టమే జరుగుతున్నది. సాగుతాగునీటికి భవిష్యత్తులో మరింత కరువు ఏర్పడి పరిస్థితి నెలకొంది. రెండు దశాబ్దాలపాటు ఈ ఎత్తిపోతల పథకం సాధనకు మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారు. మొట్ట మొదటగా షాద్‌నగర్ ఎత్తిపోతల పథకం పేరుతో ప్రజలు రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. జూరాల ప్రాజెక్టు ఎగువ నుంచి నీరు తరలించే విధంగా చేపట్టి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు. జిల్లాలో పెద్దఎత్తున తీవ్రమైన ఒత్తిడి తేవడంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హామీ తరువాత మరి కొన్ని నిరసన కార్యక్రమాల్లో భాగంగా కిరణ్ కుమార్ రెడ్డి జీవో జారీ చేశారు. కానీ పనులు మాత్రం అప్పుడు ప్రారంభం కాలేదు. జూన్ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లక్ష్యాలను కాకుండా దారి మళ్లించి దిగువన శ్రీశైలం ప్రాజెక్టులోకి 2015లో శంకుస్థాపన చేశారు. మూడు సంవత్సరాల కాలంలో పూర్తి చేయడానికి అవకాశం ఉన్న ప్రాజెక్టును ఎనిమిదేండ్లు గడిచినా పూర్తి కాలేదు. జూన్ 12, 2025న నల్లగొండ జిల్లాలో డిండి లిఫ్ట్ పనులకు శంకుస్థాపన చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సాధన పోరాటానికి ఇరవై ఏళ్ల చరిత్ర ఉంది. డిండి లిఫ్ట్ కోసం ఒక్క పోరాటం జరిపిన చరిత్ర కూడా పెద్దగా ఎక్కడా లేదు. ఈ విషయం అప్పటి తెరాస అధ్యక్షుడు కెసిఆర్‌కు తెలుసు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్వేల మీద సర్వేలు చేశారు. కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇదంతా లోపాయికారిగా జరిగిందనే చర్చ కూడా వచ్చింది.

### సంజాయిషీకి, సమాధానాలకు డిమాండ్

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకం లాంటి ఒక ప్రతిపాదన లేకుండా దానిపై చర్చ లేకుండా కేసీఆర్ ఎందుకు శంకుస్థాపన చేశారో ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలనే డిమాండ్ మొదలైంది. ఈ పథకాన్ని తీసుకొచ్చి పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకానికి జోడించి తీరని నష్టం చేశారానే ఆరోపణలు బలంగా వినిపించాయి. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకంలో నార్లపూర్, ఎదుల, రిజర్వాయర్ల కింద కొత్తగా సాగుకు వచ్చే భూమి లేదనీ, రిజర్వాయర్ కింద కూడా అదే పరిస్థితి ఉండడం, కరివేన, ఉదండాపూర్ రిజర్వాయర్ కింద సాగు భూమి ఎక్కువ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కింద కూడా మరింత సాగు ఉన్నా.. ఈ రిజర్వాయర్ పనులు ఇప్పటివరకూ అస్సలే చేపట్టలేదు. ఎన్నికల సమయంలో మాత్రం హామీలిచ్చి.. మరోవైపు డిండి లిఫ్ట్‌లో రిజర్వాయర్‌లు, కాలువల పనులను వేగవంతం చేశారు. కానీ పాలమూరు లిఫ్ట్‌కు మాత్రం అన్యాయం చేశారనే పౌర ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత సీఎం కూడా ఈ లిఫ్ట్ పథకాన్ని పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాళేశ్వరం లిఫ్ట్ పనుల మీద విచారణ చేపట్టారుకానీ పాలమూరు పనుల మీద ఎందుకు విచారణ జరప లేదనే డిమాండ్ వినిపిస్తుంది. అక్రమంగా డిండి లిఫ్ట్‌ను దీనికి జత చేసిన దుర్మార్గంపై ప్రజలకు వాస్తవాలు బయటికి రాలేదనే ప్రచారం జరుగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు పక్కన డిండి లిఫ్ట్ పనులు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలనే ప్రశ్నలొస్తున్నాయి. డిండి లిఫ్ట్ పనులు చేస్తుంటే గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేస్తున్నారు. కేసీఆర్ చేసిన తప్పులు సరిదిద్ది ఉంటే బాగుండేదనే అభిప్రాయాలు ప్రజాసంఘాల నుండి వస్తున్నాయి. డిండి లిఫ్ట్‌ను నాగార్జునసాగర్ నుంచి నీటిని తీసుకునే విధంగా చేపట్టి ఉంటే ఇప్పుడు డిండి లిఫ్ట్ పేరుతో వేలాది ఎకరాల పేద రైతుల భూములు గ్రామాలను ముంపు బారి నుండి కాపాడేందుకు అవకాశం ఉండేదనే చర్చ కూడా మొదలైంది.

### పాలకప్రతిపక్షాలూ.. నిజాలు చెప్పరూ..?

పాలమూరు, డిండి లిఫ్ట్‌కు సంబంధం లేదని చెబుతున్న అధికార పార్టీ నేతలు వాస్తవాలు చెప్పడం లేదనే వాదనలున్నాయి. డిండి లిఫ్ట్ ఎదుల రిజర్వాయర్ నుంచి లేదా నార్లపూర్ రిజర్వాయర్ నుంచి లేదా ఈదారి గుండ కాలువ ద్వారా ఉల్పర దగ్గర దుందుభి నదిలోకి చేరి ఉల్పర రిజర్వాయర్ నుండి ఎడమ కాలువ ద్వారా అంటే దుందుభి నదికి సమాంతరంగా మరో దుందుభి నదిలాగా సింగరాజపల్లి రిజర్వాయర్‌కి చేరి అటు తర్వాత గోకారం రిజర్వాయర్ నుంచి ఇర్విన్ రిజర్వాయర్‌కు, గొట్టిముక్కల రిజర్వాయర్‌కు వెళ్తాయి. ఈ మొత్తంలో డిండికి, ఆ నీటికి సంబంధం లేదనీ, ఇవి పూర్తిగా మహబూబ్‌నగర్ ప్రజలు తమ హక్కుగా రెండు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కృష్ణనీరు అని ఇద్దరు ముఖ్యమంత్రులు నీటి కోసం పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులను సాధించలేకపోయారు. ఈ పుష్కరకాలంలో ఒక్క నీటి పారుదల పథకం కూడా పూర్తి చేయలేకపోయారనీ, ఉన్న కాలువల నీరు కూడా సాగర్ కాలువల ద్వారా విడుదల చేసే అవకాశాలు లేవనీ, ఇది కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి తెలిసిన అంశమని భావిస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం చేస్తున్నా ప్రజలకు నిజాలు వెల్లడి కావడం లేదు. కేసీఆర్ ఒక అడుగు ముందు నిలిచి తెరాస పేరును భారాసగా మార్చి కృష్ణనది నీటిని బేసిన్ దాటించుకొని ఇష్టారాజ్యంగా తీసుకుపొమ్మని చెప్పినట్టుగా బాగా ప్రచారం జరిగిందని, ఏపీ నీళ్ల తీసుకున్నదని తెలంగాణ అంత బాధ్యతగా లేదనే మరో చర్చా జరుగుతోంది. కృష్ణా బేసిన్‌లో జిల్లాల మధ్య ఉన్న అసమానతలను పట్టించుకోనందువల్ల, న్యాయం మాట్లాడే నైతిక విలువలకు ప్రాధాన్యత లేకుండాపోయింది. కృష్ణానది జలాల పంపిణీలో న్యాయం కోసం తెలంగాణలోని అన్ని పార్టీలు ఆంధ్రప్రదేశ్‌తో, కేంద్రంతో గట్టిగా పోరాటం చెయ్యాల్సిన ఆవశ్యకత ఉంది. బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో న్యాయం కోసం సమర్థవంతంగా వాదనలు వినిపించాలనీ, లేదంటే తెలంగాణ రైతాంగానికి నష్టం వాటిల్లనుందనే ఆందోళనా వ్యక్తమవుతోంది. ప్రాంతాల మధ్య వైరుధ్యం తలెత్తకుండా భూముల ముంపు తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలి. తిట్ల ప్రదర్శన కాకుండా రాష్ట్రం కోసం సమగ్ర జల విధానం రూపొందించి ఇందులో ప్రజలను, ఇంజనీర్లను భాగం చేయాలని పౌర ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు ఏడు దశాబ్దాలుగా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం అత్యవసరంగా గుర్తించి, ఆ జిల్లా భూములు ముంచే డిండి లిఫ్ట్ పథకాన్ని రద్దు చేయాలని, మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాల ప్రజలకు నష్టం చేసే విధానాన్ని మార్చాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

# అన్ని వర్గాలకు కాంగ్రెస్ మోసం

- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ (జనంసాక్షి) : కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు మోసం జరిగిందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నల్లగుట్టలో మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. 10 సంవత్సరాలలో కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలును మరిచిందన్నారు. హామీల అమలు గురించి మాట్లాడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారు. తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని అనే సోయి కూడా లేకుండా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి భాషను చూసి ప్రజలు అసహించుకుంటున్నారు.

# ఓడ్ కుల సంఘాన్ని బలోపేతం చేయాలి

- రాష్ట్ర ఓడ్ కుల సంఘం అధ్యక్షులు పవర్ కైలాష్



సారంగాపూర్, డిసెంబర్ 28 (జనం సాక్షి) : ఓడ్ కుల సంఘాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర ఓవర్ కుల సంఘం అధ్యక్షులు పవర్ కైలాష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా గుర్తింపు పొందిన ఓడ్ కుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి శాలువలతో సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఓడి కులానికి గుర్తింపు రావడం వెనుక ఎంతో కృషి ఉందని అన్నారు. సెప్టెంబర్ 9, 2020 న బీసీ- ఏ జాబితాలో చేర్చడం జరిగిందని అప్పటినుండి మొదటిసారి వచ్చిన స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్తో పదిమంది వార్డు సభ్యులు ఇద్దరు ఉప సర్పంచ్ లు గెలవడం హర్షించదగ్గ విషయమని అన్నారు భవిష్యత్తులో ఉద్యోగులు పొందిన వారిని సైతం టీఎన్జీవోస్ లో బాధ్యతను సైతం అప్పజెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సంచార జాతి అయినటువంటి తమ ఓడి కులానికి విద్య ఉద్యోగ మరియు రాజకీయంగా ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. అల్పసంఖ్యాకులుగా ఉన్న తమ కులాలకు భవిష్యత్తులో గ్రామపంచాయతీ మండల పరిషత్ లలో కో ఆప్షన్ నెంబర్ అవకాశాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు 70 సంవత్సరాల తర్వాత కుల గుర్తింపును పొందిన 17 కులాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు అనంతరం 56 మందికి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామ్ కిషన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, ఉపాధ్యక్షులు సాలుకే శంకర్, గణేష్, పవర్ ప్రకాష్, సంతోష్ మోహితే ,జాదవ్ సుభాష్,చవాన్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# 'మా ఇల్లు' అనాధాశ్రమాన్ని సందర్శించిన మంత్రి సీతక్క

- గాదే ఇన్నయ్య సతీమణి, తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన సీతక్క



హైదరాబాద్ (జనంసాక్షి) : జనగామ జిల్లా జాఫర్‌గడ్‌లో ఉన్న మా ఇల్లు అనాధాశ్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా అనాధాశ్రమంలో నివసిస్తున్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు, చదువు, వసతుల గురించి తెలుసుకున్నారు. అనాధాశ్రమాన్ని నిర్వహిస్తున్న గాదె ఇన్నయ్య ను ఇటీవల ఎన్ఐఏ అరెస్ట్ చేయడంతో ఆయన సతీమణిని మంత్రి సీతక్క ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంటూ కూడా అనాధాశ్రమాన్ని కొనసాగిస్తున్న వారి సేవలను మంత్రి ప్రశంసించారు. గాదె ఇన్నయ్యను మిస్ అవుతున్నామని పిల్లలు కన్నీళ్లు పెట్టగా, మంత్రి సీతక్క వారికి ధైర్యం చెప్పుతూ ధైర్యంగా ఉండాలి, క్రమశిక్షణగా మెలగాలి అని సూచించారు. మీరు ఎప్పటికీ నిరాశ చెందవద్దని, అందుకే తాను అడపాదడపా ఈ ఆశ్రమాన్ని సందర్శిస్తున్నానని తెలిపారు. చిన్నారులు బాగా చదువుకోవాలని, వారి చదువు, బసకు అవసరమైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సీతక్కతో చిన్నారులు ఫోటోలు దిగారు. అనంతరం సాగరం గ్రామంలోని గాదె ఇన్నయ్య నివాసానికి చేరుకుని, అనారోగ్యం తో మంచానికే పరిమితం అయిన ఆయన తల్లిదండ్రులను మంత్రి సీతక్క పరామర్శించారు. తమ కుమారుడిని విడుదల చేయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

### నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు మంత్రి సీతక్క హాజరు

కరోనా కాలంలో నమోదైన కేసుకు సంబంధించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఇతర నేతలు శనివారం నాడు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసు విచారణలో భాగంగా కోర్టు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 2020లో కరోనా సమయంలో నిబంధనలను ఉల్లంఘించామనే ఆరోపణలతో గత ప్రభుత్వం తమపై తప్పుడు కేసులు బనాయించిందని తెలిపారు. కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని, సామాన్య ప్రజలపై చికిత్స భారం తగ్గించాలని డిమాండ్ చేసినందుకే అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నామంటూ తమపై అభియోగాలు మోపడం అన్యాయమని పేర్కొన్నారు. కరోనా నిబంధనలను పూర్తిగా పాటిస్తూ ప్రజల పక్షాన శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశామని, ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని కోర్టుకు తమ న్యాయవాదులు స్పష్టంగా వివరించారని మంత్రి తెలిపారు. కరోనా చికిత్స సామాన్యులకు భారంగా మారిన నేపథ్యంలో గత ప్రభుత్వానికి ఆ విషయం తెలియజేయడానికే నిరసన చేపట్టాల్సి వచ్చిందని కోర్టుకు వివరించినట్టు వెల్లడించారు. తమ వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసిందని, న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మంత్రి సీతక్క, ఇతర నేతల తరపున సీనియర్ న్యాయవాదులు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, కూర్మ నరేందర్, ఎస్.ఎస్. రావు కోర్టులో వాదనలు వినిపించారు.

# ముఖ్యమంత్రి భాష మార్చుకోవాలి

- బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ శాఖ



హైదరాబాద్ (జనంసాక్షి) : ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి భాషని ఎన్నారైలను అవమానించడాన్ని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ శాఖ ఖండించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐ తెలంగాణవాసులందరిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తూ మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షురాలు అభిలాష గొడిశాల అన్నారు. బతుకుదెరువుకు కోసం వివిధ దేశాలకు వెళ్లిన తెలంగాణ బిడ్డలు తమ పనులు తాము చేసుకోవడాన్ని అవమానకరమైన పని లాగ మాట్లాడడం, ఎగతాళి చెయ్యడం సరికాదని, తెలంగాణ గడ్డ అంటేనే ఆత్మగౌరవానికి ప్రతీక అని అలాంటి ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ఊరుకునేది లేదని ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇటీవల కొత్తగా గెలిచిన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో సర్పంచులకు మంచి చెప్పాల్సింది పోయి ఇలా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని అభిలాష మండిపడ్డారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. కేసీఆర్ హయాంలో ప్రతీ జిల్లాకు మెడికల్ కాలేజీలు, ఐటీ హబ్ లు, వృద్దులకు ఫించన్లు, ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, రాష్ట్ర వ్యాప్తంగా హరిత హారం, రైతులకు అనేక పథకాలు (రైతు భీమా, రైతు భరోసా) ఇస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్-1గా తీర్చి దిద్దితే గత రెండేండ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రాజెక్ట్ గాని , పథకాలు గాని లేవని పైగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడం అలాగే కేసీఆర్ కుటుంబం మీద పడి ఏడవడం, నీచంగా మాట్లాడటం , కేసులు పెట్టడం మరియు ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరువు తీయడం తప్ప చేసిందేమి లేదని మండిపడ్డారు. అడ్డూ అదుపు లేకుండా మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి, అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని అభిలాష స్పష్టం చేశారు.

# వామ్మో పెద్దపులి..!

- భూపాలపల్లి జిల్లాలో సంచారం
- ఎద్దుపై పులి దాడి చేసినట్లు ఆనవాళ్లు
- భయం గుప్పిట్లో పరిసర గ్రామాల ప్రజలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/చిట్యాల, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పెద్దపులి సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది.. ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాల్లో పెద్దపులి పశువులపై దాడి చేసి చంపిన దాఖలాలు ఉన్నాయి.. మళ్లీ భూపాలపల్లి జిల్లాలో పులి సంచరించడంతో సమీప గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళకు గురవుతున్నారు.. దీనిపై అధికారులు అప్రమత్తమై వివరాలు సేకరిస్తున్నారు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలపేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయమే ఒక ఎద్దుపై పులి దాడి చేసి చంపేసినట్లు పులి అడుగుల ద్వారా బాధిత రైతు గుర్తించారు. దీంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. చిట్యాలమండలంలోని జడల్ పేట శివారులో పులి సంచరించింది. గాంధీనగర్ గ్రామానికి చెందిన బొట్ల రాజపోశయ్య ఎద్దు మెడను కొరికి చంపినట్లు ఆనవాళ్లు కనిపించాయి. తన చేను వద్ద శనివారం చేను పనులు ముగించుకుని ఎద్దును కట్టివేసి తెల్లవారుజామున చేను వద్దకు రైతు వెళ్లి చూడగా పెద్దపులి మెడను కొరికినట్లు కనిపించింది. బాధిత రైతు వెంటనే ఈ విషయం గ్రామస్తులకు ఫోన్ ద్వారా తెలియజేశాడు. గ్రామస్తులు అందరూ అక్కడికి వెళ్లి చూశారు. పులి పాద ముద్రలను గుర్తించి, ఆ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు తేటతెల్లం చేసుకున్నారు. దీంతో జడల్ పేట, గాంధీనగర్, భీష్మనగర్, రామచంద్రపురం గ్రామాల భయం భయంగా గడుపుతున్నారు.

### రెండు జిల్లాల సరిహద్దులో పులి కదలికలు

జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల సరిహద్దులో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెలుస్తుంది. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో పెద్దపులి కదలికలు ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం మంథని మండలం వెంకటాపూర్, ఆరెంద, అడవి ప్రాంతంలో పులి అడుగులను అటవీశాఖ అధికారులు గుర్తించారు. శనివారం ఉదయం ఆరెంద అటవీ ప్రాంతం నుండి మానేరు గుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పులి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జిల్లాలోని చిట్యాల మండలం జడల్ పేట, గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఎద్దును చంపడం భయాందోళన కలిగిస్తుంది. దీనిపై అధికారులు ఆరా తీస్తున్నారు. పెద్దపులి కదలికలతో జిల్లాలోని ప్రజలు భయం గుప్పిట్లో మసలుతుంటే జిల్లా ఫారెస్టు అధికారులు మాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తూ, సకాలంలో స్పందించడం లేదని, ఎలాంటి సూచనలు, ప్రకటనలు చేయడం లేదని జిల్లాలోని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

### పులి కదలికలపై అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలో పులి సంచరించినట్లు తన దృష్టికి వచ్చిందని, పులి కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఎస్పీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చిట్యాల మండలం జడల్‌పేట శివారు భీష్మనగర్ ప్రాంతంలో పెద్దపులి ఎద్దుపై దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకున్నట్లు తెలిసిందని, ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనప్పటికీ, ఆందోళన చెందవద్దని ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒంటరిగా అడవుల వైపు, లేదా పొలాల వైపు వెళ్లవద్దని, పెద్దపులి కదలికలపై పోలీసు శాఖ ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# తెలంగాణ అస్థిత్వ ప్రతిబింబమే ప్రజాపాలన

"పాలకులు మంచి చేస్తే.. ప్రజల నుంచి మంచే తిరిగొస్తుంది" అన్న ఓ రాజనీతిజ్ఞుడి మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తోంది. పదేండ్లలో విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మాణ దిశగా ముందుకు తీసుకెళ్తోంది. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే రేవంత్ రెడ్డి " తెలంగాణ ప్రజలకు 'మేం పాలకులం కాదు.. సేవకులం' అని ఇలా వ్యాఖ్యానించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసానికి గురై, అప్పుల పాలైన తెలంగాణను ప్రజాపాలకులు తమ భుజాలపైన మోస్తున్నారు. ఆర్థికవ్యవస్థను చక్కదిద్దే పనికి నడుంకట్టారు. పదేండ్ల పాలకుల పాలనను బేరీజు వేసుకుని చూస్తే.. సబ్బండ సమాజం దగా పడ్డదా..!? రాష్ట్రాన్ని అప్పుల కుప్పుగా మార్చివేసిందా...!? అభివృద్ధి పేరిట ప్రజల నెత్తిన ఆర్థిక గుదిబండను మోపిందా..!? లేక కంచె చేనును మేసిందా..!? అనే ప్రశ్నలు తెలంగాణ సకల జనుల మదిని తొలిచాయి. మిగులు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పను చేసి ఇస్తే.. ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ పునర్నిర్మాణ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన రైజింగ్ తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ముందుకెళ్తున్నారు ప్రజా సేవకులు. రెండేండ్ల ప్రజా పాలనను గుర్తు చేసుకుంటే..

**ప్రగతి భవన్ కంచెలు కూల్చి,గఢీ సంస్కృతికి చరమగీతంపాడి.. :** గఢీ వారసత్వాన్ని కూల్చివేసింది ప్రజాప్రభుత్వం. ప్రజాపాలన ఆరంభమైన రోజునే రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చారు. ఇటు ప్రజా పాలకులు ప్రమాణ స్వీకారం చేస్తుండగానే.. అటు ప్రగతిభవన్ ఇనుప కంచెలు కూలాయి.అనాడు తెలంగాణ అస్తిత్వం తిరిగి వచ్చిందనే సంతోషం వ్యక్తం చేశారు.గత పాలనలో సామాన్యులకే కాదు.. ప్రజా గాయకు డైన గద్దర్ వంటి వారికి కూడా అనుమతి లేని ప్రగతి భవన్ ను తలుపులు ప్రజా పాలన మొదలైన వెంటనే బార్లా తెరిచారు. ప్రజాభవన్ గా మార్పు చేశారు. సామాజిక సంఘసంస్కర్త మాహాత్మ జ్యోతిరావు పూలే భవన్ గా పేరు దిద్దుకుంది. తెలంగాణ సకల జనుల గోడును చెప్పుకునే వేదికగా మార్చారు. తమ సమస్యలపై ప్రజలు విన్నవించుకుంటే పరిష్కార మార్గం చూపే జనతా వేదికగానూ నిలిపారు.

**తెలంగాణ నా కుటుంబమని.. :** ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకాం చేశాక రేవంత్‌రెడ్డి ఇలా వ్యాఖ్యానించారు. "పదేండ్లుగా నిరంకుశత్వాన్ని ప్రజలు మౌనంగా భరించారు. ఇకముందు ప్రజా సమస్యలను చెప్పుకునేందుకు ప్రజాభవన్‌లోకి ఎప్పుడైనా రావొచ్చు. తెలంగాణ నా కుటుంబం. ఎప్పుడు రావాలన్నా ప్రజాభవన్కు రావచ్చు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలే భాగస్వాములు. సంక్షేమ, అభివృద్ధిలో ముందంజలో ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దుతాం. మేం పాలకులం కాదు. మీ సేవకులం. అంటూ ఉద్ఘాటించారు. విద్యార్థి, నిరుద్యోగ, అమరుల కుటుంబాలకు న్యాయం చేస్తాం. ప్రజల హక్కులు, శాంతి భద్రతలను కాపాడుతాం. ప్రపంచంతోనే పోటీప డేలా రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమకా రులు, అమరవీరుల కుటుంబాల ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెస్తాం" అని ప్రతిన బూనారు. ఆ వెంటనే రెండు నిర్ణయాలు తీసుకున్నారు. ఒకటి ఆరుగ్యారంటీలు, మరొకటి దివ్యాంగురాలు రజినీకి ఉద్యోగం కల్పిస్తూ రెండు ఫైళ్లపై సంతకాలు చేశారు.

**మహిళలను కోటీశ్వరులను చేసేందుకు..**

తెలంగాణ వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధించాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేసేందుకు ప్రజా ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ముందుగా మహాలక్ష్మి స్కీమ్ ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ జర్నీ కల్పించింది. ఇది సక్సెస్ ఫుల్‌గా నడుస్తోంది. మరోవైపు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేటుతో పాటు అదనపు ఆదాయం కూడా పెరిగింది. మహిళా స్వయం సహాయక సంఘాలను (ఎస్‌హెచ్‌జీలు) ఆర్థికంగా బలోపేతం చేస్తోంది. మహిళా శక్తి క్యాంటీన్లను, పెట్రోల్ బంకులను, ఆర్టీసీకి హైర్ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాట్లను ప్రజాప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇలా రాష్ట్ర ఆడపడుచులను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపిస్తోంది. మహిళా సాధికారతకు కృషి చేస్తోంది. మరోవైపు వీహబ్ ఆధ్వర్యంలో "విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్" ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు స్టాళ్లను ఏర్పాటు చేయిస్తోంది. ఇలా మహిళల కోసమే ఎన్నో పథకాలను, కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ పాఠాశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యతను కూడా అప్పగించింది. కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లోనూ మహిళా సంఘాలను సైతం ప్రోత్సహిస్తోంది. హైటెక్ సిటీ వద్ద మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు మార్కెట్ ఫెసిలిటీ కల్పించింది.

**విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెస్తూ..**

అన్ని గ్రామాల్లో 3వ తరగతి వరకు అంగన్‌వాడీల్లోనే ప్లే స్కూల్ తరహా బోధన, ఆ తర్వాత 4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదించింది. విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా, ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో బోధనలో సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.గత పాలకులు పదేళ్లలో ఏనాడు విద్యాను పట్టించుకోలేదు.ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఉపాధ్యాయనీయకాలు,చాల ఏళ్లుగా పరిష్కారం కాకుండ ఉన్నా ఉపాధ్యాయులప్రామోషన్లను పూర్తి చేశారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒకటి చొప్పున యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా ప్రయోగాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. రవాణా సదుపాయాలను కల్పించేందుకు నిర్ణయించింది. యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించింది.




ఐటీఐలను ఏటీసీలుగా మార్పు చేసింది. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తోంది. సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచింది. విద్యార్థులకు నెలకు మటన్ రెండు సార్లు, చికెన్ నాలుగు సార్లు పెడుతోంది. ఇలా గత పదేండ్లలో నిర్లక్ష్యానికి గురైన విద్యావ్యవస్థలో ఎన్నో సమూల మార్పులకు ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తోంది.

**ఏక కాలంలో రైతు రుణమాఫీ :** తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల లోపు రైతు రుణ మాఫీ విజయవంతంగా పూర్తి చేసింది. రైతులకు రుణ విముక్తి కల్పించింది. దేశంలో ఏక కాలం రుణ మాఫీ చేసిన ప్రభుత్వంగా నిలిచింది. మొత్తం రూ. 20,616.89 కోట్ల రుణాలను మాఫీ చేసింది. 25,35,964 మంది రైతులకు రుణ విముక్తి కల్పించింది. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేక చేతులెత్తేసింది. ప్రజా ప్రభుత్వం రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, కనీస మద్దతు ధర, బోనస్ చెల్లింపులు, రైతు బీమా వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచేందుకు కృషి చేస్తోంది.

**సన్న బియ్యంతో పేదల కడుపు నింపుతూ..**

పేదలకు సన్నబియ్యం పంపిణీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది. రాష్ట్రంలోని నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రేషన్ బియ్యం అక్రమాలకు చెక్ పెట్టింది. దొడ్డు బియ్యం దళారుల దందాకు కూడా అడ్డుకట్ట పడింది. పేదలకు సన్న బియ్యం అందుతుండగా.. పథకానికి మంచి స్పందన వస్తోంది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు భద్రాచలం రాములోరి కల్యాణానికి హాజరైన సందర్భంగా పేద కుటుంబం ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లి సన్నబియ్యం బువ్వను తిన్నారు.

**భూ భారతి పోర్టల్ తో భూ సమస్యల ప్రక్షాళన..**

రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలకులు కొత్త ధరణి పోర్టల్‌ను తెచ్చి నిర్వహను విదేశీ సంస్థ అప్పగించారు. రాష్ట్ర భూములన్నీ ఆ సంస్థ చేతిలో అప్పనంగా పెట్టారు. ధరణితో ఇంటికో భూ సమస్య తలెత్తింది. రైతులు, భూ బాధితులను ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ముప్పు తిప్పలు పడ్డారు. ప్రజా పాలన ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ద్వారా భూ వివాదాలు లేకుండా చేసేందుకు శ్రమిస్తోంది.భూ భారతి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసీ)కి అప్పగించింది. భూమి రికార్డుల నిర్వహణ ఆధునికీకరణ, క్రమబద్ధీకరణను సమగ్ర డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా ఇటు పౌరులకు, అటు అధికారులకు సేవల నిర్వహణలో అధికారం కల్పిస్తుంది. రైతులకు భూమి వివాదాలు లేకుండా , పూర్తి హక్కులు, సమస్యల సత్వర న్యాయం పరిష్కారానికి భూ భారతి పోర్టల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కొత్త ఆర్వోఆర్ భూ భారతి చట్టానికి రూపకల్పన చేసింది.

**సొంతింటి కలను నెరవేర్చుతూ.. :** పదేండ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల తీరలేదు. ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇంటి పథకానికి శ్రీకారం చుట్టింది. పేదల సొంతింటి కలను నెరవేర్చే పనిలో నిమగ్నమైంది. అర్హులైన లబ్ధిదారులకు కొత్త ఇంటిని నిర్మించుకోవడానికి ఆర్థికసాయం అందిస్తోంది. రాష్ట్రంలోని నియోజకవర్గానికి తొలివిడతలో 2,500 ఇండ్ల చొప్పున మంజూరు చేసింది. సొంత జాగా ఉన్నవారి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇల్లు లేని పేదలకు స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వందశాతం పారదర్శంగా అమలు చేస్తోంది.

**రైతు కమిషన్..రైతు నేస్తం :** ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ వచ్చినప్పటికీ గత పదేండ్ల పాలనలో రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల అడుగులు పడలేదు. సమగ్ర వ్యవసాయ విధానమే రూపొందలేదు. రైతులతో, రైతు సహకార సంఘాలతో వ్యవసాయ విధానాలపై చర్చించలేదు. గత పాలకులు వ్యవసాయం దండుగ అంటే.. ప్రజా పాలన ప్రభుత్వం పండుగలా చేసేందుకు రైతు వ్యవసాయ కమిషన్ ను ఏర్పాటు చేసింది. రైతులకు అన్నివిధాలుగా అండ దండలు అందిం చేలా కమిషన్ చర్యలు తీసుకుంటుంది. విత్తన మోసాలపై స్పందించి రైతులకు నష్టపరి హారం ఇప్పించింది. ఇలా చేయడంలో దేశంలోనే తొలిసారి కూడా. రైతు సంక్షేమం కోసం రైతు కమిషన్ నిత్యం పనిచేస్తూ రైతులకు నేస్తంగా మారింది. వ్యవసాయానికి సంబంధించిన అన్ని కార్యకలాపాలను రైతు కమిషన్ పరిశీలన చేస్తోంది.

**నిరుపేద వైద్యానికి 'చేయూత' :** రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం, వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడినవర్గాలకు అన్ని ఎన్ ప్యానెల్ ఆసుపత్రుల్లో ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించబడుతుంది. ఒక్కో కుటుంబానికి 10 లక్షల ఆర్థిక కవరేజీ కల్పిస్తోంది.

**రాజీవ్ యువ వికాసం పథకం :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయం అందించడం ద్వారా సాధికారత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించింది. ఆర్థికంగా ప్రోత్సహించడానికి రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టింది.

**గద్దర్ అవార్డులు.. :** తెలుగు చలనచిత్ర పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివంగత ప్రజా గాయకుడు గద్దర్ పేరిట అవార్డులను ఏర్పాటు చేసింది. గత పదేండ్ల పాలకులు సినిమా పరిశ్రమను పట్టించుకోలేదు. అవార్డు సయితం ఇవ్వలేదు.గత పదేండ్ల పాలకులు ఇవ్వ ని విధంగా 2014 నుంచి 2023 వరకు ఒక్కో ఏడాదికి గాను ఉత్తమ చలన చిత్ర గద్దర్ అవార్డులను ప్రకటించి అందించింది. 2023 వరకు ఒక్కో ఏడాదికి గాను ఉత్తమ చలన చిత్ర గద్దర్ అవార్డులను ప్రకటించి అందించింది.

**తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని ఉద్యమకారులను సయితం ప్రజాప్రభుత్వం అక్కున చేర్చుకుంది.తెలంగాణ ఉద్యకారుల గుర్తింపు ఇచ్చింది.తెలంగాణ సాహిత్యకారుల అక్కున చేర్చుకుంది. గత పదేళ్లలో రాష్ట్ర గీతం లేకుండాచేసి తెలంగాణ అస్థిత్వన్నిమరుగునపెట్టారు గత పాలకులు. ప్రజాప్రభుత్వం తెలంగాణ తల్లిని, తెలంగాణ రాష్ట్రగీతాన్ని అధికారికంగా ప్రకటించారు.తెలంగాన రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ లాంటి సాహిత్యకారులను తెలంగాణ ఎదపై నిలుపుకుంది ప్రజాప్రభుత్వం.గత పాలకులు గూడ అంజయ్య కవులను లాంటి విస్మరణకు గురైతే ప్రజా ప్రభుత్వం వారిని గద్దర్, అందెశ్రీలను అక్కున చేర్చుకుంది.

**మిస్ వరల్డ్ పోటీలకు వేదికగా.. :** హైదరాబాద్‌ను విశ్వవేదికగా నిలిపేలా మిస్ వరల్డ్? 2025 పోటీలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి హాజరైన ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజెప్పింది. మరోవైపు పోటీదారులు తెలంగాణలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ అందాలు, హైదరాబాద్ ఆతిథ్యం అత్యద్భుతమని వివిధ దేశాల సుందరిమణులు ప్రశంసించారు. తద్వారా ' తెలంగాణ జరూర్ ఆనా' నినాదం విశ్వవ్యాప్తంగా మార్మోగింది. తెలంగాణ సంస్కృతి, వారసత్వం, చరిత్ర, విలువలు, ప్రపంచానికి చాటామని, ప్రపంచ నలుమూలల నుంచి విచ్చేసిన సందర్శకులకు తెలంగాణ రైజింగ్ దార్శనికతను ప్రజా పాలకులు చూపించారు.

ఇక రెండేండ్ల కాలంలో ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నో నిర్ణయాత్మకమైన పనులు అమలులోకి తెచ్చారు. మూసీ ప్రక్షాళనకు పూనుకుంది. కులగణన చేసింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేండ్లలో పెట్టని గ్రూప్1 పరీక్షను సక్సెస్ ఫుల్‌గా నిర్వహించి నియామకాలు పూర్తి చేసింది. 30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టింది. పరిష్కార మార్గం చూపింది. సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ చేసిన తొలిరాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. తెలంగాణ తల్లిని సబ్బండ ప్రజలతల్లిగా తీర్చిదిద్ది.. విగ్రహాన్ని ఆవిష్కరించింది. జయ జయహే తెలంగాణ అధికారిక గేయంగా గుర్తించింది. తెలంగాణ కవులు కళాకారులకు రూ .కోటి నగదు పురస్కారం అందించింది. మరోవైపు కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. పాలకులుగా కాకుండా సేవకులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలను కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం చేశారు. సంక్షేమ, అభివృద్ధిలో ప్రజా ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని ముందుకుతీసుకెళు _న్నారు.



సాదిక్
సీనియర్ జర్నలిస్టు

## డిసెంబర్ 29.. ఫజల్ అలీ పునర్వ్యవస్థీకరణ

స్వతంత్ర భారతంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఒక ప్రధాన ఘట్టం, ముఖ్యమైన అంశం. దీని కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించగా, అవి పలు సిఫార్సులు చేశాయి. డిసెంబర్ 29 ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటు దినం సందర్భంగా రాష్ట్రాల పునర్ విభజన కమిటీల గురించి పూర్వాపరాల గురించి తెలిపే ప్రయత్నం. ఖాన్ బహదూర్ సయ్యద్ సర్ ఫజల్ అలీ (19 సెప్టెంబర్ 1886 – 22 ఆగస్టు 1959) 15 అక్టోబర్ 1951 – 30 మే 1952 సుప్రీం కోర్టు న్యాయ మూర్తిగా, 1952 నుండి 1956 వరకు ఒడిశా గవర్నర్‌గా మరియు 1956 నుండి 1959 వరకు అస్సాం గవర్నర్‌గా ఉన్నారు. రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ గురించి సిఫార్సులు చేసిన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌కు ఫజల్ అలీ నాయకత్వం వహించారు. బ్రిటీష్ సామ్రాజ్యం నుంచి 1947లో స్వాతంత్ర్యం పొందాకా భారతదేశం వేర్వేరు కేటగిరీలుగా విభజించి వుంది. పార్ట్ ఎ రాష్ట్రాలు (పాత బ్రిటీష్ ఇండియా ప్రావిన్సులు)...9 రాష్ట్రాలు : అస్సాం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్; పార్ట్ బి రాష్ట్రాలు (గత సంస్థానాలు లేదా ఒప్పంద రాష్ట్రాల సమూహాలు)...9 రాష్ట్రాలు : హైదరాబాద్, జమ్ము అండ్ కాశ్మీర్, మధ్యభారత్, మైసూర్, పాటి యాలా, తూర్పు పంజాబ్, రాష్ట్రాల యూనియన్ (పిఈపిఎస్‌యు), రాజస్థాన్, సౌరాష్ట్ర, ట్రావెన్కోర్– కొచ్చిన్, వింధ్య ప్రదేశ్; పార్ట్ సి రాష్ట్రాలు (గత సంస్థానాలు లేదా ప్రావిన్సులు)... 10 రాష్ట్రాలు: అజ్మీర్, కూర్గ్, కూచ్–బీహార్, భోపాల్, బిలాస్ పూర్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కచ్, మణిపూర్, త్రిపుర; పార్ట్ డి (కేంద్రపాలిత ప్రాంతం)..అండమాన్ అండ్ నికోబార్ దీవులు.. ఇవన్నీ బ్రిటీష్ వారి రాజకీయ, సైనిక, వ్యూహాత్మక ప్రణాళికకు అనుకూలంగా ఏర్పడుతూ వచ్చాయి. స్వతంత్ర్య భారతంలో రాష్ట్రాల సరిహద్దులు పునర్వి భజనకు ఒక ప్రాతిపదిక కావాల్సి వచ్చింది. భాషల ప్రాతిపదికన పునర్విభజన జరగాలన్నది ప్రతి పాదనల్లో ఒకటి. 1920 నుంచి భారత జాతీయ కాంగ్రెస్ ప్రావిన్సులను భాష ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి కట్టుబడివుంది. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన పునర్విభజిస్తామన్నది కాంగ్రెస్ లక్ష్యాల్లో ఒకటి. 1945–46 ఎన్నికల మ్యాని ఫెస్టోలోని హామీల్లో కూడా చేరింది. విభజన సమయంలో మత వైషమ్యాలతో విపరీతమైన రక్త పాతం, హింస చోటు చేసు కోవడం వంటివి భారతదేశపు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, తొలి ఉపప్రధాని, గృహమంత్రి వల్లభ్ భాయి పటేల్ మొదలైన వారిలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుపై వైఖరిలో మార్పు తీసుకు వచ్చింది. 1948లో రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఎస్.కె.దార్ (అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి), జె.ఎన్.లాల్ (న్యాయవాది), పన్నాలాల్ (విశ్రాంత భారత సివిల్ సర్వీసెస్ అధికారి)లతో దార్ కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ తన నివేదికను సమర్పిస్తూ పూర్తిగా కానీ, ప్రధానంగా కానీ భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం దేశ విస్తృత ప్రయోజ నాలకు అనుగుణమైనది కాదన్నారు. దార్ కమిషన్ సూచన లను అధ్యయనం చేయడానికి జవహర్లాల్ నెహ్రూ, వల్లభ్ భాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్యలతో జేవీపీ కమిటీ వేశారు. కొత్త ప్రావిన్సుల ఏర్పాటు కు ప్రస్తుతం సరైన సమయం కాదనీ, ఆ కమిటీ తేల్చి చెప్పింది. రాష్ట్రాల పునర్విభజన కమిషన్ (ఎస్సార్సీ) లేదా ఫజల్ అలీ కమిషన్ డిసెంబర్ 29, 1953లో భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సరిహద్దులను పున: సమీక్షించ డంలో సలహా ఇచ్చేందుకు ఏర్పరిచింది. కమిషన్‌లో ఫజల్ అలీ, కె.ఎం.పణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రూలు ఉన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో దేశ ఐక్యతను, రక్షణను బలోపేతం చేసేలా చర్యలు ఉండాలి. భాష, సాంస్కృతిక పరమైన సజాతీయత ఉండాలి.ఆర్థిక, పరిపాలనాపరమైన అంశాలను పరిగణనలోకి తీసు కోవాలి. జాతీయాభివృద్ధితో పాటు రాష్ట్రాల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. కమిషన్ చేసిన సలహాల్లో కొన్నిటిని కేంద్ర ప్రభుత్వం 1956 నాటి రాష్ట్రాల పునర్విభజన చట్టం, 1956లో పరిగణనలోకి తీసుకుంది. దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్ –ఎ,పార్ట్ –బి, పార్ట్–సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్ వ్యవస్థీ కరించింది. ఫలితంగా 14 రాష్ట్రా లు, ఆరు కేంద్రపాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చిం ది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీ కరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

**1956 తర్వాత ఏర్పాటైన రాష్ట్రాలు :** గుజరాత్ (1 మే, 1960): బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టి గుజరాత్‌ను 15వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. నాగాలాండ్ (1 డిసెంబర్, 1963): అస్సాం రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి నాగాలాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇది 16వ రాష్ట్రంగా ఏర్పాటైంది. హర్యానా(1 నవంబర్, 1966): పంజాబ్‌ను పునర్‌వ్యవస్థీకరించి హిందీ మాట్లాడే ప్రాంతాన్ని హర్యానా రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. షా కమిషన్ సూచన మేరకు చండీగఢ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా గుర్తించారు. హిమాచల్ ప్రదేశ్ (25 జనవరి, 1971): పంజాబ్ లోని కొన్ని ప్రాంతాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతమైన హిమాచల్‌కు రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 18వ రాష్ట్రం. మణిపూర్ (21 జనవరి, 1972): ఈశాన్య రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన మణి పూర్‌ను 19వ రాష్ట్రంగా మార్చారు. త్రిపుర (21 జనవరి, 1972): కేంద్రపాలిత ప్రాంతమైన త్రిపురను 20వ రాష్ట్రంగా మార్చా రు. మేఘాలయ (21 జనవరి, 1972): అస్సాంలో ఉపరాష్ట్రంగా ఉన్న మేఘాలయను పూర్తి రాష్ట్రంగా మార్చారు. సిక్కిం (16 మే, 1975): 36వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. సిక్కిం 22వ రాష్ట్రంగా ఏర్పాటైంది. మిజోరాం (20 ఫిబ్ర వరి, 1987): కేంద్రపాలిత ప్రాంత మైన మిజోరాంకు 53వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 23వ రాష్ట్రంగా ఏర్పాటైంది. అరుణాచల్ ప్రదేశ్ (20 ఫిబ్రవరి, 1987): 55వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన అరుణా చల్ ప్రదేశ్‌కు సంపూర్ణ రాష్ట్ర హోదాను కల్పించారు. గోవా (30 మే, 1987): 56వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన గోవాకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పిం చారు. గోవా, డయ్యూ, డామన్ లను కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు. ఇందుకోసం 1962లో 12వ రాజ్యాంగ సవరణ చేశారు. ఛత్తీస్‌గఢ్(1 నవంబర్, 2000): మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి ఛత్తీస్‌గఢ్‌ను 26వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు.ఉత్తరాఖండ్ (9 నవంబర్, 2000): ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీక రించారు. ఉత్తరా ఖండ్ 27వ రాష్ట్రంగా ఏర్పాటైంది. జార్ఖండ్ (15 నవంబర్, 2000): బిహార్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి 28వ రాష్ట్రంగా జార్ఖండ్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణ (2 జూన్, 2014): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి 10 జిల్లాలతో 29వదిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్
జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

## విద్యారంగంపై కేంద్రీకరణ కార్పొరేట్ కుట్ర

విద్యారంగంలో సంస్కరణలు గ్లోబల్ స్టాండర్డ్స్ వికసిత్ భారత్ నినాదాల పేరుతో "భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లు 2025"ను తీసుకొని వస్తుంది. ఈ బిల్లు ద్వారా ఉన్నత విద్యపై కేంద్ర ప్రభుత్వం తన నియంత్రణ పెంచేందుకు ఈ బిల్లును తీసుకొని వస్తుంది. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రాల హక్కులను కాల రాయడం యుజిసి, ఎఐసిటిఈ, ఎన్‌సిటిఈ లను రద్దు చేసి హెచ్ఈసిఐ పేరుతో ఒకే గొడుగు కిందకు తెచ్చి విద్య కేంద్రీకరణ చేస్తున్నారు. విద్య కేంద్రీకరణతో పాటు కార్పోరేటీకరణ, వ్యాపారీకరణ చేస్తున్నే జ్ఞాన వ్యవస్థ పేరుతో తన హిందుత్వ ఎజెండాను అమలు చేయడానికి ఈ బిల్లులో చట్టాలకు వికసిత భారత్ వినియమన్ పరిషత్ (నియంత్రణ), వికసిత్ భారత్ శిక్ష గుణవత్ పరిషత్ (అక్రిడేషన్), వికసిత్ భారత్ శిక్ష మానక్ పరిషత్ (ప్రమాణాలు) మరియు ఇలాంటి పదాలతోనే విద్య కాషాయీకరణను తెలియజేస్తుంది. యూనివర్సిటీల అభివ ద్ధి కోసం ఏర్పడిన యుజిసి, ఎఐసిటిఈ, ఎన్‌సిటిఈ వంటి సంస్థలు రద్దయి, ఉన్నత విద్యాసంస్థలు స్వతంత్ర స్వయం పరిపాలన సంస్థలుగా మారుతాయని ఈ బిల్లు ఉద్దేశం ఇదే అని చెబుతున్న , విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణను మరింత వేగవంతం చేస్తుంది. ఈ బిల్లులోని అంశాలను పరిశీలన చేస్తే 1. వికసిత్ భారత్ శిక్షా వినిమరు పరిషత్: ఇది విశ్వవిద్యాలయాలను కళాశాలలు నియంత్రణ బాధ్యతలు చూస్తుంది. విద్యాసంస్థలు పాటించాల్సిన నిబంధనలను ఇది పర్యవేక్షిస్తుంది. 2. వికసిత్ భారత్ శిక్ష మానక్ పరిషత్: ఇది విద్య ప్రాణాళిక, సిలబస్, విద్యా ప్రామాణాలు, అకాడమిక్ వ్యవహారాలు నిర్ణయిస్తుంది. 3. వికసిత్ భారత్ గుణవత్త పరిషత్: ఇది విద్యాసంస్థలకు గుర్తింపు, ర్యాంకింగ్‌లను ఇచ్చే బాధ్యత తీసుకుంటుంది. నాణ్యత ప్రమాణాలను ఆధారంగా గ్రేడింగ్ ఇస్తుంది.

**నిధులకోత ప్రైవేట్‌కు బాట :** నూతన విద్యా విధానం 2020 అమలులోకి వచ్చినప్పటి నుండి భారత విద్యారంగం నిరంతర ప్రయోగాలుగా బిజెపి మార్చింది ఎన్ఈపి 2020 లోనే విద్యను సామాజిక హక్కుగా కాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణమైన స్కిల్ ఉత్పత్తిగా నిర్ణయించారు.

మల్టీ ఎంట్రీ ఎగ్జిట్ అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ ర్యాంకింగ్స్ అవుట్ కం బెస్ట్ ఎడ్యుకేషన్ వంటి భావనలు విద్యార్థిని సంపూర్ణ వ్యక్తిగా కాకుండా కార్పోరేట్ మార్కెట్‌కు అవసరమైన తాత్కాలిక వనరుగా మార్చేస్తున్నాయి. ఇప్పుడు వికసిత్ భారత్ శిక్ష అధిష్టానం బిల్లు 2025 ఈ విధానాలు అమలు చేయడానికి కేంద్రానికి సంపూర్ణ అధికారాలను ఇస్తుంది.

4 బిల్లులోని సెక్షన్ 3 ద్వారా ఏర్పాటు చేయనున్న వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ సంస్థ ఎన్ఈపి 2020 పేర్కొన్న "రైట్ బట్ టైట్ రెగ్యులేషన్" భావనకు ప్రత్యేక రూపం ఇది బయట కాదు కట్టిన కేంద్రీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలు స్వతంత్రంగా విధానాలు రూపొందించే అవకాశం లేకుండా ఢిల్లీ నుండి వచ్చే ఆదేశాలను అమలు చేసే కార్యాలయాలుగా మారిపోయాయి.

ఇది రాజ్యాంగంపై నేరుగా చేసే దాడి సెక్షన్ 6 ప్రకారం నేషనల్ స్టీరింగ్ కమిటీని 12 మందితో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కమిటీని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు అంటే స్టెక్ హౌల్డర్లతో సంబంధం లేకుండా విద్యపై నిర్ణయాలు తీసుకోవడం చేస్తుంది. ఇలా తీసుకోవడంచే ప్రజాస్వామ్య హత్య సెక్షన్ 9 ప్రకారం పర్మినెంట్ ఇండికేటర్స్ బట్టి నిధులు ఇవ్వడం ఫలితంగా గ్రామీణ ప్రభుత్వ సామాజిక బాధ్యత కల్పన సంస్థలు వెనక్కి వెళ్తాయి. ఈ బిల్లు ప్రధానంగా చెబుతున్న స్వయం ప్రతిపత్తి అనే పదం వినడానికి బాగున్న అది ప్రభుత్వ బాధ్యత నుండి తప్పుకోవడమేనని అర్థం అవుతుంది. విద్యాసంస్థలు తమ నిధులను తామే సమకూర్చుకోవాలని (సెల్ఫ్ ఫైనాన్సింగ్) నిబంధన ఈ బిల్లులో విధించారు. దీని వల్లన ఫీజుల భారం భారీగా పెరుగుతుంది. ఇది గ్రామీణ, దళిత, గిరిజన విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేససే కుట్రగా మారుతుంది.

**గుత్యాధిపత్యంలోకి విద్యారంగం:** ఈ బిల్లు ప్రధాన లక్ష్యం విద్యను కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకోవడానికి కార్పోరేట్, విదేశీ శక్తులు విద్యారంగంలోకి ఆహ్వానించడానికి దారులు తెరుస్తుంది. సమాఖ్య స్ఫూర్తికి ఈ బిల్లు విఘాతం కల్పిస్తుంది. భారత రాజ్యాంగం ప్రకారం విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య గురించి చట్టాలు చేస్తున్నప్పుడు రాష్ట్రాలతో సంప్రదించి రాష్ట్రాల ప్రాధాన్యతలు తగ్గకుండా నిర్ణయించాలి. కానీ 2018లో తీసుకుని వచ్చిన సందర్భంలో అన్ని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, రాష్ట్రాలు వ్యతిరేకించిన బిల్లును మళ్ళీ రాష్ట్రాలలో సంప్రదించకుండానే బిల్లును పార్లమెంట్ లో పెట్టారు.



ఈ బిల్లులోని సెక్షన్ 4,5 లు అధికార కేంద్రీకరణను తెలుపుతున్నాయి. ఈ సెక్షన్లు ప్రకారం దేశ వ్యాప్తంగా " ఒకే సిలబస్ – ఒకే పరీక్ష" ఒకే రకమైన విద్యా ప్రమాణాలు ఉండాలని కేంద్రం నిర్ణయిస్తుంది. దీని వల్లన విద్యారంగం గుత్తాధిపత్యంలోకి వెళ్తుంది. దాని వల్లన రాష్ట్రాల విద్యా బోర్డులు కేంద్రం ఆదేశాలు పాటించే సంస్థలుగా మారిపోతాయి. దీని వల్లన వైవిధ్యం దెబ్బతింటుంది. స్థానిక చరిత్ర, ఆయా రాష్ట్రాల ప్రత్యేక సంస్క తులు పాఠ్యపుస్తకాల నుండి తొలగించే ప్రమాదం ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తమ అనుకూల సిద్ధాంతాలు దేశమంతటా రుద్దే ప్రమాదం ప్రధానంగా విద్యలో స్వతంత్ర ఆలోచన తగ్గి ఒకే రకమైన ఆలోచన ధోరణి పెరిగి అవకాశం ఉంది. దీనితో పాటు ఎన్ఈపి 2020లో మాత భాషకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది. కానీ దీనికి భిన్నంగా సిలబస్ తయారీలో మాత భాష దెబ్బతిని హిందీ లేదా ఇంగ్లీష్ కు ప్రాబల్యం పెరిగే అవకాశం ఉంది. ప్రాంతీయ భాషల్లో లోతైన అంశాలు కనుమరుగయ్యే అవకాశం ఉంటుంది.

ఒకే సిలబస్ పెట్టినంత మాత్రాన అందరికీ సమాన విద్య అందదు. మౌలిక సదుపాయాలు ల్యాబ్స్, కంప్యూటర్స్ ఉన్న కార్పోరేట్ స్కూల్స్ విద్యార్థులు, సౌకర్యాలు లేని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు ఒకే పరీక్ష పేపర్ ను ఎదుర్కోగలరా? ఇది డిజిటల్ సామాజిక అంతరాన్ని ఇంకా పెంచుతుంది. డిజిటల్ పద్ధతిలో పాఠాలు బోధించే పరిస్థితి వస్తుంది. యూజిసిని రద్దు చేయడం వలన యూనివర్సిటీలకు నిధుల సంక్షోభంలో మన యూనివర్సిటీలు ఎదుర్కొంటున్నాయి యుజిసి స్వయం ప్రతిపతిలో నిధులు ఇచ్చేది కానీ ఈ బిల్లు ప్రకారం నిధులు విడుదల కేంద్రం ప్రభుత్వ పర్యవేక్షిస్తుంది. ప్రభుత్వానికి అనుకూలంగా చేసే విద్యా సంస్థలకు లేదా సామాజిక అంశాలపై చేసే విశ్వవిద్యాలయాలకు నిధులు నిలిపివేసే అవకాశం ఉంటుంది దాని వలన పూర్తిగా అకాడమిక్ స్వేచ్ఛను హరిస్తుంది మరొక పక్క భారీగా ఫీజులు పెంచుకునే అవకాశం ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు ఈ బిల్లు ఇస్తుంది ప్రభుత్వ నియంత్రణ కూడా వీటిపై తగ్గుతుంది తద్వారా ప్రైవేట్ సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతాయి పేద మనిద్దరికీ సామాజిక తరగతులకు విద్య అందనీ ద్రాక్షగా అవుతుంది.

**ఉపాధ్యాయులకు అభద్రత:** ఉపాధ్యాయులను "అధిరక్షక్" అని పిలుస్తూనే వారికి కేవలం ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా మారుస్తున్నారు.అశాస్త్రీయమైన పనితీరు ఆధారితంగా వేతనాలను నిర్ణయించడం వల్లన ఉపాధ్యాయుల్లో అభద్రతా భావాన్ని కల్పిస్తున్నాయి. రాష్ట్రాల పరిధిలోని ఉపాధ్యాయుల సర్వీస్‌ను కూడా కేంద్రం ఈబిల్లు ద్వారా రాజ్యాంగ విరుద్ధంగా ప్రభావితం చేస్తుంది. ఫెర్ఫామెన్స్ బేస్ట్ పే అనే ప్రతిపాదన వల్లన ఉద్యోగ భద్రత లేకుండా పోతుంది. అలాగే విద్యారంగానికి అభివృద్ధి కోసం కనీసం జిడిపిలో 6 శాతం కేటాయించాలనే డిమాండ్ కూడా ప్రక్కన పోతుంది. అభివృదికి నిధులు కేటాయించకుండా ప్రైవేట్ పరం చేస్తుంది. జిడిపిలో 6శాతం నిధులు కేటాయించిన తర్వాతే సంస్కరణల గురించి మాట్లాడాలి. విద్యాహక్కు చట్టం 2009 ఉల్లంఘన అవుతుంది. పూర్తిగా విద్యా హక్కు చట్టంను విస్మరిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్, విద్యుత్ సౌకర్యాలు సరిగ్గా లేకపోవడం వల్ల డిజిటల్ లెర్నింగ్ లక్ష్యం నెరవేరదు. కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు కొనలేని పేద విద్యార్థులు పోటీలో వెనుకబడుతున్నారు.

**మరింతగా రాజకీయ జోక్యానికి అవకాశం :** ఐడియాజికల్ కంట్రోల్ పేరుతో బిల్లులోని సెక్షన్ 18 ద్వారా విద్యా సంస్థలలో కీలకమైన పోస్టులలో రాజకీయ జోక్యాన్ని పెంచుతాయి. వైస్ ఛాన్సలర్స్ మరియు ఇతర కీలకమైన పదవులో వారి భావజాలానికి చెందిన వారినే నియమించేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన ప్యానెల్ నిర్ణయమే ఫైనల్ అవుతుంది. ఇప్పటికే సంఘీ గవర్నర్ ఉన్న రాష్ట్రాలలో ప్రధానంగా కేరళ, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో విద్యారంగంలో వారి జోక్యం ఎలా ఉందో మనం చూశాం. వారు కోరుకున్న భావజాల వ్యక్తులను నియమించడానికి ఎలాంటి చర్యలకు పాల్పడారో అనుభవం తెలియజేస్తూనే ఉంది.

దీనివల్లన సమర్థవంతమైన విద్యావేత్తల కంటే ఒక నిర్దిష్ట సిద్ధాంతాన్ని అనుసరించే వారికి పదవులు దక్కి విద్యాప్రమాణాలను దిగ జార్చుతుంది. ప్రత్యేక "వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్"ను ఏర్పాటు చేయడానికి బదులుగా, నాణ్యమైన విద్య కోసం విద్యా ప్రమణాలను మూల్యాంకనం చేసే యంత్రాంగాలను అందించడానికి ఇప్పటికే ఉన్న సంస్థలలోనే సంస్కరణలు చేయాలి. ప్రత్యామ్నాయంగా, నిధులు, గుర్తింపు అందించడానికి రాష్ట్ర స్థాయి ఉన్నత విద్యా కమిషన్లు, జాతీయ స్థాయి స్వయంప్రతిపత్తి గల సంస్థల ద్వారా భారత ఉన్నత విద్యా కమిషన్ అనే సంస్థకు మద్దతివ్వాలి. అంతేకాకుండా, స్వయంప్రతిపత్తి, పనితీరు ఆధారిత నిధుల భావనలను, ఉన్నత విద్యా సంస్థల్లో చేరే వివిధ వర్గాల విద్యార్థులను, అసమానతలను ద ష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా అమలు చేయాలి.

ప్రస్తుతం, పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకతతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపారు. అయితే ఈ బిల్లును జేపీసీ క్షుణ్ణంగా సమీక్షించి, పరిశీలించి, రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాలకు, రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి అనుగుణంగా ఉండేలా చూడాలి. ఉన్నత విద్యలో ప్రయివేటీకరణ, కార్పొరేటీ కరణను అరికట్టడానికి తగిన సిఫార్సులను చేయాలి. దేశంలోని పేద, వెనుకబడిన వర్గాలకు ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడానికి సమగ్ర విధానాన్ని రూపొందించాలి.

మొత్తంగా చూస్తే ఎన్ఈపి 2020 ఆలోచన పునాది అయితే వికసిత్ భారత్ శిక్ష అధిష్టానం బిల్లు 2025 దాని అమలు కోసం రూపొందించిన నియంత్రణ చట్టం ఇది విద్యను విముక్తి సాధనంగా కాకుండా విధేయత పెంపొందించే వ్యవస్థగా మార్చే రాజకీయ ప్రాజెక్టు వికసిత భారత్ అనే నినాదం వెనుక విద్యార్థుల భవిష్యత్తు తాకట్టు పెట్టే ఈ కుట్రను అడ్డుకోకపోతే భారత విద్యారంగం ప్రజల చేతుల నుండి శాశ్వతంగా జారిపోతుంది.



టి.నాగరాజు
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి
ఫోన్: 9490098292

# గ్రామాల సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** గ్రామాల సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శంషాబాద్ పట్టణంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా విజయం సాధించిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో వీధిలైట్లు, శానిటేషన్,గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ,అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలి అన్నారు.మీ ఆలోచనలు ,సేవభావంను బట్టి ప్రజల్లో గుర్తింపు



ఉంటుంది అన్నారు. ఓటమి పాలైన కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని వారందరూ సమయాభావంతో ఉండి గ్రామాల్లో మరింత సేవ చేయాలని,పార్టీ అవకాశం కాలిపిస్తుందని భరోసా ఇచ్చారు.తాండూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు.జిల్లాలోనే అత్యధికంగా తాండూర్ నుంచి 25 స్థానలు ఏకగ్రీవం అవ్వడం సంతోషకరమైన విషయం. గ్రామ సర్పంచ్ గా మీ వీధులు,భాధ్యతలు ప్రతి సర్పంచ్ తప్పకుండ తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచ్లు చేసిన పనులకు బిల్లులు రాలేదు.గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పాలనకుంటూ పడట్టం వాస్తవం అన్నారు.గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు నిధుల విడుదల చేయబోతుందన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశల వారిగా అమలు చేసేట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్‌గా మీపనితనం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాది కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు ధారసింగ్ ,రంగా రెడ్డి జిల్లా పార్టీ చల్లా నరసింహారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు,మండల పార్టీ అధ్యక్షులు,నూతన సర్పంచులు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలి

● జిల్లా ఇంఛార్జి వేణు గౌడ్



**నారాయణపేట, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా లో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలనీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పార్లమెంట్ ఇంఛార్జి వేణు గౌడ్ అన్నారు కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి అధ్యక్షత వహించారు.సమావేశంలో వేణు గౌడ్ మాట్లాడుతూనే కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగత నిర్మాణం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి జిల్లాలోని బ్లాక్ అధ్యక్షులు, జిల్లా లోని అన్ని మండలాల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ కీలకం




తాండూరు, డిసెంబర్ 28 (జనంసాక్షి) : గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర అత్యంత కీలకమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా దారుర్ మండలం మైలారం గ్రామ పంచాయతీ నూతనంగా రెండోసారి సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా తన సోదరుని కూతురు బానవత్ శాంతి భాయ్ దేవేందర్ నాయక్ ను తాండూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ కిష్టమ్మ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ మైలారం గ్రామాన్ని అంచలం చెలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ ముందుకు సాగాలన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించగలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచన్నపల్లి మాజీ సర్పంచ్ ఆర్టీసీ రాజు పరిగి రుకీ భాయ్ కానిస్టేబుల్ మూడవత్ రాజు వర్త్య రవి తదితులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఐకమత్యంగా పని చేయాలి

● మున్సిపల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

**చేవెళ్ల, డిసెంబరు 28 (జనంసాక్షి) :** పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా ఐక్యమత్యంగా పని చేయాలని, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం చేవెళ్ల మండలకేంద్రంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశ సేవలో 141 ఏళ్లు పూర్తిచేసుకుని కాంగ్రెస్ పార్టీ అదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది అని 141ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఎంతో మందిని నాయకులను చేసి ఉన్నత స్థానాల్లో నిలబెట్టిందన్నారు. దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో ఎప్పుడూ ముందుండే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా ఐక్యమత్యంగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నవాపేట్



సర్పంచుల సంఘం అధ్యక్షులు దాదాపూర్ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, నాగి రెడ్డిపల్లి సర్పంచ్ శేఖర్, మీనపల్లి కాలన్ సర్పంచ్ రమేష్, మాదిరెడ్డిపల్లి సర్పంచ్ గోపాల్ తదితర గ్రామాల సర్పంచులను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, పల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సిములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్ నాయకులు కె.శేఖర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, సిఎచ్.ప్రభాకర్,ఉరెళ్ల యాదయ్య, మైనార్టీ నాయకులు చాన్ పాషా, లియాకత్, బురాన్ సురేష్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ అభివృద్ధి కి నూతన సర్పంచులు కృషి చేయాలి



**తూప్రాన్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** గ్రామాల అభివృద్ధికి నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు, వార్డు సభ్యులు కృషి చేయాలని మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.ఇటీవలి సర్పంచ్ ఎన్నికలలో మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామంలో బిఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ మరియు వార్డు సభ్యులను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ కళ్ళబొల్లి మాటలతో రోజులు గడుపుతుందని అన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ దే అధికారం అని అన్నారు.కాంగ్రెస్ కనుమరుగయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రాబోయేవి మంచి రోజులని అవి బిఆర్ఎస్ పాలన కు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, పాలాట సర్పంచ్ సాయికుమార్,మాజీ సర్పంచ్ లు అర్జున్,మరియు నారాయణ గౌడ్, నాగభూషణం, వెంకట్ గౌడ్,మాధవరెడ్డి, బిక్షపతి, రేణుకుమార్,మహేష్, నరహరి, రమేష్, భాస్కర్,కుమార్, కిషోర్, మల్లేష్, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252ను సవరించాలి

● టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 252 జీవోను సవరించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీం పాషా అన్నారు.ఆదివారం మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ విషయంపై మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... అక్రిడేషన్ ల కోసం నూతనంగా విడుదలైన జీవో 252 వల్ల మండలానికి ఒక్క అక్రిడేషన్ నిబంధనతో రంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులు నష్టపోతున్నారన్నారు.252 జీవో వల్ల రంగారెడ్డి జిల్లాలో, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రధాన పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.గత మాదిరిగానే పనిచేస్తున్న వారికి కార్డులు వచ్చేలా జీవోను సవరించాలన్నారు.తన దృష్టికి వచ్చిన వాటిని పరిశీలించి ఖచ్చితంగా సవరించే విధంగా చర్యలు తీసుకుంటామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కార్యదర్శి సత్యనారాయణ,పలువురు టీయూడబ్ల్యూజే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం, లౌకికత్వం కాంగ్రెస్ సిద్ధాంతం

**హయత్ నగర్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** ఎల్. బి నగర్ నియోజకవర్గం లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట లో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు అంగిడి నగేష్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా ను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి లు ఆవిష్కరించారు. సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అంబేద్కర్ వంటి మహానుభావుల ఆలోచనలతో ముందుకు సాగిన పార్టీ కాంగ్రెస్ అని వారు గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలని వారు తెలియజేసారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం వారు



తెలిపారు. నేటి పరిస్థిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం సుజాత రెడ్డి, కళ్లెం నర్సింహా రెడ్డి, ఎర్ర మహేందర్, కోలన్ సుధాకర్, సుక్క వెంకట్, నగేష్, ధనలక్ష్మి , అరుణ, హయత్ నగర్ ఎస్ టి సెల్ అధ్యక్షులు చరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తాం

● నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి ని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ లోని తన కార్యాలయంలో "కుత్బుల్లాపూర్ కురుమ సంఘం" నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సభ్యులను కోలన్ హనుమంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోలన్ హనుమంత్ రెడ్డి సంఘం అభివృద్ధి సంఘానికి సంబంధించిన సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కురుమ సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని కోలన్ హనుమంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కురుమ సంఘం ఇంచార్జ్ బట్ట పాలకృష్ణ కురుమ, చైర్మన్ బట్ట నరసింహ కురుమ, వైస్ చైర్మన్ జి.బాలరాజ్ కురుమ, అధ్యక్షులు నార్లకంటి బాలయ్య కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కురుమ, వైస్ ప్రెసిడెంట్ వై యాదగిరి కురుమ, పి మహేందర్ కురుమ, కె.అంజయ్య కురుమ, నార్లకంటి పెంటయ్య కురుమ, నార్లకంటి దుర్గయ్య కురుమ, సర్వోజీ సత్తయ్య, ఉల్పి సత్తయ్య కురుమ, ఉల్పి వెంకటేష్ కురుమ, నార్లకంటి రమేష్ కురుమ,నార్లకంటి కుమార్ కురుమ, ఏ.కె. శ్రీశైలం కురుమ, నరేష్ కురుమ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతికి కృషి చేయాలి

● మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి


**కేశంపేట, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు గ్రామాల ప్రగతి కోసం కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామ సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి హాజరై సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులను



శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తితోనే మానవునికి మనశ్శాంతి ప్రశాంతత

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**మొయినాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** భక్తి భావం కలిగి ఉన్నప్పుడే మానవునికి మనశ్శాంతి ప్రశాంతత లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారం గ్రామంలోని అయ్యప్ప సన్నిధానం స్వాములు నిర్వహించిన అయ్యప్ప ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తి భావం కలిగి ఉన్నప్పుడే మానవునికి మనశ్శాంతి ప్రశాంతత లభిస్తుందని, స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు ప్రజలపై తప్పక ఉంటుందని, పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన ప్రభు పార్టీ జగన్మోహన్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, టిపిసిసి కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, నరోత్తమ రెడ్డి, రాంచందర్, పట్నం రాంరెడ్డి, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విషపూరిత రసాయనాల పరిశ్రమను అడ్డుకొని తీరుతాం

**న్యాల్‌కల్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** ప్రజలు, పంచభూతాలను ఫణంగా పెట్టి విషపూరితమైన రసాయన పరిశ్రమను ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని, పార్టీలకు అతీతంగా సమిష్టిగా పోరాడి సాధిస్తామని ప్రజానికం ఏకవాక్య తీర్మానం చేస్తూ.. సంతకాల సేకరణ చేపట్టారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామ పంచాయతీ ఆవరణలో.. రానున్న కెమికల్ కర్మాగారానికి వ్యతిరేకంగా సమావేశమయ్యారు. అధికార, విపక్ష పార్టీలకు అతీతంగా స్వచ్ఛంద సంస్థలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కర్మగారానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామ శివారులో.."శ్రీ ఆశా అల్డి హైడ్స్" ప్రైవేట్ లిమిటెడ్.. రసాయన పరిశ్రమ ఏర్పాటు కోసం జనవరి 3న పరిశ్రమ ఏర్పాటు స్థలంలోనే.. ఈ వాటికే ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం "ప్రజాభిప్రాయ సేకరణ" కోసం ప్రత్యేకంగా గ్రామసభను ఏర్పాటు చేసింది.

### పంచాయతీ ఆవరణలోనే ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

జనవరి 3న, నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ పంచాయతీ ఆవరణలోనే చేపట్టాలని, కర్మాగారం ఏర్పాటు చేసే స్థలంలో గ్రామసభను నిర్వహించడం ఎంత మాత్రం సరికాదని స్థానిక ప్రజలు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి డిమాండ్ చేశారు. గ్రామానికి ఎలాంటి పరిశ్రమ రానుంది, ఆ పరిశ్రమ వల్ల గ్రామానికి ఎలాంటి మేలు జరగనుంది, స్థానిక ప్రజానీకానికి, మూగజీవాలకు, పాడి పంటలకు, పశు పోషణకు నష్టం కలగకుండా అధికారులు పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకుండా.. నేరుగా గ్రామ సభను ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజానీకం అధికారుల తీరుపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రజానీకం అనారోగ్యాల బారిన పడకుండా, వాతావరణం కలుషితం కాకుండా, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేస్తే సంపూర్ణంగా సహకరిస్తామని, నష్టం కలిగించే పరిశ్రమలను ఏర్పాటు చేస్తే అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు.

### కెమికల్ కర్మగారం ఏర్పాటుతో పొంచున్న ప్రాణనష్టం

రసాయనలతో కూడిన పరిశ్రమను ఏర్పాటు చేస్తే.. ప్రజారోగ్యం, వాతావరణ కలుషితం, మూగజీవాలు, పాడి పరిశ్రమలకు తీవ్ర ప్రమాదం ఉందన్నారు. ఊపిరితిత్తులు, క్యాన్సర్ రోగాల బారినపడే ప్రమాదం ఉందని, వాయు కాలుష్యంతో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లో ఉందని, మూగజీవాలు మృత్యువాత పడే ఆస్కారం ఉందని టీపీజేఏసీ జిల్లా అధ్యక్షుడు వై.అశోక్ కుమార్, ప్రతినిధి లక్ష్మి తెలిపారు. స్థానిక ప్రజానీకానికి



సమాచారం ఇవ్వకుండా ప్రమాదకరమైన ఫినాల్, మెథనాల్ వంటి రసాయన పరిశ్రమను పల్లెల్లోకి తీసుకురావడం అతి ప్రమాదం అన్నారు. స్థానికులతో పాటు సమీప గ్రామాల్లోని ప్రజానీకం "ప్రజాభిప్రాయ సేకరణ" సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్పందించిన గ్రామస్తులు ప్రమాదకరమైన పరిశ్రమ ఏర్పాటుకు ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డప్పుర్ సర్పంచ్ కిరణ్ కుమార్ గౌడ్, స్థానిక సర్పంచ్ తనయుడు షౌకత్ అలీ, ఉద్యమ నేతలు సంజీవరెడ్డి, అనిల్ కుమార్, మారుతి యాదవ్, అజ్మొద్దీన్, భూమారెడ్డి, ఇస్మాయిల్, రాజు, మోహన్ రెడ్డి, అనిల్, మొగులప్ప, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లప్ప, స్వామి దాస్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ఐక్యంగా ప్రతిఘటిద్దాం

**హుస్నాబాద్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని, ఈ వైఖరిని ఐక్యంగా ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నేతాజీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా జారీ చేయలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల అనంతరం అక్రెడిటేషన్లకు సంబంధించి జీవో 239కు బదులు జీవో 252 జారీ చేయడం ద్వారా జర్నలిస్టులను అయోమయానికి గురి చేశారని అన్నారు. తప్పుల తడకగా ఉన్న



ఈ జీవోను వెంటనే సవరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, ఈ సంఘం జర్నలిస్టులకు అండగా నిలుస్తుందని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, సిద్దిపేట జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, వరయోగుల మురళీధర స్వామి తదితరులు పాల్గొన్నారు.

### టీడబ్ల్యూజేఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా సత్తు మహిపాల్ రెడ్డి (సూర్య దినపత్రిక), ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు (తెలంగాణవాణి), ముస్త్యాల యాదగిరి (సూర్య), కార్యదర్శిగా ఖుద్రత్ అలీ (విజన్ ఆంధ్ర) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా గొట్టెం కోటేశ్వర రావు, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి (జనం సాక్షి), కోశాధికారిగా కుడిక్యాల సంపత్ (దిశ) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్ (ప్రజాదర్బార్), చెరుకు సతీష్ (సుమన్ టీవీ), గుంటిపల్లి శ్రీనివాస్ (సీవీఆర్), ధర్మపురి సందీప్ (పీపుల్స్ డైరీ), జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా వరయోగుల మురళీధర్ ఎన్నికయ్యారు.

## కూచిపూడిలో గిన్నిస్ రికార్డు సాధించిన పెబ్బేరు విద్యార్థులు



**పెబ్బేరు, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో కూచిపూడి కళా విభాగం భారత్ ఆర్జన అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. మహా నృత్య కార్యక్రమంలో పాల్గొని పెబ్బేరుకు చెందిన విద్యార్థులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకు ఎక్కారు. పెబ్బేరు మూన్ వాక్ అకాడమీలో నృత్య గురువు ఎం. జ్యోతి ఆధ్వర్యంలో పెబ్బేరుకు చెందిన చిన్నారులు కంచ శిశిర, నయన, ప్రణవి, సాన్విక, అమూల్య, సహ్రస, బిల్వశ్రీ, చతుర్వేదులు 7209 మందిలో నృత్య ప్రదర్శన చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ను పొందారు. ఈ సందర్భంగా గురువు ఎం.జ్యోతి మాట్లాడుతూ.. సంప్రదాయ నృత్య రూపమైన కూచిపూడిని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠింపజేయడం తమ లక్ష్యమని చెప్పారు. విద్యర్థులు తీసుకున్న శిక్షణకు ఇది తార్కానమి ఆమె పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయికి విద్యార్థులు ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలి



**చేర్యాల, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ చేర్యాల ఆధ్వర్యములలో జాతీయ పెన్షన్ డే ను పురస్కరించుకొని మండల శాఖ అధ్యక్షులు కె.రఘుపతి రెడ్డి అధ్యుత స్థానిక వికాస్ గ్రామర్ స్కూలులో ఆదివారం రోజు 11.00 గంటలకు సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజి రెడ్డి జిల్లాశాఖ అధ్యక్షులు ముఖ్య అతిథిగా, జే.సత్యం జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి ప్రధాన అతిథిగా, విశిష్ట అతిథిగా నరేందర్ చేర్యాల మండల విద్యాధికారి, అతిథులుగా జిల్లాశాఖ బాధ్యులు యం. మల్లారెడ్డి, వెంకట్రాములు, దూలిమిట్ట మండలశాఖ ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మల్లయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో అందునేయులు, మెడివిజన్ హైదారాబాద్ కె. రాజేశం, వికాస్ గ్రామర్ స్కూలు యజమాని రాజమల్లయ్య పాల్గొని మాట్లాడుతూ పెన్షనర్ల ఆరాధ్య దైవం డిఎస్ నకార చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ప్రభుత్వము పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం నకార చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి చేర్యాల మండలములోని సీనియర్ పెన్షనర్స్ 10 మందిని శాలువ,మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పెన్షనర్లు పాల్గొన్నారు.

# దేశంలో పేద ప్రజల గొంతుక సీపీఐ

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** దేశంలోని పేద ప్రజల గొంతుక సిపిఐ అని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ అన్నారు. సిపిఐ ఆవిర్భవించి 1925 , డిసెంబర్ 26 కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో పానుగల్ మండలం కేతేపల్లిలో శతజయంతి వారోత్సవాలను నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద సిపిఐ జెండాను సీనియర్ నేత కమ్మావుల పెంటయ్య ఆవిష్కరించగా శ్రీరామ్ మాట్లాడుతూ.. శ్రమజీవుల కష్టాలను కడగళ్లను చట్టసభల్లో ప్రజా పోరాటాల్లో వినిపించి పరిష్కారం సాధించిందన్నారు. ప్రతి క్షణం పేదవాడి రక్షణ అభివృద్ధే ధ్యేయంగా సిపిఐ పనిచేస్తోందన్నారు. 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ స్వాతంత్ర సమరంలో దూకి,సంపూర్ణ స్వాతంత్రం ఇవ్వాలని తొలిసారిగా పిలుపునిచ్చిన,ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. వందేళ్ళ ప్రయాణంలోకార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కు అనుకూల చట్టాల నుపోరాడి సాధించిందన్నారు. కష్టమొచ్చినా అన్యాయం జరిగినా పేదలకు మొదట కనిపించేది ఎర్రజెండా సిపిఐ మాత్రమే అన్నారు. దున్నే వాడికి భూమి, గూడు లేని వారికి నీడ అప్పుల్లో ఉన్న వారికి పోరాటాల ద్వారా రుణ విముక్తి కలిగించిందన్నారు.ఆకలితో అలమటిస్తున్న గ్రామీణ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల పని సిపిఐ కల్పించిందన్నారు. బిజెపి ఈ పథకం పేరు మార్చి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని తిప్పి కొట్టాలన్నారు. నైజాం నవాబు ఉక్కు పాదాల కింద తెలంగాణ నలిగిపోతున్న తెలంగాణలో సాయుధరైతాంగ పోరాటం సాగించిందని,4500 మంది పోరాటంలో అమరులయ్యారన్నారు. బాంచన్ నీకాల్మొక్త అనే సామాన్యులచే బంధూకులు పట్టించి దొరలు భూస్వాములను తరిమి కొట్టిందన్నారు. దొరల పీడన నుంచి 3000 గ్రామాలను దొరల నుంచి విముక్తం చేసి ఎర్రజెండాలు పాతిన మొనగాడు సిపిఐ అన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిందన్నారు. దేశంలో బిజెపి మతత్వాన్ని రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని, సంపన్నులు అనుకూల పేదల వ్యతిరేక పాలన సాగిస్తోందని దుయ్యబట్టారు.హామీలను విస్మరించి, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు కావటం లేదన్నారు. ఉపేక్షిస్తే ప్రజలతో తిరస్కరణ తప్పదు అన్నారు. పోరాటాలతోనే ప్రజా సమస్యల



పరిష్కారం సాధ్యమని, ప్రజలు ఎర్రజెండా కింద సంఘటితమై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కేతేపల్లి గ్రామ ఉపసర్పంచ్ కృష్ణవేణి,సిపిఐ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, మాజీ వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ పెంటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కాకం చిన్న నారాయణ, నేతలు కాకం కాశన్న, పరశురాముడు, సంతోష్, రామాంజనేయులు,ఎలగొడ్డు రాముడు, నరసింహ, బోయ చిన్న కురుమయ్య, వెంకటమ్మ, శంకరమ్మ, అంజనమ్మ, దేవమ్మ, బాలపీరమ్మ, ఎల్లమ్మ, దొడ్ల బీరయ్య, ఎజ్జు బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** యువత తమలో దాగిన ఉన్న కళను ప్రదర్శించి జాతీయ స్థాయిలో ప్రత్యేకంగా రాణించాలని, అలాగే క్రీడల్లో గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి ప్రీమియం లీగ్ సీజన్ బి6 ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈనెల 23 నుంచి 28 వరకు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. నిర్వాహకుల పిలుపు మేరకు ముగింపు సమయంలో ఉన్న ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు కరచలనం చేస్తూ వారితో ముచ్చటించారు. ఫైనల్ మ్యాచ్లో తలబడుతున్న వనపర్తి వారియర్స్, అంజి లెవెన్ జట్లను ఉద్దేశించి మాట్లాడారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని అలుపెరుగకుండా సాధన వైపు దూసుకెళ్లాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రదర్శన జరుగుతుండగా,క్రికెట్ తిలకిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థినిలు శివసేన రెడ్డిని కలిశారు. వారి పాఠశాలలో కావలసిన క్రీడ సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరడంతో, వెంటనే స్పందిస్తూ క్రీడల అధికారి సుధీర్ రెడ్డి చరవాణిలో మాట్లాడి వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ, కాంగ్రెస్ నాయకులు కోళ్ల వెంకటేష్, మధు గౌడ్, యాది, వనపర్తి ప్రీమియం లీగ్ నిర్వాహకులు మధు, సాయి, హరి, పలువురు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా నిలుస్తాం

- గోకరం చెరువును పునరుద్ధరించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత



**చారకొండ, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఎర్రవెల్లి ఎర్రవెల్లి తండా భూ నిర్వాసితులు చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు ఆదివారం జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కృష్ణా నదిపై ప్రాజెక్టు కట్టడంపై గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రాలలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసిన వేల ఎకరాలకు నీళ్లు వచ్చేవని ఆమె అన్నారు.అనవసరమైన ముంపు లేకుండా డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రత్యేకించి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎర్రవల్లి గ్రామం పూర్తిగా మునిగిపోయేటువంటి పరిస్థితి ఉందని ఆమె అన్నారు.డిండి ఎత్తిపోతల పథకంలో ప్రత్యేకంగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఎర్రవెల్లి అనేటువంటి గ్రామం పూర్తిగా మునిగిపోయేటువంటి పరిస్థితి ఉందని ఆమె అన్నారు.పక్కనే ఉన్నటువంటి గోకారం ఆల్రెడీ సాగవుతున్నటువంటి ఆయకట్టు కంటే కేవలం ఒక రెండువేల ఎకరాలకు మాత్రమే అదనంగా ఆయకట్టు వచ్చేటువంటి పరిస్థితి ఉందని ఆమె అన్నారు. అదే ఆయకట్టును ఉన్నటువంటి గోకారం చెరువును పటిష్టంగా చేసుకోవడం ద్వారా ఎర్రవెల్లి ఎర్రవెల్లి తండా ముంపుకు గురికాకుండా ఉంటాయని ఆమె అన్నారు. టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ లు పట్టించుకోకుండా రెండు గ్రామాలు మునిగిపోతుంటే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పై ఆమె ధ్వజమెత్తారు. గోకారం చెరువును పునరుద్ధం చేయాలని ఆమె అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ గ్రామాన్ని విడిచి పెట్టే ప్రసక్తే లేదని గ్రామస్తులు మొన్న జరిగినటువంటి స్థానిక ఎలక్షన్లో బహిష్కరించడం జరిగిందని ఆమె అన్నారు. అయినా కూడా ఏ ప్రభుత్వం స్పందించకపోవడం ఈ నాయకులు స్పందించకపోవడం పై ఆమె విమర్శించారు. తెలంగాణ జాగృతి ఎర్రవెల్లి గ్రామం ఎర్రవెల్లి తండా పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. డిండిలో చేపట్టినటువంటి ప్రాజెక్టు ఆయకట్టు తగ్గకుండా చేసేటటువంటి అల్ట్రా నెట్ ప్రపోజల్ తో ప్రభుత్వంతో మాట్లాడుతామని, ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి ప్రజల పక్షాన ఆలోచించాలని ఎర్రవెల్లి గ్రామాన్ని ఎర్రవెల్లి తండా ను కాపాడాలని ఆమె అన్నారు.

## బాంగ్లాదేశ్‌లో హిందువుల ఊచకోత దారుణం

- హిందూ సమాజం ఐక్యమత్యంతో పోరాటం చేయాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు అదెల్లి రవీందర్



**సంగారెడ్డి, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** బాంగ్లాదేశ్ లో హిందువుల ఉచ్చకోత దారుణమని దారుణాని హిందూ సమాజం చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ అన్నారు. బాంగ్లాదేశ్ లో హిందువుల ఉచ్చకోతకు నిరసన గా హిందూ సంస్థలు కిష్టారెడ్డి పేట్ లో నిరసన కార్యక్రమం నిర్వహించాయి. వందలాదిగా యువకులు, మహిళలు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. హిందువులపై బంగ్లాదేశ్ లో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హిందువులపై ఊచకోతను హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. హిందూ దేశంలో హిందువులకు రక్షణ లేదని ముస్లిం దేశాలలో హిందువులకు రక్షణ లేదని దీనికంతటికి కారణం ముస్లిం సమాజాన్ని కొన్ని పార్టీలు బుజ్జగిస్తున్నాయని మండిపడ్డారు. పార్టీలను రాజ్యాధికారం నుండి తొలగించడం హిందు సమాజానికి మద్దతిచ్చే పార్టీలను బలపర్చాలని అపుడే ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే వారికీ చెంప పెట్టుల ఉంటందన్నారు. హిందువులు జాగృతం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అమీనాపూర్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు, మాణిక్ యాదవ్ ,సంఘపరివార్ కార్యకర్తలు యువకులు మహిళలు వందల సంఖ్యలో పాల్గొని నీరసం వ్యక్తం చేశారు.

## ప్రజలకు సేవ చేయడం కోసం పుట్టిందే కాంగ్రెస్



**వీపనగండ్ల, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి ప్రజల నుండి పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతమ్మ, ఉప సర్పంచ్ మధుగని బాలపీరు,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి,కావలి మహేష్,ముదిగొండ గోపి,వైయస్ వెంకటయ్య,బాలచందర్, ఎండి రజాక్,రఘు, సంగం వెంకటయ్య,పెబ్బేటి మహేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేధా సంపత్తి తెలంగాణ కవులకు సొంతం

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** మేధా సంపత్తి తెలంగాణ కవుల కు సొంతమని, ఖాళీ కుర్చీ సందేశం, వాగ్దానానికి భంగం కలిగినప్పుడు ప్రశ్నించడం ప్రజల హక్కు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గంగవరం.రామకృష్ణారెడ్డి రచించిన ఖాళీ కుర్చీ కవిత సంపుటి ఆవిష్కరణ(టి. ఎన్.జి.ఓ)భవన్లో నిర్వహించారు. ఇట్టి ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని, పుస్తకావిష్కరణ చేశారని, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గంగవరం.రామకృష్ణారెడ్డి, సరళంగా సున్నితమైన అంశాలను స్పృశిస్తూ ఖాళీ కుర్చీ కవితా సంపుటిని రచించడం అభినందనీయము అని వారికి శుభాకాంక్షలు తెలిపారు. వాగ్దానాల భంగానికి,అధికార ధర్మానికి కుర్చీ మౌన సాక్షిగా ఉంటుందని సామూహిక బాధ్యతలను నెరవేర్చడం మన బాధ్యత అని గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. కవితా సంపుటి చిన్నదిగా ఉన్నా అందులోని నిగూఢార్థం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని అన్నారు. దాశరథి రచించిన ఆ చల్లని సముద్ర గర్భం అనే గేయంలో ప్రకృతిలో ఉన్న అన్ని శాస్త్రాలను స్పృశిస్తూ సాగిందని ఈ గేయం వర్ధమాన,యువ కవులకు ఆదర్శం అని అన్నారు. ఖాళీ కుర్చీ కవిత వాగ్దాల భంగం వల్ల సమాజానికి ప్రమాదం అన్న ఒక మంచి సందేశం ఇవ్వడం హర్షణీయమని కొనియాడారు. గంగవరం.రామకృష్ణా రెడ్డి మంచి రచయితగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ సభ సాహితీ కళా వేధిక అధ్యక్షులు పలుస.శంకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.చైర్మెన్ లోక్ నాథ్ రెడ్డి, డాక్టర్.వీరయ్య, నారాయణరెడ్డి, డాక్టర్.సురేష్ విశ్వ, నాయకంటి నరసింహ శర్మ, బైరోజు చంద్రశేఖర్, గంధం.నాగరాజు, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి,సూగురు. మురళీ సాగర్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము,మంద.రాము తదితరులు పాల్గొన్నారు.

### పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి

వనపర్తి పట్టణం నందిహిల్స్‌కి చెందిన మాజీ మంత్రి బంధువు కలోరమ ప్రభాకర్ కూతురు హిమబిందు, పృధ్విరాజ్ నూతన గృహ ప్రవేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిల్లా



ఘనపూర్ మండలం, కమలోద్దిన్ పూర్ గ్రామానికి చెందిన పూలబాలస్వామి దంపతుల కుమార్తె పుట్టు చీర ఫంక్షన్ కు హాజరై చిన్నారిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించారు.

మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి , జయకర్ రెడ్డి, శ్రీనివాసపూర్ నరసింహ, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, స్టార్ రైమ్, జోహార్ హుస్సేన్ , చిట్యాల రాము, నరసింహులు గౌడ్, బాలయ్య, వెంకటయ్య, యాదయ్య గౌడ్, గొల్ల కాదర్, రామకృష్ణ, కమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరి తొగరి సోలాల వంటల రుచులు





- ఇప్పుడు కాదంటే మళ్లీ సంవత్సరం వరకు ఎదురు చూడాల్సిందే..
- ఉత్తర తెలంగాణలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన సోలాల బిర్యానీ
- నోరూరిస్తున్న పలురకాల రుచులు
- ఏ పల్లెలో ఏ ఇంట్లో చూసినా సోలాల వంటకాలే

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** చికెన్ లేదా మటన్ బిర్యానీ ఈరోజు తినకపోతే రేపు తినొచ్చు. కానీ ఈ బిర్యాని ఇప్పుడు తినకపోతే దాని రుచి కోసం మళ్లీ సంవత్సరం వరకు ఎదురు చూడాల్సిందే! అంతగా ప్రసిద్ధి చెందింది ఆదిలాబాద్ జిల్లా సోలాల బిర్యాని. ఉత్తర తెలంగాణలోనే ఏ జిల్లాలో ఇప్పటి వరకు ఎవరికి తెలియని ఓ వంటకం రుచులు దాగి ఉన్నాయంటే మీరు నమ్ముతారా? కానీ ఇది నిజం ఆ వంటకం రుచులు కేవలం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకే సొంతం అవును మరి. ఆ రుచుల పేరే తొగరి సోలాల వంటకాలు. అవును మరి అంతగా రుచికరంగా ఉండి చూసిన వారికి అవి నోరూరిస్తాయి. జిల్లా తొగరి సోలాల వంటకం రుచులపై జనంసాక్షి దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం. శీతాకాలం డిసెంబర్ మాసం వచ్చిందంటే చాలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అందరి ఇంట్లో ప్రతీ ఒక్కరి నోళ్ళలో నీళ్ళు ఊరుతాయి. ఎప్పుడెప్పుడు తొగరి సోలాలు తెచ్చుకుని వాటితో వంటకాల రుచులు చూద్దామనే ఆరాటం అందరి మనుసులో ఉంటుంది. డిసెంబర్ మాసంలో ఈ తొగరి కాయ సోలాలు చేలల్లో కనిపిస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఈ వంటకాల రుచులను ఎంతో ఇష్టంగా ఆస్వాదిస్తారు. ఇప్పుడు వాటి రుచులు పట్టణ ప్రాంతాల్లో కూడ పాకింది. ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లో ఈ తొగరి సాలాల వంటకం లేని రోజే ఉండదంటే అతిశయోక్తి కాదు. ఉత్తర తెలంగాణలోనే కేవలం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనే అంత ఫేమస్ అయిన వంటకం తాతల ముత్తాతల కాలం కొన్ని పిడీల నుంచి ఈ తొగరి సోలాల వంటకాల రుచుల ఆదరణ కొన సాగుతూ వస్తుంది. వీటి వంటకాల రుచులు కేవలం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో తప్ప మరి ఇంకెక్కడా కనిపించవు. అందులో ఆదిలాబాద్ జిల్లాలో వందకు వందశాతం ప్రతీ ఇంటిలో ఇప్పుడు ఈ వంటకాల రుచులే దర్శనం ఇస్తుంటాయి. అది కూడా జనవరి మాసం వరకే మళ్లీ ఆ రుచులు చూడాలంటే సంవత్సరం వరకు వేచి చూడాల్సిందే.

### అతిథులు వస్తే సోలాల బిర్యాని వడ్డించాల్సిందే..

మన ఇంటికి ఎవరైనా చుట్టం చూపుగా అతిథులు వస్తే వారికి ఈ తొగరి సోలాల బిర్యాని వండి పెట్టాల్సిందే .కొంత మంది అతిథులు చుట్టాల ఇంటికి వెళ్ళినప్పుడు అడిగి మరీ ఈ బిర్యానీ చేయించు కుని లొట్టలేసుకుంటూ తింటుంటారు. ఎందుకంటే ఈ తొగరి సోలాల బిర్యాని ఉత్తర తెలంగాణలోనే ఎంతో ఫేమస్ ఒక్క ఆదిలాబాద్ జిల్లాలో తప్ప ఈ బిర్యాని తెలంగాణా రాష్ట్రంలో మరెక్కడా దొరకదు. ఇక్కడ ఈ బిర్యానికి అంతగా ఆదరణ ఉంటుంది.

### తొగరి సోలాలతో నోరూరించే పలు రకాల రుచులు

ఈ తొగరి సోలాలతో పలు రకాల నోరూరించే వంటకాలు జిల్లా ప్రజలు తయారు చేసుకుంటారు. వాటిలో అందరికీ ఎంతో ఇష్టం ఐన సోలాల బిర్యానితో పాటు సోలాల వడియాలు, అదేవిధంగా వంకాయ సోలాలు, చిక్కుడు కాయ, సొలాల మధురం, సొలాలా పప్పు ఇంకా తొగరి సొలాలు, మాసాలలో వేయించిన సోలాల కూర, శనక్కూరలో కలిపి వండే సోలలు సోలాల కారం, ఉడక పెట్టిన సోలాల కాయలు, బోటిలో కలిపి వండే సోలాల కూర, పలు రకాల రుచులతో సొలాలతో నోరూరించే వంటకాలు తయారు చేసుకుని వేడి వేడి జొన్న రొట్టెలతో ఆరగిస్తారు.



# విద్యుద్ఘాతంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి ఆర్థికసాయం

- దాతలుగా ముందుకు వచ్చిన లింగాపురం మేరుగు బ్రదర్స్
- కదిలించిన 'జనంసాక్షి' కథనం

**చెన్నారావుపేట, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** విద్యుత్ షాక్ తో మృతి చెందిన లింగాపురం గ్రామానికి చెందిన పల్లాటి సబిత కుటుంబానికి లింగాపురం గ్రామానికి చెందిన మేరుగు బ్రదర్స్ రూ.13 వేల 500 ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. విద్యుత్ షాక్ తో సబిత రెండు రోజుల క్రితం మృతి చెందడంతో ఆమె ఇద్దరు కుమార్తెలు దేవిక, సహస్రలు పెద్ద దిక్కును కోల్పోయారు. గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ "జనం సాక్షి" దిన పత్రికలో ఈనెల 27వ తేదీన విద్యుత్ ఘాతంతో తల్లి మృతి.. పెద్ద దిక్కును కోల్పోయిన చిన్నారులు...అని వచ్చిన కథనాన్ని వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో తల్లిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని పోస్టులు పెట్టి వేడుకున్నారు. అంతేకాక జనం సాక్షిలో వచ్చిన కథనం పలువురి దాతలను కదిలించింది. ఆమె కుటుంబానికి గ్రామస్తులు, దయార్ధ హృదయులు, దాతలు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. కొందరు ఫోన్ పే, గూగుల్ పే 9000593955, 9959348888 నెంబర్లకు తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మేరుగు బ్రదర్స్ నిరుపేద కుటుంబానికి రూ.13 వేల 500 ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ముందుకు వచ్చిన దాతలకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరుగు మనీష్ కుమార్, మనోజ్ కుమార్, శంకర్ లింగం, పవన్, అభిలాష్, వినవ్, నవీన్, అశోక్, రాజు, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


## విద్యుద్ఘాతంతో మహిళ మృతి!
- తల్లి మృతితో పెద్దదిక్కును కోల్పోయిన కూతుళ్లు
- లింగాపురంలో చోటుచేసుకున్న సంఘటన

చెన్నారావుపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన

# గిన్నిస్ బుక్ రికార్డులో బెల్లంపల్లి చిన్నారి



**బెల్లంపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** గిన్నిస్ బుక్ రికార్డులో బెల్లంపల్లి చిన్నారి చోటు సంపాదించుకుంది. భారత్ ఆర్ట్స్ అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి కళావైభవం -2లో 5700 మంది కూచిపూడి కళాకారులు పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించారు. ఈప్రదర్శనలో బెల్లంపల్లికి చెందిన ఆగిడి రియా రాంచంద్రర్ పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించిన ఆగిడి రియా రాంచందర్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రియా రాంచందర్ తండ్రి ఆగిడి రాంచందర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు వివిధ కళలలో నైపుణ్యం ఉండాలని, దానిని పిల్లల తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటేనే రాణిస్తారని అన్నారు. ప్రస్తుతం రియా శ్రీసాయి నాట్య కళా నిలయంలో అశ్విని వద్ద శిక్షణ పొందుతుందని వివరించారు.

# బట్టల షాపులో అగ్ని ప్రమాదం!

- కాలి బూడిదైన వస్త్రాలు, కంగన్ హాల్, ఇతర వస్తు సామాగ్రి
- రూ. 1 లక్ష ఆస్తి నష్టం..
- పాపయ్యపేటలో చోటు చేసుకున్న సంఘటన




**చెన్నారావుపేట, నవంబర్ 28 (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు బట్టల షాపులో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో వస్త్రాలు, కంగన్ హాల్, ఇతర వస్తు సామాగ్రి దగ్ధమైన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన బుర్ర స్వర్ణలత గ్రామంలోని ప్రధాన రహదారి వెంట టైలర్ షాపును నిర్వహించుకుంటూ బట్టల షాపు, కంగన్ హాల్ నడిపిస్తుంది. ఆదివారం ఉదయం షాపులో దేవుడి వద్ద దీపాన్ని వెలిగించి పని నిమిత్తం బయటకు వెళ్ళింది. ప్రమాదవశాత్తు దీపం ద్వారా మంటలు చెలరేగడంతో షాపులోని వస్త్రాలు, కంగన్ హాల్, ఇతర వస్తు సామాగ్రి మొత్తం దగ్ధమయ్యాయి. షాపులోని చీరలు, తువాలలు, లుంగీలు, జాకెట్లు, క్వింటాల్ బియ్యం, కుర్చీలు, కంగన్ హాల్ సామాగ్రి, ఫర్నిచర్ మొత్తం కాలిపోయినట్లు తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి మంటలను ఆర్పివేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ.1 లక్ష వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు బుర్ర స్వర్ణలత రోధిస్తూ తెలిపింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి బాధితురాలు స్వర్ణను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కారు ఢీకొని ఒకరి మృతి

### ఒకరికి తీవ్ర గాయాలు



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 28 (జనంసాక్షి) :** దామెర మండలం ఓగులాపూర్ బస్టాండ్ కూడలి వద్ద అతివేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో హనుమకొండ నగరానికి చెందిన రాగి కేదారి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. దామెర పోలీసుల వివరాల ప్రకారం మృతుడు రాగి కేదారి (63) టు వీలర్ పై హన్మకొండ నుండి తక్కలపాడు గ్రామానికి వెళుతుండగా ఓగులాపూర్ స్టేజీ వద్ద గూడెప్పట్నుండి హనుమకొండ కు వస్తున్న షిఫ్ట్ కారు డ్రైవర్ మనోరంజన్ హనుమకొండ నగరానికి చెందిన వ్యక్తి అతివేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి రోడ్డు పక్కన నిల్చోని ఉన్న ఓగులాపూర్ గ్రామానికి చెందిన ఢీకొట్టడం జరిగింది రణధీర్ ఎన్ఎస్ ఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా రాగి కేదారి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది రాగి కేదారి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు దామెర పోలీసుల కేసు దర్యాప్తు చేపట్టినట్టు శాయంపేట ఎస్సై పరమేశ్వర్ దామెర ఏఎస్ఐ రమేష్ తెలియజేశారు.

# యూరియా యాప్ సద్వినియోగం చేసుకోండి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి




**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 28(జనంసాక్షి):** అన్నదాతలకు అండగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా యాప్ ను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. ఈ నెల 29వ తేదీ నుండి వరంగల్ జిల్లాలో అమలులోకి రానున్న 'యూరియా యాప్'ను సమర్థవంతంగా అమలు చేయడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదివారం కలెక్టరేట్ నుండి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ జూమ్ మీటింగ్ లో జిల్లాలోని వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూరియా యాప్ నిర్వహణలో వ్యవసాయ శాఖ, ఎరువుల డీలర్ల పాత్రను కలెక్టర్ కూలంకుశంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ వర్షన్ స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లో 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్' అని టైప్ చేసి యూరియా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. సొంత భూమిలో సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, నాన్-డీఎస్ రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ అయి, యాసంగి 2025-26లో సాగు చేయనున్న పంట వివరాలను నమోదు చేయాలని తెలిపారు. పంట వివరాలు నమోదు చేసిన అనంతరం జిల్లాలోని ఎరువుల డీలర్ల జాబితా, వారి వద్ద అందుబాటులో ఉన్న యూరియా బస్తాల స్టాక్ వివరాలు యాప్‌లో కనిపిస్తాయని, సాగుకు అవసరమైన యూరియాను దఫాల వారీగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యూరియా బుకింగ్ అనంతరం రైతుకు ఒక బుకింగ్ ఐడి నెంబర్ లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు ఆ బుకింగ్ ఐడి నెంబర్‌తో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ తీసుకుని తాము యూరియా బుక్ చేసుకున్న డీలర్ వద్దకు వెళ్లి యూరియా పొందవచ్చని తెలిపారు. అయితే యూరియా స్లాట్ బుకింగ్‌కు సంబంధించిన బుకింగ్ ఐడి కేవలం 24 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుందని, ఆ తరువాత అది చెల్లదని తెలిపారు. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ యూరియా యాప్‌ను విజయవంతం చేయడంలో రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు మరియు వాలంటీర్లు రేపటి నుండి క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి, యూరియా యాప్ ద్వారా బుకింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, స్లాట్ బుకింగ్‌లో సహాయకారిగా ఉండాలని ఆదేశించారు. యాప్ ద్వారా యూరియా స్లాట్ బుకింగ్ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అన్ని స్థాయిల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

# కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం!

- ఎమ్మెల్యే పరువు తీయాలనుకున్న నాయకులకు ఇచ్చిన విలువ నాకు ఇవ్వవా?
- మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్‌తో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా వాదన
- జిల్లా పార్టీ అధ్యక్షుని సొంత గ్రామంలో ఘటన



**ఆత్మకూర్, డిసెంబర్ 28 (జనం సాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొంత గ్రామంలో కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయ లోపం వెన్నుపోటు కుట్రలతో నిత్యం వాగ్వాదం చోటు చేసుకుంటుంది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టే సమయంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా తనను పిలవడం లేదని మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్‌పై వాగ్వాదానికి దిగారు. కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రం రెడ్డికి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరువు తీసేందుకు కుట్ర చేసిన నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చే పైసలు తీసుకొని వెన్నుపోటు పొడిచిన వాళ్ళకి ఇచ్చిన విలువ నాకు ఎందుకు ఇవ్వటం లేదని మండల పార్టీ అధ్యక్షులు పై విరుచుక పడ్డాడు . ఫోటో కాల్ ప్రకారం పిలుస్తున్నానని మండల పార్టీ అధ్యక్షులు చెప్పినా కూడా వినకుండా నేను నిజాయితీగా పార్టీ కోసం పని చేసిన పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాళ్లకు ఎందుకు పెద్దపీట వేస్తున్నావని ఘర్షణ వాతావరణానికి దిగారు. మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజ పై మాజీ సర్పంచులు కంచె రవికుమార్, పర్వతగిరి రాజు మండిపడ్డారు. ఎందుకు పార్టీ పరువు తీస్తున్నావు. పబ్లిక్ గా ఏదైనా ఉంటే సామరస్యంగా మాట్లాడాలి కానీ ఇంతమంది ప్రజలు పరువు తీస్తావా అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల లాగా నేను వేరే పార్టీకి అమ్ముడు పోలే నేనే పదిమందికి ఉపాధి కల్పిస్తున్న నాకెందుకు విలువ ఇవ్వరు. నిన్ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని మండల పార్టీ అధ్యక్షులు హెచ్చరించారు. పార్టీకి నీవెంతో నేను అంతే నువ్వు సమాచారం అందరికీ ఇవ్వడం లేదు కావాలని వివక్ష చూపుతున్నావంటూ ఖాజా మండల పార్టీ అధ్యక్షులు కమలాపూర్ రమేష్ తోటి వాగ్వాదాన్ని దిగారు. కాంగ్రెస్ నాయకులు ముందుగా పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఆ ముగ్గురిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వారిని పార్టీలోనే కొనసాగిస్తే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా వెన్నుపోటు పొడవడమే కాకుండా మరింత మందిని అమ్ముడుపోయే విధంగా చేస్తారని దీంతో పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంపై పరకాల ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అవినీతిపరులపై వేటు వేస్తారా లేక ఆదరిస్తారో వేచి చూద్దాం?

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 28 (జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని బొగ్గుల నవీన్ అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి మృతి చెందిన ఘటనఅంకన్న గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్(33) శనివారం చేపల వేటకోసం గ్రామస్తులతో కలసి గ్రామ శివారులో ఉన్న గోదావరి సమీపంలో ని కోరే గడ్డ నీటి మడుగులో చేపలు పట్టడానికి వెళ్ళాడు. మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో మృతుడు నీటిలో దిగగానే ఆకస్మాత్తుగా పిట్స్ రావడంతో మోకాళ్ళ లోతు నీటిలో పడి పోయి మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య బొగ్గుల మౌనిక (మేరీ ),ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.

# చలిమంట కాగుతూ వృద్ధురాలు మృతి



**పెద్దవంగర డిసెంబర్28 (జనంసాక్షి) :** చలిమంట కాగుతూ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఎండి సౌదాబి భర్త అల్లి సాహెబ్ వయసు 65 సంవత్సరాలు శుక్రవారం ఉదయం తన ఇంటి ముందు చలి మంట కాగుతుండగా ప్రమాదవశత్తు తన బట్టలకు మంట అంటుకొని కాలిపోతుండగా చుట్టు పక్కల వారు చూసి రక్షించడానికి ప్రయత్నించి మంటలను ఆర్పివేసి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తరలించాగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించింది. కుమారుడు ఎండి అబ్దుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భగవద్గీత నేటి సమాజానికి మార్గదర్శకం




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భగవద్గీత నేటి సమాజానికి మార్గదర్శకమని హరే కృష్ణ మూమెంట్ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధి నామామృత ప్రభు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హరే కృష్ణ మూమెంట్ గోల్డెన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో హరే కృష్ణ రథంలో భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూమెంట్ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధి నామామృత ప్రభు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలు వారి రోజువారి కార్యక్రమాలతో బిజీగా గడుపుతూ, మానసిక ప్రశాంతత లేకుండా శారీరక శ్రమ లేకుండా అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. కానీ భగవద్గీత మనకు అధర్మంపై గెలుపు అని, సన్మార్గం మానసిక ప్రశాంతత, దైవ కార్యల గురించి ప్రజలు అవగాహన చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. అధర్మం పెరిగినప్పుడు ఏదో ఒక రూపంలో శ్రీకృష్ణ భగవానుడు అవతరించి అధర్మంపై ధర్మం గెలిచే విధంగా శ్రీకృష్ణ బోధనలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి, మాజీ వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### భూపాలపల్లి జిల్లాలో నగర సంకీర్తనలు

హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భక్తి పారవశ్యంతో నిండిన నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని హనుమాన్ దేవాలయం నుండి జయశంకర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున హరే రామ హరే కృష్ణ నామస్మరణతో ఆద్యంతం భక్తి పారవశ్యంతో ఈ నగర సంకీర్తన కార్యక్రమం సాగింది. హరే కృష్ణ మహామంత్ర నామస్మరణతో నగర వీధులు మార్మోగాయి. భక్తులు చేతుల్లో జెండాలు, తాళాలు, మృదంగాలతో హర్షాతిరేకంగా పాల్గొని భగవన్నామ సంకీర్తన చేశారు. హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధి నామామృత ప్రభు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా యువతను సన్మార్గం వైపు ఆకర్షించడం జరుగుతుందని, సమాజంలో శాంతి, ఐక్యత పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. భగవంతుణ్ణి మనసారా కొలవాలంటే భగవద్గీత లాంటి పవిత్ర గ్రంథాలను చదవాలని. భగవద్గీతను చదవాలని, హరే నామ స్మరణ తో మనసుకు ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మికత లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, బుర్ర సునీత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
29 డిసెంబర్ 2025

# యువత క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం



**మర్పల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** యువత క్రీడలపై ద ృష్టి సారించి ఉత్తమ ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గత రెండు రోజులుగా పట్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్ని ర్వహిస్తుండగా ఆదివారం ఫైనల్ టోర్నమెంట్లోఫైనల్ మ్యాచ్లో పెరోజ్ టీమ్, సురేష్ టీం తలపడగా, విజేతగా ఫెరోజ్ టీమ్ నిలవగా సురేష్ టీం రెండవ బహుమతి పొందారు.బెస్ట్ బౌలర్ గా మున్నాభాయ్, బెస్ట్ బ్యాట్స్మెన్ గా ఎర్రగట్టు, నిలిచారు . గెలుపొందిన జట్టులకు బహుమతులు ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ట్రోఫీని, అందజేశారు. ఈ సందరరేగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రమశిక్షణ పట్టుదలతో ఆటలను ఆడితే మానసిక ఉల్లాసము, శరీర దారుఢ్యము, క్రీడల పట్ల మెరుగుపడే అవకాశం ఉందన్నారు. చదువుకున్న విద్యార్థులు క్రీడల పట్ల ద ృష్టి పెట్టి పోటీ పరీక్షలకు సిద్ధమవుతే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు అని సూచించారు. ఇంత పెద్ద ఎత్తున ఈ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ ఏర్పాటు చేసి విజయవంతంగా పూర్తి చేసినందుకు ఆర్గనైజర్ లు తలారి రమేష్, తుమ్మల మల్లేష్ , ప్రత్యేక అభినందనలు తెలిపారు . టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్లూర్ మాజీ సర్పంచ్, ఇందిరా అశోక్ , కాంటెస్ట్ సర్పంచు సునీల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షఫీ,మాజీ ఎంపిటిసి అంజయ్య , నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు జాను, రాకేష్ సీనియర్ నాయకులు బాలేష్ గఫార్, గబ్బర్ నర్సింగ్, గిటార్లపల్లి దశరథ్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో విజయవంతమైన మూత్రాశయ రాళ్ల శస్త్రచికిత్స

- వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**దేవరకొండ, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** దేవరకొండ పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం ఓ అరుదైన శస్త్ర చికిత్స చేశారు. మల్లేపల్లి మండలం బుడ్డోనితండాకు చెందిన టమ్మ అనే మహిళ మూత్రాశయ నొప్పితో బాధపడుతూ పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చేరారు. వైద్య పరీక్షల అనంతరం ఆమెకు మూత్రాశయంలో రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, హాస్పిటల్ వైద్యులు తక్షణమే చికిత్సకు చర్యలు చేపట్టారు.డా. కృష్ణ పర్యవేక్షణలో యూరినల్ బ్లాడర్కు సంబంధించిన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, మూత్రాశయంలో ఉన్న రాళ్లను సురక్షితంగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం రోగిణి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో, ఆమె కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఆధునిక వైద్య సదుపాయాలతో, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం వల్ల ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయిందని హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా డా. కృష్ణ మాట్లాడుతూ సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వైద్య బృందానికి టమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోగి ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ చికిత్సలో డా. కృష్ణతో పాటు డా. జవహర్, డా. సుదర్శన్, డా. రమేష్ మరియు వైద్య సిబ్బంది నాగ, నందు, శివ, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పనులు



**మోమిన్పేట, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** ప్రజలు అత్యంత భారీ మెజార్టీతో గెలిపించిన కేసారం ఎనిమిదో వార్డు సభ్యులకు ఇచ్చిన వాగ్దానం మేరకు తన సొంత నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వేయించిన కేశవరం గ్రామానికి చెందిన ఎనిమిదో వార్డు సభ్యుడు మహమ్మద్ ఇపాయత్ చేయించిన పనులకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు స్వతంత్ర అభ్యర్థిగా వార్డు సభ్యునిగా పోటీ చేసిన మహమ్మద్ ఇఫాయత్ తాను ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేకపోయినా తన సొంతం నిధులతో పనులు ప్రారంభించిన వాటి సభ్యులకి ప్రజలు మెచ్చుకుంటున్నారు ఇదేవిధంగా త్రాగునీటి సరఫరా కోసం రెండు బోర్లు మరియు బావులలో ఉన్న చెత్త చేదారం వంటి పనులు చేయిస్తే వార్డు సమస్యలు తిర్చి ప్రజా సౌకర్యార్థం పనులు చేయించినట్లు గ్రామస్తుల సమస్యలు తీర్చిన మొట్టమొదటి వార్డు సభ్యుడు మహమ్మద్ ఇఫాయత్ అని గ్రాస్తులు పేర్కొన్నారు.

## అక్రమ మైనింగ్ అనుమతులను రద్దు చేయాలని రైతుల ధర్నా



**ఆత్మకూర్ ఎస్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** అక్రమంగా మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని రైతులు ధర్నా చేసిన సంఘటన ఆదివారం పాత సూర్యాపేట గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం నెమ్మికల్ రెవెన్యూ గ్రామ శివారు అయిన 701 సర్వే నెంబర్ లో గల జవాన్లబోడుకు అక్రమంగా మైనింగ్ అనుమతులు ఇచ్చారని రైతులు ఆరోపించారు. ఈ జవాన్లబోడు 17 ఎకరాలలో విస్తరించి ఉందని, అందులో ఐదు ఎకరాలకు అక్రమంగా మైనింగ్ అనుమతులు ఇచ్చారని రైతులు తెలిపారు. ఆ బోడుకు వెళ్లడానికి కనీసం ఎలాంటి దారి లేదని బోడు చుట్టు వివిధ సర్వే నెంబర్లలో 100 ఎకరాలలో పట్టా భూమి ఉందని, ఆ భూమిలో వరి, పత్తి లాంటి పంటలను సాగు చేస్తారని తెలిపారు. సాగుభూమి మధ్యలో మైనింగ్ అనుమతి ఇవ్వడం వలన చుట్టూ ఉన్న పంట పొలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో అప్పటి తహసిల్దార్ ఎలాంటి విచారణ చేపట్టకుండా ప్రభుత్వ భూమిని ప్రవేట్ వ్యక్తికి ఏ విధంగా లీజ్ ఇచ్చారని వాపోయారు. లీజ్ విషయం తమకు దృష్టికి రాగానే వెంటనే రైతులంతా కలిసి ప్రస్తుత తాహసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చామని అట్టి మైనింగ్ అనుమతులపై విచారణ చేపట్టాలని కోరామని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పట్నం సుధాకర్ రెడ్డి, ఝాన్సీ, ప్రభాకర్ రెడ్డి, మెగావత్ చిరంజీవి, శివరామకృష్ణ, గుగులోత్ వెంకన్న, భోజ్య సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలలో హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు



**మునగాల, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రాష్ రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

## వార్డు మెంబర్లను సన్మానించిన కేటీఆర్



**వెల్దండ, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన సర్పంచుల సమ్మేళనంలో జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు గెలిచిన సర్పంచ్ లను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించారు. వెల్దండ మండలంలో పార్టీ మద్దతుతో గెలిచిన 9 మంది సర్పంచులను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన ఘనంగా సన్మానించారు. పోతేపల్లి గ్రామానికి చెందిన తగుళ్ల కొండల్ యాదవ్ , చెదురుపల్లి సర్పంచ్ దన్ సింగ్ నాయక్, పోచమ్మ గడ్డ – మహిపాల్, చెర్కూర్ –శ్రీనివాస్, అజిలాపూర్ –సిద్ధ గొని రమేష్ గౌడ్, బర్కత్ పల్లి –మెల్కేడి. నవ్య, రాఘాయిపల్లి– సామ వెంకటయ్య లను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్, సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారుల సమీక్షల్లో పారిశుధ్యం ఓ భాగం కావాలి



**పెనుబల్లి, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** ఇటువంటి దృశ్యాలు సాధారణంగా నిత్యం గ్రామాల్లో దర్శనమిస్తుంటాయి. ఏడేళ్ల తర్వాత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల విధులు,బాధ్యతలు, అధికారాలను విస్తృతంగా ప్రచారంలో పెట్టింది. వాటిల్లో గ్రామ పారిశుధ్యం ప్రధాన విధిగా పేర్కొంది. ప్రతి పంచాయతీ పారిశుధ్య కార్మికులను నియమించుకుంటుంది. వీధులను శుభ్రంగా ఉంచుకొని మొక్కలను పెంచుకుంటే ఆ గ్రామాలు ఆహ్లాదంగా ఉంటాయి. వీధుల్ల వెంట ఉండే పిచ్చి మొక్కలను తొలగించడం కూడా పారిశుధ్యంలో భాగమే. ప్రభుత్వం కూడా పచ్చదనం–పరిశుభ్రత పేరుతో ప్రతి ఏడాది ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ ఉంటుంది. అయినా గ్రామాల్లో పారిశుధ్య లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రాధాన్యత ఇవ్వరు. గ్రామాలను అనుకుని ఉన్న చెరువుల్లో కూడా చెత్తా చెదారం పేరుకుపోయి ఉంటుంది. వీధి కుక్కలు,పందులు ఈ చెత్తా చెదారంలో కలియ తిరగటం వలన వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. గతంలో గ్రామాల్లో వ్యర్థాలను వేయడానికి సిమెంటు ఓరలను పెట్టేవాళ్లు. నేడు అవి కూడా కనిపించడం లేదు. హరితహారం పేరుతో గ్రామాల్లో నాటే మొక్కల జాడే చాలా చోట్ల కనిపించదు. గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు ప్రభుత్వ అధికారిగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పంచాయతీ అధికారి కూడా ఉంటారు. పంచాయితీ విధులను పర్యవేక్షించడంలో పంచాయితీ కార్యదర్శులకు కూడా బాధ్యతలు ఉంటాయి. వీధుల పరిశుభ్రతలో పంచాయతీ పాలకవర్గం ప్రజలను భాగస్వామ్యం చేయాలి.ఎవరి ఇంటి ముందు వారు శుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలి.మండల స్థాయి అధికారులు తమ సమీక్షల్లో పారిశుధ్యాన్ని కూడా ఓ భాగంగా చర్చిస్తే గ్రామాలు బాగుపడతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన తాండూరు పట్టణం

- ఘనంగా శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి మహా పడి పూజలు



**తాండూరు, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** శ్రీ గురు మణికంఠ ఆశ్రమం కన్య స్వామి ఎల్.హరీష్ అధ్వర్యంలో ఆదివారం రాత్రి 7 గంటలకు శ్రీధర్మ శాస్త అయ్యప్పస్వామి మహా పడి పూజలను ఘనంగా నిర్వహించారు. హేరూర్ వార్డు కన్య పాఠశాల హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో స్వామివారికి భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, పల్లకి సేవ నిర్వహించారు. అందంగా అలంకరించిన పద్దెనిమిది మెట్లపై కర్పూర దీపాలు వెలిగించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. భక్తుల శరణు నామ గోషతో హేరురు వార్డు వీధులు మారుమోగాయి. అనంతరం భక్తులకు అల్పాహార వితరణ నిర్వహించారు. తాండూరు నియోజకవర్గంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. బాల హనుమాన్ భజన కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. బీసీ కమిషన్ రాష్ట్ర మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ట్రిబుల్ ఆర్ రోడ్డు భూ బాధిత రైతులకు అండగా ఉంటాం

- భూమిని కోల్పోతున్న రైతులకు భూమినే పరిహారంగా ఇవ్వాలి
- తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**తలకొండపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోతున్న రైతులకు అండగా ఉంటామని తెలంగాణ జాగ ృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూమిని కోల్పోతున్న బాధిత రైతులను కలుసుకున్నారు. భూమిని కోల్పోతున్న రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, లేనిపక్షంలో జాగృతి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు.భూమికి భూమిని పరిహారంగా ఇస్తే రైతులు ఎంతో ఆనందిస్తారని,ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలని సూచించారు.రైతులకు తనవంతు సహాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్,గడ్డమీది తండా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్,ఉపసర్పంచ్ మంజుల వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు తిరుమణి శేఖర్ గౌడ్,రజిత రమేష్,పావని కృష్ణయ్య, లక్ష్మమ్మ కృష్ణ,మోహన్ రెడ్డి,నాయకులు తిరుపతి,యాదయ్య గౌడ్,జైపాల్ రెడ్డి,శంకరయ్య, రఘురాములు, ధర్మారెడ్డి, మధు, శ్రీరామ్, యాదయ్య, సుధాకర్, నందు, వంశీ,భూ బాధిత రైతులు,తదితరులు పాల్గొన్నారు.


## ఉల్లాస భరితంగా దివ్యాంగుల ఆటలు పోటీలు

- పట్టుదలతో ఏ అవరోధాన్నైనా అధిగమించవచ్చు
- జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత



**ఖమ్మం, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** ఖమ్మం స్త్రీ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆటలు పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు ఎస్.ఆర్ అండ్ బి.జీ.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఆటల పోటీలో వారిలో అందులు, బదిరిలు, మూగవారు,పోలియో విభాగం, మానసిక వికలాంగులు తదితర విభాగాల దివ్యంగులు వీరికి రన్నింగ్, క్యారమ్స్, చెస్, జావలిన్ త్రో, షార్ట్ పుట్ తదితర విభాగాలలోఆటల పోటీల్లో 250 మంది దివ్యంగులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికీ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయనున్నారు అని అంతే కాకుండా ఇక్కడ అత్యంత ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులను జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు కూడా వీరి పేర్లు మన జిల్లా నుంచి పంపుతామని ఈ కార్యక్రమంలో దివ్యాంగ సోదరులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసాం అని ఈ ఏర్పాట్ల పట్ల దివ్యాంగ సోదరులు సంతోషం, సంతృప్తి వ్యక్తం చేసారు అని జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బిందు ప్రసాద్, వేణుగోపాల్,సునీత, రమేష్, చారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధిహామీ పథకం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వ కుట్రలు



**నవాబుపేట్, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి మహాత్మాగాంధీ పేరును తొలగించిన కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ఆదివారం నవాబుపేట్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు నిరసన కార్యక్రమాలను నవాబుపేట మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ప్రదకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శివప్రసాద్, యువజన కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు ప్రసాద్ కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మండల బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్, మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, దాన నర్సింలు, నవాబుపేట్ సర్పంచి నరసింహారెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ శేఖర్, మేనేపల్లి మాదారం సర్పంచులు, వెంకటమ్మ, లలిత, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ మల్లేష్, గోపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, మండల సీనియర్ నాయకులు కార్యకర్త,నాయకులు, ప్రజలు పాల్గన్నారు.

# నిషేధిత మాంజా అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవు




**రామన్నపేట, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** నిషేధిత చైనా మాంజా అమ్మినా, కొన్నా, ఉపయోగించిన కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై డి. నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం ఒక ఆనవాయితీగా మారింది . కానీ కొంతమంది నిషేధిత చైనా మాంజా (సింథటిక్/నైలాన్ దారం) వాడకంతో పక్షులు, మూగజీవాలు మరియు మనుషుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేస్తోంది.

### చైనా మాంజా వల్ల కలిగే అనర్థాలు

ప్రాణహాని: ఈ దారం గాజు పొడి మరియు ఇతర రసాయనాలతో తయారు చేయబడటం వల్ల అత్యంత పదునుగా ఉంటుంది. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారుల గొంతు కోసుకుపోయి ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయి.

పక్షుల మరణాలు: ఆకాశంలో ఎగిరే పక్షులు ఈ దారంలో చిక్కుకుని, రెక్కలు తెగిపోయి మరణిస్తున్నాయి.

పర్యావరణ హాని : ఈ ప్లాస్టిక్/నైలాన్ దారం భూమిలో కరగదు దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుంది.

కరెంట్ ప్రమాదాలు: ఈ దారం విద్యుత్ తీగలకు తగిలినప్పుడు విద్యుత్ ప్రవాహం జరిగి షాక్ కొట్టే ప్రమాదం ఉంది.

చట్టపరమైన చర్యలు : పర్యావరణ పరిరక్షణ చట్టం–1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజా అమ్మకం, నిల్వ మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడింది. ఎవరైనా వ్యాపారులు గుట్టుచప్పుడుగా చైనా మాంజా విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, భారీ జరిమానా మరియు జైలు శిక్ష విధించబడుతుంది. పిల్లలు చైనా మాంజా వాడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి

ప్రజలకు విజ్ఞప్తి : సంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి. సంప్రదాయ కాటన్ దారాలను మాత్రమే వాడండి. మీ పరిసరాల్లో ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 112 కి సమాచారం అందించగలరు.




## ఉద్యోగమే చేయని కంపెనీ నుంచి
# లేఆఫ్ మెయిల్
### షాకయిన మహిళ



**న్యూఢిల్లీ:**కొన్ని ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగులను ఎప్పుడు, ఎందుకు జాబ్ నుంచి తొలగిస్తున్నాయో కూడా తెలియకుండా తీసేస్తున్నాయి. రాత్రిలో మెయిల్స్ పంపిన సంస్థలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి.అయితే ఇప్పుడు తాజాగా.. ఒక మహిళ తాను పనిచేయని కంపెనీ నుంచి తొలగింపు మెయిల్ పొందింది.సైమన్ ఇంగరి అనే ఎక్స్ యూజర్.. "నా భార్య ఎప్పుడూ పని చేయని కంపెనీలో ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు ఒక మెయిల్ పొందిందని వెల్లడించారు". ఈ మెయిల్ చూసిన నా భార్య ఒక్కసారిగా షాకైంది. వచ్చిన మెయిల్.. తాను పనిచేయని కంపెనీ అని తెలుసుకునే లోపే భయానికి గురైందని అన్నారు. అంతే కాకుండా.. ఎవరికైనా ఇలాంటి సందేశాలను పంపే ముందు మెయిల్ ఐడీ జాగ్రత్తగా గమనించాలని హెచ్ఆర్కు చెబుతూ.. ఇలాంటి తప్పుడు మెయిల్స్ వల్ల ఎవరికైనా గుండెపోటు వచ్చే అవకాశం ఉందని సూచించారు.సైమన్ ఇంగరి పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. నెటిజన్లు ఆ కంపెనీపై విమర్శలు కురిపిస్తున్నారు. కార్పొరేట్ ప్రపంచంలో పెరుగుతున్న నిర్లక్ష్యం ఉద్యోగ అభద్రతకు ఇదొక ఉదాహరణ అని చెబుతున్నారు. ఇది చిన్న తప్పు కాదు. ఒక ఉద్యోగి మానసిక స్థితిని దెబ్బతీస్తుందని అన్నారు.

## రెనో కారు.. ఇక మరింత రేటు

**న్యూఢిల్లీ:**రెనో ఇండియా తన వాహన ధరలు పెంచుతున్నట్లు తెలిపింది. జనవరి నుంచి కార్ల ధరలను 2% మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. మోడల్, వేరియంట్‌ను బట్టి ఈ పెంపు వర్తిస్తుందని పేర్కొంది."పెరిగిపోతున్న ముడి సరుకు వ్యయ భారాన్ని తగ్గించుకునేందుకు ధరలు పెంచక తప్పలేదు. ధరలు పెంచినప్పటికీ.., కస్టమర్లకు నాణ్యమైన ఉత్పత్తులు, అత్యున్నత సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటాము" అని వివరణ ఇచ్చింది. ఇప్పటికే యూరో మారకంలో రూపాయి క్షీణత కారణంగా మెర్సిడెస్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడి సంస్థలు సైతం వచ్చే నెల నుంచి వాహన ధరలు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇక ఈ ధరల పెంపు వల్ల ఎంట్రీ-లెవల్ కార్ల నుంచి ఎస్‌యూవీల వరకు స్వల్పంగా అయినా భారం పెరగనుంది. ముఖ్యంగా క్విడ్, ట్రైబర్, కైగర్ వంటి ప్రజాదరణ పొందిన మోడళ్లపై ధరల ప్రభావం ఉంటుందని ఆటో రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంలో ధరలు పెరగనున్న నేపథ్యంలో, డిసెంబర్ నెలలో వాహన కొనుగోళ్లకు వినియోగదారులు ఆసక్తి చూపే అవకాశం ఉందని డీలర్లు భావిస్తున్నారు. పండుగ ఆఫర్లు, డిస్కౌంట్లతో కస్టమర్లను ఆకర్షించేందుకు కంపెనీలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

# జెప్టో ఐపీఓ రూ.11వేల కోట్లు
### సెబీకి పత్రాలు అందించిన క్విక్ కామర్స్ దిగ్గజం

**జనంసాక్షి:**క్విక్ కామర్స్ దిగ్గజం జెప్టో ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన ముసాయిదా పత్రాలను కాన్ఫిడెన్షియల్ విధానంలో మార్కెట్ల నియంత్రణ సంస్థకు సమర్పించింది.దీని ప్రకారం కంపెనీ సుమారు రూ. 11,000 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాదిలో కంపెనీ లిస్టయ్యే అవకాశం ఉంది. ఒకవేళ ఈ ఐపీవో సజావుగా సాగితే కార్యకలాపాలు ప్రారంభించిన అత్యంత తక్కువ వ్యవధిలోనే లిస్టయిన యువ అంకుర సంస్థగా జెప్టో నిలుస్తుంది.అలాగే పోటీ సంస్థలు జొమాటో, స్విగ్గీ సరసన కూడా చోటు దక్కించుకుంటుంది. 10 నిమిషాల్లో డెలివరీ సర్వీసుల పేరిట ప్రారంభమైన జెప్టో 7 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో ఇప్పటివరకు ఇన్వెస్టర్ల నుంచి రూ. 16,000 కోట్లు సమీకరించింది.2023 ఆగస్టులో 200 మిలియన్ డాలర్ల సమీకరణ ద్వారా యూనికార్న్ (బిలియన్ డాలర్ల కంపెనీ) హోదా దక్కించుకుంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ డ్రాపవుట్స్ అయిన ఆదిత్ పలిచా, కైవల్య వోహ్రా కలిసి దీన్ని నెలకొల్పారు. 2025 సెప్టెంబర్ నాటికి కంపెనీకి 900 డార్క్ స్టోర్స్ ఉన్నాయి.




# రతన్ టాటా అప్పుడా పని చేసుంటే..



**న్యూఢిల్లీ:**రతన్ టాటాను ఒక పారిశ్రామికవేత్తగా కంటే కూడా ఒక గొప్ప మానవతావాదిగా, అనుక్షణం దేశ శ్రేయస్సు కోసం కాంక్షించిన వ్యక్తిగా అందరూ గుర్తుంచుకుంటారు.అందరూ పుడతారు.. కానీ కొందరే చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి గొప్ప వ్యక్తి ఈ లోకాన్ని విడిచి మనందరికీ దూరమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కెరియర్ ప్రస్థానం.. ఆసక్తికర విషయాల గురించి తెలుసుకుందాం ఈ కథనంలో..1937 డిసెంబర్ 28న జన్మించిన రతన్ టాటా నాయకత్వం, సమగ్రతకు ప్రతిరూపంగా ఎదిగారు. నాణ్యత, సామాజిక బాధ్యత, నైతిక విలువలకు కట్టుబడి ఉంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ స్థాయి వ్యాపార సామ్రాజ్యంగా తీర్చిదిద్దారు. తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ సంరక్షణలో పెరిగిన రతన్ టాటా జీవన ప్రయాణం సంకల్పం, క్రమశిక్షణ, ప్రేరణలతో నిండినది.

**టాటా గ్రూప్‌లో తొలి అడుగులు**

కార్నెల్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసిన అనంతరం, 1961లో రతన్ టాటా టాటా గ్రూప్‌లో జూనియర్ మేనేజ్‌మెంట్ ట్రైనీగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. ఆ సమయంలోనే అమెరికన్ మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ ఐబీఎం నుంచి జాబ్ ఆఫర్ వచ్చింది. ఆ సమయంలోనే అమెరికన్ మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ ఐబీఎం నుంచి జాబ్ ఆఫర్ వచ్చింది. అయితే తన ప్రతిభను విదేశీ సంస్థకు ఉపయోగించడానికి రతన్ టాటా మనసు ఒప్పుకోలేదు. దీంతో ఆ అవకాశాన్ని వదులుకుని టాటా స్టీల్‌లో కొనసాగారు. ఆయన నాయకత్వంలో సంస్థ గణనీయమైన వృద్ధిని సాధించింది. అప్పుడాయన ఆ ఉద్యోగంలో చేరిపోయి ఉంటే ఇప్పుడున్న 'టాటా' ఎలా ఉండేదో..

**టాటా గ్రూప్ పగ్గాలు**

1991లో జేఆర్‌డీ టాటా తర్వాత రతన్ టాటా టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆరోగ్య సమస్యల కారణంగా జేఆర్‌డీ టాటా సంస్థ బాధ్యతలను ఆయనకు అప్పగించాలని నిర్ణయించుకున్నారు. రతన్ టాటా పదవీకాలంలో టాటా గ్రూప్ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. టెట్లీ (2000), కోరస్ స్టీల్ (2007), జాగ్వార్ ల్యాండ్ రోవర్ (2008) వంటి అంతర్జాతీయ సంస్థల కొనుగోళ్లతో టాటా గ్రూప్ గ్లోబల్ బిజినెస్ పవర్‌హౌస్‌గా మారింది.ఇక్కడో విషయం చెప్పుకోవాలి.. ఒకానొక సమయంలో టాటామోటర్స్ ప్యాసింజర్ కార్ల విభాగాన్ని అమ్మేద్దాం అనుకున్నారు. అమెరికా ఆటోమొబైల్స్ సంస్థ ఫోర్డ్.. ఈ విభాగాన్ని కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చింది. చర్చల సందర్భంగా ఫోర్డ్ ఎగ్జిక్యూటివ్‌లు టాటాను "మీరు కార్ల వ్యాపారంలోకి ఎందుకు వచ్చారు? దాని గురించి మీకు ఏమీ తెలియదు. మేము మీ కార్ల విభాగాన్ని కొనుగోలు చేస్తే అది మీకు చాలా మేలు చేసినట్లవుతుంది" అని వారిలో ఒకరు ఎగతాళి చేశారు. దీంతో ఆ డీల్‌ను క్యాన్సిల్ చేసుకున్నారు టాటా. తర్వాత ఆర్థిక మాంద్యం కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన ఫోర్డ్.. దాని లగ్జరీ కార్ బ్రాండ్ జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను అమ్మకానికి పెట్టగా టాటానే కొనుగోలు చేశారు. టాటాకు ఫోర్డ్ చేసిన అవమానానికి ఇలా ప్రతీకారం తీరిందన్నమాట.

**పురస్కారాలు**

2012లో టాటా సన్స్ ఛైర్మన్ పదవికి వీడ్కోలు పలికిన రతన్ టాటా, 2000లో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్ వంటి భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. వ్యాపారవేత్తగా మాత్రమే కాకుండా, మానవతావాదిగా, విలువల ప్రతీకగా గుర్తింపు పొందిన రతన్ టాటా 86వ ఏట 2024 అక్టోబర్ 9న ఈ లోకాన్ని వీడినా ఆయన పంచిన స్ఫూర్తి కొనసాగుతోంది.

## 'ప్రైవేట్ అప్పు' ప్రమాదకరం
### సెబీ మాజీ చీఫ్

**న్యూఢిల్లీ:**ప్రయివేట్ క్రెడిట్ వృద్ధి చెందడంపట్ల సెబీ మాజీ చైర్మన్ యూకే సిన్హా ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రయివేట్ క్రెడిట్ అందిస్తున్న సంస్థలు కొన్ని కారణాలరీత్యా బ్యాంకుల నుంచి రుణాలు పొందలేని వ్యక్తులకు ఫైనాన్స్ సమకూర్చుతుంటాయని తెలియజేశారు.ఇదేవిధంగా బ్యాంకు రుణాలు పొందేందుకు అర్హతలేని మరికొంతమందికి సైతం రుణ సౌకర్యాలు కల్పిస్తుంటాయని పేర్కొన్నారు. దీంతో త్వరితగతిన, అధిక రిటర్నులకు వీలున్నట్లు తెలియజేశారు. అయితే ప్రత్యామ్నాయ రంగం(ప్రయివేట్ క్రెడిట్) విస్తరిస్తుండటంపై అప్రమత్తంగా ఉండాల్సిందిగా నియంత్రణ సంస్థలకు సూచించారు. ఈ రంగం భారీగా విస్తరిస్తే వ్యవస్థాగత రిస్కులు పెరుగుతాయని తెలియజేశారు.వెరసి నియంత్రణ సంస్థలు, ప్రభుత్వం ఒకస్థాయికి మించి ఈ రంగం వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌పై పరిశ్రమల సమాఖ్య సీఐఐ నిర్వహించిన సదస్సులో సిన్హా ప్రసంగించారు. స్టార్టప్ వ్యవస్థ వృద్ధికి వీలుగా వెంచర్ క్యాపిటల్ ఫండ్స్‌కు మరింత మద్దతు ఇవ్వవలసి ఉన్నట్లు ఈ సందర్భంగా సిన్హా తెలియజేశారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.50 | ₹ 6.52 |

### బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,29,450 | ₹ 1,41,220 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్

₹ 2,74,000

## సోషల్ మీడియా వినియోగంపై..
# ఆర్మీకి కొత్త రూల్స్!

**భారత సైన్యం.. తమ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగంపై ఉన్న నిబంధనలను పాక్షికంగా సవరించింది. గతంలో ఉన్న కఠినమైన నిషేధాలను సడలిస్తూ, ఎంపిక చేసిన కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో నిష్క్రియాత్మక భాగస్వామ్యాన్ని అనుమతిస్తూ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ (డీజీఎంఐ) రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.**



**న్యూఢిల్లీ:**కొత్త విధానం ప్రకారం.. సైనిక సిబ్బంది ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌లను సమాచారం తెలుసుకోవడానికి లేదా కంటెంట్‌ను చూడటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. అయితే.. ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఎటువంటి యాక్టివ్ ఎంగేజ్‌మెంట్ ఉండకూడదు. అంటే..పోస్ట్‌లు పెట్టడం, ఫొటోలు అప్‌లోడ్ చేయడం చేయకూడదు.ఇతరుల పోస్టులపై వ్యాఖ్యానించడం నిషేధం.లైక్ చేయడం, షేర్ చేయడం లేదా పోస్టులకు రియాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు.డైరెక్ట్ మెసేజ్‌లు పంపడంపై కూడా నిషేధం కొనసాగుతుంది.

**ఇన్‌స్టాగ్రామ్‌కు అధికారిక అనుమతి**


ఈ అప్‌డేట్‌లో భాగంగా ఇన్‌స్టాగ్రామ్‌ను అధికారికంగా.. 'పరిమిత వినియోగ' సోషల్ మీడియా జాబితాలో చేర్చారు. కేవలం నిఘా, సమాచార సేకరణ ప్రయోజనాల కోసం మాత్రమే దీన్ని వాడాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకోవడానికి వీల్లేదని ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి. కమ్యూనికేషన్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫామ్‌లు వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్కైప్ యాప్‌లను సాధారణ స్థాయి సమాచార మార్పిడికి ఉపయోగించవచ్చు. అయితే, గ్రహీత ఎవరో కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే కమ్యూనికేట్ చేయాలి. దీనికి పూర్తి బాధ్యత సదరు సిబ్బందిదే. లింక్డ్‌ఇన్ వృత్తిపరమైన అవసరాల కోసం, అంటే రెజ్యూమ్‌లు అప్‌లోడ్ చేయడం లేదా ఉద్యోగ సమాచారం కోరడం వంటి పనులకు మాత్రమే దీన్ని అనుమతిస్తారు. యూట్యూబ్, కోరా వీటిని కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మాత్రమే వాడాలి.

**కఠినమైన హెచ్చరికలు**

సౌలభ్యాలను కల్పిస్తూనే సైన్యం కొన్ని అంశాలపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. క్రాక్డ్ సాఫ్ట్‌వేర్‌లు, ఉచిత మూవీ పోర్టల్స్, టొరెంట్, వెబ్ ప్రాక్సీలు, వీపీఎన్ సర్వీలకు వాడకూడదు. చాట్ రూమ్‌లు, ఫైల్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ల జోలికి వెళ్లవద్దని సూచించింది. క్లౌడ్ ఆధారిత డేటా సేవల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

**2020లో 89 యాప్‌లపై నిషేధం**

జులై 2020లో చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, సైబర్ భద్రతా ముప్పుల నేపథ్యంలో.. భారత సైన్యం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 యాప్‌లను తక్షణమే తొలగించాలని తన సిబ్బందిని ఆదేశించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 59 చైనా యాప్‌లు కూడా ఉన్నాయి. తాజా సవరణలు సైనిక భద్రతను కాపాడుతూనే మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి కొంత వెసులుబాటు కల్పించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.



## ధురంధర్ పాటకు రోబో డ్యాన్స్

**న్యూఢిల్లీ:**టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో కొత్త హ్యూమానాయిడ్ రోబోలు పుట్టుకొస్తున్నాయి. ఇప్పటికే రోబోట్స్ ఎన్నెన్నో అద్భుతాలు చేశాయి. ఇప్పుడు తాజాగా ఒక రోబో డ్యాన్స్ వేసి ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.దీనికి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐఐటీ బాంబేలో టెక్‌ఫెస్ట్ 2025లో.. ఒక హ్యూమనాయిడ్ రోబోట్ డ్యాన్స్ వేసి అందరి దృష్టిని ఆకట్టుకుంది. దీనిని బిద్యుత్ ఇన్నోవేషన్ అభివృద్ధి చేసింది. ధురంధర్ సినిమాలోని పాటకు.. అద్భుతంగా డ్యాన్స్ వేసిన ఈ రోబోట్ ఎంతోమంది ప్రశంసలు అందుకుంది. పలువురు నెటిజన్లు దీనిపై తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు.టెక్‌ఫెస్ట్.. ఆసియాలో అతిపెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్‌గా ప్రసిద్ధి చెందింది. ఇందులో అనేక కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెడతారు. హ్యూమానాయిడ్ రోబోట్స్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. ఇవన్నీ.. బ్యాలెన్స్ కంట్రోల్, మోషన్ ప్లానింగ్, రియల్-టైమ్ రెస్పాన్సిబిలిటీ వంటివి పొందుతాయి.

## ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచ దేశాలకు మన సత్తాచాటాం

- దేశ భద్రతపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం
- దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణం
- క్రీడల పరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయం
- 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ

గెలుచుకుందన్నారు. మహిళల అంధుల జట్టు టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకొని చరిత్ర సృష్టించిందని గుర్తు చేసుకున్నారు. అంతరిక్ష రంగంలోనూ ఈ ఏడాది భారత్ తన ప్రతిభను చాటుకుందని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను ప్రశంసించారు.

**ఆరెస్సెస్‌కు దిగ్విజయ్ సింగ్ ప్రశంసలు**

కోట్ల మంది పాల్గొన్న మహా కుంభమేళాను భారత్ దిగ్విజయంగా నిర్వహించి, ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచిందని మోదీ పేర్కొన్నారు. అయోధ్య రామాలయంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం ప్రతి హిందువు గర్వపడేలా చేసిందని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు, ఇతర విషయాలను గుర్తు చేసుకున్నారు. 2025లో దేశ ప్రజలు ఏ విధంగా ఐక్యతతో, సామరస్యంగా ఉన్నారో అదే విధంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**మోదీ నోట నరసాపురం లేస్ క్రాఫ్ట్ మాట..**

మన్‌కీబాత్‌లో ప్రధాని మాట్లాడుతూ నరసాపురం లేస్ క్రాఫ్ట్ గురించి ప్రస్తావించారు. ప్రస్తుత మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ క్రాఫ్ట్ చర్చనీయాంశంగా మారిందన్నారు. తరతరాల నుంచి మహిళలే ఈ అరుదైన కళను కాపాడుతూ వస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వం నాబార్డ్‌తో కలిసి లేస్ క్రాఫ్ట్ కళాకారులకు కొత్త డిజైన్లు, నైపుణ్యాలు నేర్పిస్తోందని.. ప్రస్తుతం దీని మార్కెట్ వేగంగా విస్తరిస్తోందన్నారు. ప్రభుత్వ మద్దతుతో నరసాపురం ప్రజలు ఈ కళకు కొత్త హంగులను చేర్చి ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. లక్షలమంది మహిళలు ఉపాధి పొందుతున్న ఈ కళకు జీఐ గుర్తింపు కూడా ఉందన్నారు.



# 2026 మరింత భయానకం..
### వణికిస్తున్న నోస్ట్రడామస్ జోస్యం!

**జనంసాక్షి:**ప్రముఖ ఫ్రెంచ్ భవిష్యవేత్త నోస్ట్రడామస్ రాబోయే 2026కు సంబంధించి చేసిన సంచలన అంచనాలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమవుతూ, అందరిలో వణుకుపుట్టిస్తున్నాయి.'న్యూస్ 24' కథనం ప్రకారం నోస్ట్రడామస్ అంచనా వేసిన భయానక పరిణామాలు, ముంచుకొస్తున్న విపత్తుల వివరాల్లోకి వెళితే..

2026 మధ్యకాలంలోలో మూడవ ప్రపంచ యుద్ధం?

నోస్ట్రడామస్ జోస్యం ప్రకారం 2026 మధ్యకాలం నాటికి మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇది అత్యంత వినాశకరంగా మారుతుందని నోస్ట్రడామస్ పేర్కొన్నారు. మతం, జాతీయవాదం పేరుతో జనం ఒకరినొకరు చంపుకుంటారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే తూర్పు దేశాల్లో ఇటువంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం గమనార్హం.

సముద్ర యుద్ధాలు - రాజకీయ మార్పులు

నోస్ట్రడామస్ అంచనాల ప్రకారం.. 2026లో జరిగే భారీ నౌకాదళ ప్రమాదం లేదా సముద్ర యుద్ధం ప్రపంచాన్ని కుదిపేయనుంది. ఒక భారీ నౌక మునిగిపోవడం లేదా నౌకాదళాల మధ్య పోరు ప్రారంభమై అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. సముద్ర తీర ప్రాంతాల్లో ఉద్రిక్తతలు పెరిగి, అగ్రరాజ్యాల మధ్య ఘర్షణకు దారితీయవచ్చు. సముద్రంలో నౌక మునిగిన రోజున.. ఆ సముద్ర శక్తి ప్రపంచ రాజకీయాల గమనాన్ని మారుస్తుందని నోస్ట్రడామస్ తన పద్యాలలో పేర్కొన్నారు.

ఆర్థిక సంక్షోభం- సామాజిక అశాంతి

2026లో అమెరికా, బ్రిటన్ వంటి అగ్రరాజ్యాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని నోస్ట్రడామస్ అంచనా వేశారు. ఫలితంగా ప్రజల్లో తీవ్ర అసహనం పెరిగి, సామాజిక అశాంతికి దారితీయవచ్చు. విపరీతమైన ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచవ్యాప్తంగా పలువురు అగ్రనేతల పదవులు చేజారిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

ప్రకృతి ప్రకోపం: తీవ్రమైన ఎండలు, వరదలు

పర్యావరణ పరంగా కూడా 2026 అత్యంత ప్రమాదకరంగా ఉండబోతోంది. నోస్ట్రడామస్ తెలిపిన వివరాల ప్రకారం తీవ్రమైన ఉష్ణోగ్రతల వల్ల పలు ప్రాంతాలు ఎడారులుగా మారిపోతాయి. ఆ తర్వాత ఒక్కసారిగా కురిసే భారీ వర్షాలతో భీకర వరదలు సంభవిస్తాయి. నీటి మట్టాలు పెరగడం వల్ల పర్యావరణానికి, మానవజాతికి అపార నష్టం వాటిల్లుతుందని ఈ ఫ్రెంచ్ జ్యోతిష్యుడు అంచనా వేశారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధిపత్యం

రాబోయే కాలంలో సాంకేతిక రంగంలో వచ్చే కీలక మార్పులను ఆయన ముందే ఊహించారు. 2026లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేవలం సలహాదారుగా మాత్రమే కాకుండా, నిర్ణయాధికార స్థాయికి చేరుకుంటుందని ఆయన తెలిపారు.

# జెవి కాలనీ సర్వే నెంబర్ 99 అక్రమ నిర్మాణాన్ని కూల్చండి

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం డిమాండ్!





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధి జెవి కాలనీ సర్వే నెంబర్ 99లో అక్రమ మార్గంలో రూపుదిద్దుకున్న భవనాన్ని తక్షణమే కూల్చివేయాలని, ఇందులో అధికారుల ఉదాసీన వైఖరి, తెర వెనక బాగోతాన్ని ఉపేక్షించేది లేదని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళికా అవిభాగం ఉన్నతాధికారులపై పలు బలమైన ఆరోపణలు చేశారు. గత కొన్ని నెలలుగా శేదిలింగంపల్లి డివిజన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, తెర వెనుక మంత్రంగాన్ని నడిపిం చడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జెవి కాలనీ పరిధి సర్వే నెంబర్ 99 లో 800 గజాల స్థలాన్ని నాలుగు ఫ్లాట్లుగా డబ్బులు రిజిస్ట్రేషన్ చేసుకొని స్టిల్ ప్లస్ 7 అంతస్తులలో భారీ అక్రమ నిర్మాణం రూపుదిద్దుకు ంటున్న విషయాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 22న ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, తాను పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ శేరిలింగంపల్లి సర్కిల్ ఏసిపి ఇప్పటివరకు కనీస చర్యలు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ద్యుయ్యబట్టారు. ప్రభుత్వ ఆదాయా నికి భారీగా గండికొడుతూ అధికారులు, కొంతమంది బిల్డర్లు అక్రమ మార్గంలో సొమ్ము చేసుకుంటున్నారని, తాను ప్రత్యక్షంగా అక్రమ నిర్మాణాన్ని గమనించి స్పష్టమైన ఆధారాలతో ఫిర్యాదు చేయగా దానిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పక్క భవనంపై కూల్చివేతల డ్రామా ఆడి, తాను ఫిర్యాదు చేసిన భవనానికి సీజ్ పేరుతో పరోక్షంగా రక్షణ కల్పించి అంతర్గత ంగా పనులను చక్కబెట్టుకునేలా తోడ్పాటు అందించడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్టగా అభివర్ణించారు. గతంలోనే సదరు స్థలాన్ని ప్రజా ఉపయోగ కార్యక్రమాల కోసం విడిచిపెట్టిన బిల్డర్ ఇప్పుడు దానిని నాలుగు ప్లాట్లుగా చూపిస్తూ డబల్ రిజిస్ట్రేషన్ చేయించి ఉమ్మడిగా 8 అంతస్తుల భవనాన్ని నిర్మించడం, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు చూస్తూ కళ్ళు మూసు కోవడం సిగ్గుమాలిన చర్యగా ఆరోపించారు. వెంటనే దీనిపై చర్యలు చేపట్టి కూల్చని పక్షంలో ప్రజాక్షేత్రంలో ప్రత్యక్ష పోరాటానికి అధికారులు సిద్ధంగా ఉండాలని కార్పొరేటర్ రాగం హెచ్చరించారు. రెండు, మూడు రోజుల వ్యవ ధిలో భవనాన్ని నెల మట్టం చేయని పక్షంలో ప్రభుత్వంతోనే తాను తేల్చు కుంటానని, అప్పుడు మున్సిపల్ అధికారులు సదరు అక్రమ బిల్డర్ కు ఏ రకంగా మద్దతునిస్తారో తాను కూడా వేచి చూస్తానని నొక్కి వక్కాణించారు.

# ఈ సృష్టిలో ఎనిమిది రకాల మానవులు జీవిస్తుంటారు : బ్రహ్మర్షి పత్రీజీ

### మహా పిరమిడ్‌లో 8వ రోజు కన్నులపండువగా పత్రీజీ ధ్యాన మహాయాగం




**కడ్తాల్ డిసెంబర్ 28(జనంసాక్షి):** మనుషులో ఎనిమిది స్థితులుంటాయని బ్రహ్మర్షి పత్రీజీ వీడి యా సందేశంలో తెలిపారు.మొదటిదైన మూల ధార స్థితిలో ఉన్నవారికి ఎలాంటి జీవిత లక్ష్యం ఉండదన్నారు.రెండవది స్వాధిష్టానం స్థితిలో ఉన్నవారు నేను గొప్పవాడిని అనే అహంకారం కలిగి ఉంటారని,మూడోవదైన మణిపూరక స్థితిలో గల వారు పైన పటారం లోన లోటారం అనే విధంగా ఉంటారని,నాలుగోదైన అనాహతచక్రం లో ఉన్నవారు ముని లాగా మౌనంగా ఉంటా రని,ఐదోవదైన విశుద్ధ చక్రంలో ధ్యానయోగిలా ఉంటారని,ఆరోవ స్థితి అయిన ఆజ్ఞాచక్రంలో ఉన్నవారి మాటే వేదమవుతుందని చెప్పారు. అలాగే ఏడవదైన సహస్రార స్థితిలో ఉన్నవారు సేవా భావం కల్గివుంటారని,ఏదైన కాని,ఉంటే ఉండని,పోతేపోని అనే వారు ఎనిమిదవ స్థితిలో ఉండేవారని,వారే పిరమిడ్ మాస్టర్లని స్పష్టం చేసారు.మరో సందేశంలో ఏది నిత్యమో ఆదే సత్యమని,మనం దేని వెంబడి పరిగెడుతున్నామో తెలుసుకోవాలన్నారు.

**ప్రాచీనకాలం నుంచి ఆనాపానసతి ఉంది- డాక్టర్ యుగందర్**

ప్రాచీన కాలం నుంచి ఆనాపానసతి ఉందని ,వేదాల్లో,ఉపనిషత్తులో కూడా చెప్పబడిందని డాక్టర్ యుగేందర్ తెలిపారు.అదేవిధంగా గౌత మ బుద్ధుడు లాంటి వారు కూడా ఆనాపానసతి గురించి తెలియజేసారని చెప్పారు.మనసు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు శ్వాస ఒక రకంగా ఉంటుందని,కళ్ళు మూసుకు ంటే అనేక రకాలుగా ఉంటుందని చెప్పారు.శ్రవణం కూడ ధ్యానమే అని స్పష్టం చేసారు.ఎలాంటి ప్రయత్నం లేకుండా శ్వాస ఎలా ఉంటే ఆలానే గమనించాలని సూచి ంచారు. ఉచ్చ్వాస నిచ్చ్వాస లో నిచ్చ్వాస ఎంతో ముఖ్యమైనదని, నిచ్చ్వాసలో చివరి క్షణం మరింత ముఖ్యమైనదని తెలిపారు.ఈ స్థితిలో శ్వాస శక్తి లాగా మారుతుం దని,ఆతర్వాత చైతన్యగా మారి మూలచైతన్యం లోకి వెళు తుందని చెప్పారు.ఈ సమయంలో మన ఆలోచనలు,మన భావోద్వేగాల పరిశుద్ధి జరుగుతోందని,పరిశుద్ధి జరిగిన తర్వాత జరిగేదా నిని నిర్వాణ అంటారని తెలిపారు. అనా పానసతి ని వేదాల్లో ప్రాణప్రాణి సృతి అంటారని వెల్లడిం చారు.ధ్యాస అతి ముఖ్యమైనదని,దృష్టి నుంచి ధ్యాస తయారవుతుందని నిర్మలంగా, తదేకంగా, దయగా చిన్నపిల్లాడిలా ధ్యాసపై దృష్టి పెట్టాలని సూచించారు.

**స్త్రీయే వెలుగు అంశం**

పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఏడవ రోజు నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో "స్త్రీయే వెలుగు"అనే అంశం గురించి చర్చాకార్యక్రమం జరిగింది.ఇందులో ధ్యాన జగత్ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ స్వర్ణలత,సేత్ కౌన్సిలర్ శ్రీనివాసరావు ,సీనియర్ మాస్టర్ సురేష్, పత్రీజీ వెజిటేరియన్ మూమెంట్ ఫౌండర్ సుమంగళి, స్పిరిచ్యువల్ న్యూ ఏజీ సైన్స్ మాగజైన్ మేనేజింగ్ ఎడిటర్ ,సీనియర్ మాస్టర్ శాంతికుమారి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాస్టర్ స్వర్ణలత మాట్లాడుతూ.. స్త్రీ తత్వం,ప్రతి మనిషిలో ఉంటుందని తెలిపారు.స్త్రీ తత్వం అంటే సహనం, అవగాహన, త్యాగం,ఒర్పు,మృదుతత్వం వంటి లక్షణాలను కలిగివుంటారని చెప్పారు.మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్త్రీ ఇద్దరికి తల్లి అవుతుందని,స్త్రీ నుంచే కుటుంబానికి శక్తి అందుతుందని చెప్పారు.మాస్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్నీ చేయగల సమర్థులన్నారు.సృష్టిలో ఉన్నవన్నీ కూడా ఓ స్త్రీలో ఉండడం వలన స్త్రీని సృష్టితో పోలుస్తారని మాస్టర్ సృజన వెల్లడించారు.ధ్యానం ద్వారా స్త్రీ తత్వం తెలుసు కుంటామని చెప్పారు.సాధారణ మహిళగా ఉన్న తాను ధ్యానం ద్వారానే నేడు పలు ప్రాంతాల్లో తిరుగుతూ ధ్యానం,శాకాహారం ప్రచారం చేయగ ల్గుతున్నానని మాస్టర్ సుమంగళ తెలిపారు.

# చదువుల తల్లి సావిత్రీబాయిపూలే అని తెలుసుకోవాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**హైదరాబాద్, (జనంసాక్షి) :** శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపెరిగిపోయి కంప్యూటర్, మొబైల్ ఫోన్‌లలో ముందుకు సాగుతున్న క్రమంలో మూలసూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. హైదరాబాద్ గాంధీ నగర్ లోని సిఎస్బి ఐఏఎస్ అకాడమీలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర- నేటి సమాజానికి అన్వయింపు అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది విద్యా ర్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రా లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నలు మూలల నుంచి డిగ్రీ కళాశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ఆనందంగా ఉందని, మీ మేధస్సు ను పరీక్షిం చుకోవడానికి ఇదో పరీక్ష అని ఆయన అన్నారు. కంప్యూటర్‌లు, మొబైల్ ఫోన్‌లలో అనేక విషయాలు వింటుంటారని, చూస్తుంటారని, ఇంకా అనేక విషయాలను తెలుసుకోవచ్చన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశ అభివృద్ధి

- చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం
- జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 28(జనంసాక్షి):** జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే , కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రత్యేక కేకును మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేసి కార్యకర్తలకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... 1885లో స్థాపించబడిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి నేటికి 141 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, ఆరేపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎండి తాజ్, పత్తి మధుకర్ రెడ్డి, మడుపు మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, మల్యాల సుజిత్ కుమార్, చర్ల పద్మ, వెన్నం రజిత రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రహమాన్, మహమ్మద్ అజీమ్, ములకల ప్రవీణ్, మునిగంటి అనిల్, కల్వల రామ్ చందర్, వంగల విద్య సాగర్ , సరీళ్ల రతన్ రాజు, దన్ను సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల కోసం వెయ్యి కోట్లు కేటాయించండి

### రాష్ట్ర నేతలకు వినతిపత్రాలు సమర్పించిన తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాల



**ముస్తాబాద్ డిసెంబర్ 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రానికి చెందిన గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం 2026,27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు ప్రత్యేకంగా కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ సహా వివిధ విదేశాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వారి సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం పట్ల సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో ఆదివారం గల్ఫ్ సంఘాల ప్రతినిధులు టీపీసీ సీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేష్ గౌడ్, మంత్రి వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు తక్కల్లపెల్లి రవీందర్ రావు, ఎల్. రమణ, బీజేపీ ఎమ్మెల్యేలు కె.వెంకటరమణ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి లను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.గల్ఫ్ కార్మికుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ఎన్నారై శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, స్పష్టమైన ఎన్నారై పాలసీతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. విదేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అందించాల్సిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకూ ఇదే ప్రయోజనం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.గల్ఫ్ కార్మికుల పిల్లల విద్య, మానసిక-సామాజిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించారు. అలాగే 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'ని మరింత బలోపేతం చేయడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, నైపుణ్య శిక్షణ, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ రిక్రూట్‌మెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం 'ప్రవాసీ తెలంగాణ దివస్' నిర్వహించాలని, కేంద్ర విదేశా ంగ శాఖ మంత్రిగా సేవలందించిన పి. శివశంకర్ జన్మదినం ఆగస్టు 10న ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రవాసుల కోసం 'పీవీ ప్రవాసీ భవన్' ఏర్పాటు చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రవాసి బీమా యోజనను విస్తరించడంతో పాటు, హైదరాబాద్‌లో సౌదీ అరేబియా, కువైట్ కాన్సులేట్లు ఏర్పాటు చేయాలని, వలస కార్మికుల హక్కులను పరిరక్షించేలా కొత్త చట్టాల్లో మార్పులు చేయా లని కూడా సంఘాలు కోరినట్లు తెలిపాయి.ఈ కార్యక్రమంలో గల్ఫ్ సం ఘాల ప్రతినిధులు మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికి పండ్ల, తోట ధర్మేందర్, రత్నగిరి వంశీ గౌడ్, వి. వసంత్ రెడ్డి, గజ్జెల అశోక్, చిట్ల మధు, తోట రమేష్, గొల్లపెల్లి సత్యం, బుర్ర తిరుపతి, రేణుక సయోల, మో త్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్ నేత, సయ్యద్ మహబూబ్ పాల్గొన్నారు.

# సంఘ స్థలంలో నిర్మాణాలు చేస్తే అడ్డుకుంటాం

### సేతు సింది నీరడి సంఘం అధ్యక్షుడు అర్గుల్ సురేష్, సలహాదారుడు గంట సదానందం




**ఆర్మూర్, డిసెంబర్ 28 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని పటేల్ పట్వారి,పట్వారి, సేతు సింది నీరడీ సంఘం భవన స్థలంలో రియాల్టర్లు నిర్మాణాలను చేస్తే వేలాదిగా తరలివచ్చి అడ్డుకుంటామని సేతు సింది నీరడి సంఘం అధ్యక్షుడు అర్గుల్ సురేష్, సలహాదారుడు గంట సదానందం అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.పట్టణంలో నడిబొడ్డున ఉన్న విలువైన స్థలాన్ని కొందరు కాజేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సంఘంలో 90 శాతం మాల కులస్తులు సభ్యులుగా ఉండేవార న్నారు. 1986లో రాష్ట్ర ప్రభుత్వం ఈ భవనాన్ని స్వాధీనం చేసుకుంటే తాను హైకోర్టులో కేసు వేసి కలెక్టర్ ద్వారా తిరిగి భవనాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.ఈ స్థలంలో సంఘంలోని అందరికీ హక్కు ఉందని వాటా ఉందన్నారు. అప్పట్లో రూ. 3 లక్షల 50 వేలు చందాలు చేయగా, ప్రభుత్వం ద్వారా రూ. 15 లక్షల నిధులు రావడంతో సేతు సింది నీరడి భవనాన్ని నిర్మించినట్లు చెప్పారు. రూ. 12 కోట్ల విలువగల 4,700 గజాల స్థల స్థలాన్ని రియాల్టర్లు రూ. 2 కోట్లకు కొనుగోలు చేశారన్నారు. 12 కోట్ల ఆస్తిని రూ.2 కోట్లకు ఏ విధంగా కొనుగోలు చేస్తారని వారు ప్రశ్నించారు. ఈ స్థలంపై ఎవరికి అధికారం లేదని,స్థలాన్ని తిరిగి వందలాది మందితో తరలివచ్చి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.అనంతరం ఆర్మూర్ పట్టణంలోని సేతు సింది నీరడీ సంఘం అధ్యక్షునిగా అర్గుల్ సురేష్, ప్రధాన కార్యదర్శిగా దొనకంటి లింగన్నను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షునిగా మారంపల్లి రాజన్న,ఉప కార్యదర్శిగా గైని సంజీవ్,అబ్బ బాబురావు, కోశాధికారిగా మేకల ముత్యం,సభ్యులుగా గున్ని సత్యం,దొనకంటి రాజేందర్,నీరడి దయాకర్, జగ్గుల రాజన్న,ముప్కాల్ రాజేశ్వర్,నీరడి రాజేశ్వర్, పింజ సుదర్శన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ప్రత్యేక నిధులు కేటాయించండి

### సుడా చైర్మన్ కోమటిరెడ్డికి మహమ్మద్ అజీమ్ వినతి



**కరీంనగర్, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** కరీంనగర్ నగర ంలోని 45వ డివిజన్ (పార్ట్ 36,14వ డివిజన్ పరిధి)లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరి ంచాలని అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని ఆదివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వినతి పత్రం సమర్పించారు. డివిజన్‌లో రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లలోకి చేరుతున్న పరిస్థితి నెలకొందని లేఖలో పేర్కొన్నారు. వీధిదీపాలు పనిచేయక రాత్రి వేళల్లో భయాందోళన వాతావరణం నెలకొంటోందని తెలిపారు. ప్రత్యేకంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల లేమి ప్రజల జీవితా లను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని మహ మ్మద్ అజీమ్ పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, 45వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాల సమస్యలను శాశ్వ తంగా పరిష్కరించాలని కోరారు. అవసరమైతే ప్రత్యేక అధికారులను నియమించి పనులను వేగవంతం చేయాల ని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై సుడా చైర్మన్ కోమ టిరెడ్డి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ తెలిపారు.

## సేవాలాల్ మందిర నిర్మాణానికి విరాళం

**రాజేంద్రనగర్, డిసెంబర్ 28(జనంసాక్షి):** కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని లంబాడి తండాలో నిర్మిస్తున్న సేవాలా ల్ మందిరానికి కిస్మత్పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ విరాళం అందించారు.ఎస్.ఎస్. ఫౌండేషన్ తరపున మందిర స్లాబ్ నిర్మాణానికి అవసరమైన స్టీల్‌తో పాటు గ్రానైట్ అందించేందుకు ఆయన అంగీకరిం చారు.ఆదివారం తన కుమారుడు నీరుడు దీపక్ ముదిరా జ్ జన్మదినం సందర్భంగా ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేవాల యాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. లంబాడి తండా ప్రజలు ఐక్యంగా మందిర నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు శేఖర్ ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# జనాభా దామాషా ప్రకారం బీసీలకు కోట,వాటా కేటాయించాల్సిందే

### బీసీ సాధారికత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల సాధనలో వెనుకడుగు వేసేది లేదని, జనాభ దామాష ప్రకారం బీసీలకు కోటా-వాటా కేటాయించాల్సిందేనని బిసి సాదికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు.ఆదివారం వేములవాడలో రాజన్న జిల్లాలో గెలిచిన బీసీ సర్పంచులకు సన్మానం నిర్వహించారు.బీసీ రిజర్వేషన్ల అమల్లో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ,బీసీ రిజర్వేషన్లు అమలు కావొమోనన్న బెంగతో,నిరాశ,నిస్పృహతో పెట్రోల్ పోసుకొని అగ్నికి ఆహుతి అయిన సాయి ఈశ్వర చారికి మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనకు బీసీ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ముందుండి బీసీ ఉద్యమాన్ని నడిపించాలన్నారు.రాజన్న సిరిసిల్లా జిల్లాలో మొత్తం 260 సర్పంచులకు గాను 120 మంది బీసీ సర్పంచులు గెలువడం అందులో బీసీలకు 56 స్థానాలు రిజర్వ్ చేస్తే,జనరల్ స్థానాల్లో 64 మంది సర్పంచులు గెలుపొందడం బీసీల్లో వచ్చిన ఐక్యత,రాజకీయ చైతన్యమేనన్నారు.రాష్ట్రంలో 12,733 సర్పంచ్ స్థానాలకు గాను 2,275 బీసీలకు రిజర్వ్ చేయగా, జనరల్ స్థానాల్లో 2,738 స్థానాలను గెలుచుకుని,మొత్తం 5,013 స్థానాల్లో విజయం సాధించడం రాష్ట్ర బీసీ వర్గాలకే గర్వకారణమన్నారు. జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై ,బీసీల ఐక్యతకై, బీసీలు సంఘటితంగా ఉండి బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా,విద్య,ఉద్యోగ,ఉపాధి పరంగా పలు రిజర్వేషన్లలో,ప్రమోషన్లలో హక్కుల సాధనకై పోరాటాలు చేయుటకు గాను, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ కమిటీలను వేసి సభ్యత్వన మోదు కార్యక్రమాన్ని చేపట్టు చున్నామని,సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురికి సభ్యత్వాన్ని అందించడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు బొప్ప దేవయ్య, మారం కుమార్, కూరగాయల కొమురయ్య,రంగు వెంకటేష్, జిల్లాలోని బిసి సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు భారీ విరాళం



### అందించిన పూర్వ విద్యార్థి

**గంభీరావుపేట డిసెంబర్ 28 (జనంసాక్షి):** మాతృభూమి ఋణం తీర్చుకోవడానికి ఖండాంత రాలు దాటి వేల మైళ్ళ ప్రయాణం ప్రయాణించి అమెరికా నుండి భారత్ కు రావడం గొప్ప విషయమని పలువురు ప్రముఖులు కొనియా డారు. కోమటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి 3 దశాబ్దాల క్రితం గంభీరావుపేటలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మళ్లీ అదే పాఠశాల రుణం తీర్చుకో వడానికి భారీ విరాళం ఇవ్వడం ఆనందదా యకమన్నారు. గంభీరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున కోమటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డిని గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మరియు పలువురు పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మా అనాథాశ్రమ వ్యవస్థాపకుడు, సామాజికవేత్త మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ ఎంతో ఎత్తు ఎదిగిన మట్టి గాలి మమకారాన్ని మరవని గొప్ప వ్యక్తి వేణు గోపాల్ రెడ్డి అన్నారు తాను చదివిన పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఇలాంటి సేవలు ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి కార్యక్రమం గ్రామానికె గర్వకారణం అన్నారు. క్రీడాభివృద్ధికి అన్ని రకాల ఆట సామాగ్రిని అందజేయడంతో పాటు పాఠశాలకు లక్ష రూపాయల మైక్ సెట్ ను అందజేసినందుకు కొనియాడారు అలాగే అడగ్గానే పాఠశాల కిచెన్ గార్డెన్ కు 50 వేల రూపాయల అందజేసినందుకు మరో మారు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలోని సుమారు 300 మంది విద్యార్థులకు బూట్లు అందజేయడానికి ఒప్పుకున్న ందుకు విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశార న్నారు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని విద్యార్థులు వారి భవిష్యత్తుకు బంగారు బాటను వేసుకుంటారన్నారు. అలాగే వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టలక్ష్మి విగ్రహాలను చేయించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్ప ంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ కమలా కర్ రెడ్డి , వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇథనాల్‌పై ఆందోళన

- ఈ నెల 30న ప్రజాభిప్రాయ సేకరణ
- ప్రజాభిప్రాయ సేకరణ స్థలాన్ని గోప్యంగా ఉంచిన యాజమాన్యం
- విషం చిమ్మే పరిశ్రమ వద్ద

వామపక్షాల పార్టీల ఆందోళన మద్దతు కూడా కట్టుకోవడానికి యాజమాన్యంయత్నం





**వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 28 (జనంసాక్షి):** విషం చిమ్మే వాయు కాలుష్యం పరిశ్రమ వద్దంటూ ఆందోళన మొదలయ్యింది. పరిశ్రమ స్థాపిస్తే మనిషి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని మేధావులు ఆందోళన చెందుతున్నారు. భూమి నీరు గాలి కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళనకు దిగారు. ఇప్పటికే పరిశ్రమ స్థాపన రద్దు చేసుకోవాలని న్యాయపోరాటం సాగించారు. ఎలాగైనా పరిశ్రమ స్థాపించాలని యాజమాన్యం రాజకీయంగా మద్దతు కూడగట్టు కోడానికి ప్రయత్నాలు సాగించారు. రైతుల నుంచి వ్యతిరేకత రాకుండా పరిశ్రమ స్థాపన ఉపాధి అవకాశాలపై వారికి వివరించే ప్రయత్నం జరుగుతుంది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల కేంద్రంలో స్థాపించనున్న ఇథ నాల్ పరిశ్రమపై వ్యతిరేక ప్రభావం ఏర్పడింది. వామపక్షాల పార్టీల నాయకులు ఈ పరిశ్రమ స్థాపించడం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించి క్షేత్రస్థాయి నుంచి ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా న్యాయ పోరాటం కోసం మండల తహసిల్దార్ తోపాటు ఇతర అధికారులను కలిసి పరిశ్రమ స్థాపన వ్యతిరేకతపై వినతి పత్రం అందజేశారు. ఈనెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఇప్పటికే ఈ పరిశ్రమ స్థాపనకై నోటిఫికేషన్ వెలువడింది. కానీ ప్రజలకు ప్రజాప్రతినిధులకు ఈ విషయం తెలియదు. ఇప్పటికే పరిశ్రమ స్థాపన కోసం అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలుస్తుంది. చివరగా ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం పరిశ్రమ స్థాపనకు లైన్ క్లియర్ అవుతుంది. దీనిని వ్యతిరేకించాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు యోచిస్తున్నారు. పరిశ్రమను నెలకొల్పకుండా అడ్డుకోవడానికి ఒక జేఏసీ ఏర్పడింది. వారంతా ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్ని స్తున్నారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పడితే నీటి సమస్య ఏర్పడనుంది. దాదాపు రోజుకు 60 వేల నుంచి లక్షలోపు లీటర్ల నీళ్లు అవసరం ఉంటుంది. జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటక పోయిన కారణంగా రోజుకు ఇన్ని లీటర్ల నీళ్లను పరిశ్రమ ఎక్కడ నుంచి సమకూరుస్తుంది అన్నదే అందరి ప్రశ్న. ఒకవేళ పరిశ్రమ ఆవరణలో బోర్లు వేస్తే చెరువులు బోర్లు ఎండిపోయి వ్యవసాయ ఉత్పత్తి మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అందరూ ఆందోళన చెందుతు న్నారు. భూగర్భ జలాలు ఎండిపోతే పంటల సాగు కోసం నీళ్లను ఎలా సమకూర్చిస్తామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫలితంగా వ్యవసాయ సంక్షేమ ఏర్పడి రైతు కూలీలపై ప్రభావం పడే అవకాశం ఉందని వారికి జీవనోపాధి ఉండదని ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా పరిశ్రమల్లో అగ్ని పేలుళ్లు ప్రమాదాలు జరిగితే అప్పారావు నష్టం ఉంటుందని భద్రత కష్టతరమ వుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇథనాల్ పరిశ్రమను మోమిన్ పేట నవాబ్ పేట్ మర్పల్లి మండలాలకు కేంద్రంగా స్థాపించనున్నారు. ఈ పరిశ్రమ వల్ల కాలుష్యం వెదజల్లుతే ఈ మూడు మండలాలలోని కొన్ని గ్రామాలు అన్ని విధాల నష్టపోయే ప్రమాదం ఉంది. పరిశ్రమ కాలుష్యం వల్ల తలనొప్పి వికారం ఉబ్బాసం కంటి చూపు మందగించడం. గర్భ శిశు పై ప్రభావం ఉంటుందని ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం జరుగుతుంది. ఈ విషయమై ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి గీత మాట్లాడుతూ డిసెంబర్ 30 న మోమిన్ పేట్ లో జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో పెద్ద సంఖ్యల ప్రజలు ప్రజా, సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు, పర్యావరణ వేత్తలు పాల్గొనాలని కోరారు. విషపూరితమైన కాలుష్యాన్ని విడుదల చేసి భూమిని, నీటిని, గాలిని కలుషితం చేయ బోయే ప్రైవేట్ ఇంధనాల్ ఫ్యాక్టరీ యొక్క ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొని జిల్లా మోమిన్ పేట ప్రాంతాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ పరిశ్రమ వల్ల హానికర వాయువులు, ప్రమాదకర రసాయనాలు విడు దలై భూగర్భ జలాలు, వ్యవసాయం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన మోమిన్‌పేట్ లో కాలుష్య పరిశ్రమలు స్థాపించడం రైతుల భూములకు, నీటి వనరులకు తీవ్ర హాని చేస్తుందని తెలిపారు. విష పూరిత వాయువులు (ఫార్మాల్డిహైడ్, మిథనాల్) వెలువడి, శ్వాస సమస్యలు, క్యాన్సర్ వంటి గంభీరమైన రోగాలను కలిగిస్తాయి. రోజుకు లక్షల లీటర్ల నీరు దుర్వినియోగం మన చెరువులు, బావులు ఖాళీ అవుతాయి. వ్యవసాయానికి నీరు ఉండదు. నీరు లేక పంట నష్టం జరుగుతుంది. రైతులు, కూలీల జీవనోపాధి పోతుంది. జక్కెపల్లి ప్లాంట్ లాంటి అగ్ని/పేలుడు ప్రమా దాలు వంటి భద్రత భయం ఉంటుంది కావున డిసెంబర్ 30న జరిగే పబ్లిక్ హియరింగ్‌లో ప్రజలు సంఘాల నాయకులు రాజకీయ పార్టీలు పర్యావర ణవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ఇథనాల్ ప్లాంట్ పెట్టకుండా ఆపాలి అన్నారు.

# మొదటి గ్రామ సభలోనే కేంద్రాన్ని నిలదీయాలి




- ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తీర్మానం చేయాలి
- గ్రామగ్రామాన గాంధీ ఫోటోలతో నిరసనలు తెలియజేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి బిల్లులో చేసిన మార్పులపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ భవన్ లో మంత్రులు వివేక్ వెంకట్ స్వామి,అజారుద్దీన్ ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు తమ మొదటి గ్రామ సభలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తిరిగి గాంధీజీ పేరు చేర్చాలని అన్ని గ్రామ పంచాయతీల్లో తీర్మానం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. 2004 లో యుపిఎ ప్రభుత్వంలో సోనియా గాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాడు ఉన్న పరిస్థితుల్లో 2004 కి ముందు ప్రభుత్వాల పనితీరు వల్ల ఏర్పడిన ఇబ్బందుల వల్ల సరిదిద్దడానికి ఆనాడు అనేక మంది మేధావులు ,సామాజిక వేత్తలతో చర్చలు జరిపి ఈ వారి సలహాలు సూచనలతో గ్రామీణ ప్రాంతాలను బతికించడానికి ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.ప్రజల ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందులు లేకుండా వలసలు పోకుండా ఉండడానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి ప్రజల జీవితాలు మార్చిన ఈ పథకం దేశ రూపు రేఖలు మార్చిందని అభివర్ణించారు. 2014 ఎన్నికల్లో ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరిస్తామని బీజేపీ ఎన్నికల్లో హామీ ఇచ్చి అది చేయకపోగా ఉన్న పథకానికి తూట్లు పొడుస్తుందనీ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పేరు తీసేసి జీ రామ్ జీ పేరు పెట్టి గతంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించే దీనిని 60:40 నిధులు భరించేలా చేసి రాష్ట్రాల పై మరింత భారం వేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పథకంపై చేసిన బిల్లుల మార్పు పై వెనక్కి తగ్గాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి దేశ అభివృద్ధి నిర్మాణంలో మహోన్నత కార్యక్రమాలతో దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్లిందని తెలిపారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అన్ని గ్రామాల్లో గాంధీ ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనలు తెలిపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

### జీహెచ్‌ఎంసీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగంలో

# 60 మంది డిఈఈల బదిలీలు

**ఘన వ్యర్థాల నిర్వహణ సమర్థ నిర్వహణ, నగర పరిశుభ్రతను మరింతగా మెరుగుపరిచేందుకు జీహెచ్‌ఎంసీ చర్యలు**

**హైదరాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధి విస్తరణతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఎస్‌డబ్ల్యూఎం) విభాగంలో 60 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను బదిలీ చేస్తూ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన 27 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి అనుగుణంగా జీహెచ్ ఎంసీని 12 జోన్లు, 60 సర్కిల్స్‌గా పునర్వ్యవస్థీకరిచింది. ఈ నేపథ్యంలో విస్తరించిన గ్రేటర్ పరిధిలో చెత్త సేకరణ, నిర్వ హణ సమర్థవంతంగా సాగేందుకు ఈ బదిలీలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్బీ నగర్, షామ్షాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికిందరాబాద్, సేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లలోని సర్కిల్స్‌కు ఈ ఇంజినీర్లను నియమించారు. బదిలీ అయిన ఇంజినీర్లు వెంటనే కొత్త పోస్టుల్లో బాధ్యతలు స్వీకరించాలని, సంబంధిత సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్లు దీనికి సహకరించాలని ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీ విస్తరించిన నేపథ్యంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచేందుకు ఈ చర్యలు దోహదపడనున్నాయి.

### నేడు హనుమకొండ

## కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 28 (జనంసాక్షి) :** హనుమకొండ ఎక్కడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 29వ తేదీన సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## హైదర్ షా కోట్‌లో తాగునీటి సమస్యపై మాజీ డిప్యూటీ మేయర్‌ను కలిసిన కాలనీవాసులు

**రాజేంద్రనగర్, డిసెంబర్28(జనంసాక్షి):** హైదర్షాకోట్ శాంతి నగర్ కాలనీలో తాగునీటి సమస్యపై చర్యలు హైదర్షాకోట్ శాంతి నగర్ కాలనీలోఆదివారం తాగునీటి పైప్‌లైన్ సమస్యను పరిశీలించేందుకు బండ్లగూడ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ని సందర్శించారు. కాలనీవాసులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకు ండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా , డిసెంబర్ 28 (జనంసాక్షి) :** వ్యాయా మం మానసిక వికాసానికి శారీరక దృఢత్వానికి ఎంతగా నో దోహదపడుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ బ్యాంక్ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన చిన్నారుల పార్క్ ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, ఇలాంటి ప్రజా వ్యాయామ, వినోద సదుపా యాలు పిల్లల శారీరక–మానసిక వికాసానికి ఎంతో ఉపయోగకరమని, యువత, పెద్దలు ఆరోగ్యంగా జీవించేందుకు దోహదపడతాయని తెలిపారు. నివాస కాలనీల్లోని ఖాళీ ప్రదేశాలను సద్వినియోగం చేస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.కాలనీ స్థాయిలో ఫిట్‌నెస్, వినోద మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల ఆరోగ్యకర జీవనశైలి అలవడుతు ందని, కుటుంబాలకు అనుకూలమైన సానుకూల వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నా రు. రాబోయే రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బైరె నవీన్ గౌడ్ ఇంద్రయ్య, గిల్బర్ట్, మహేష్, మల్లారెడ్డి, కొండల్ గౌడ్, శ్రీనివా స్, పిల్లి సాయిరాం, కృష్ణ, శివ, గౌస్, గణేష్ కాలనీ అసోసియేషన్ సభ్యులు లచ్చయ్య, విజయ్ కరణ్, భరత్ వ్యాస్, రామోహం రావు, రామమూర్తి, ప్రేమనాథ్, శివరామకృష్ణలు పాల్గొన్నారు.

# బీసీల సాంస్కృతిక విప్లవం రాజ్యాధికారం

- సాధించడానికి ఒక ఉత్తమమైన మార్గం
- ఘనంగా బీసీ జన భోజన మహోత్సవంలో
- బీసీ జాతీయ నేతలు




**హయత్ నగర్, డిసెంబర్ 28 (జనంసాక్షి):** బిసి జన భోజన మహోత్సవాన్ని ఆదివారం హైద రాబాదు వనస్థలిపురం ఆటోనగర్ లోని అనన్య ఎకో రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహిం చారు. ఈ బీసీ జనభోజన మహోత్సవానికి 10,000 మంది హాజరు. ఈ మహోత్సవానికి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు, బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగో నీ బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బి సి జన భోజన కార్యక్రమం బీసీల రాజ్యాధికారానికి దారులు వేస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా సాయి ఈశ్వర చారి కుటుంబానికి కూడా పలువురు మద్దతు ప్రకటించారు. గతంలో బీసీ ఉద్యమాలు తెలంగాణలో చాలా బలంగా నిర్వహించమని భవిష్యత్తులో కూడా ఉద్యమాలు మరింత బలోపేతం చేస్తామని వారు తెలియజేశారు. జన భోజన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమానికి మరింత బలోపేతం చేస్తుందని వారు పేర్కొన్నారు. అత్యంత చారిత్రాత్మకమైన బీసీ జన ప్రజల కార్యక్రమం భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహిస్తామని వారు వివరించారు. నిర్మాణ కమిటీ సభ్యులు బీసీ నేతలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జన భోజన నిర్వహణ కమిటీ సలహాదారులు ఈశ్వరమ్మ యాదవ్, గౌరవ సలహాదారులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, వేములయ్య గౌడ్, కమిటీ సభ్యులు బొమ్మ రఘురాం నేత, చామకూర రాజు, కెవి గౌడ్, విశ్వనాథ పుష్పగిరి, ఉమా యాదవ్, కొండల్ గౌడ్, దుస్స యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# 300 వార్డుల్లో జీహెచ్‌ఎంసీ మెగా పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్

- హైదరాబాద్‌ను మరింత స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్‌ఎంసీ చర్యలు
- నేటి నుంచి జనవరి 31 వరకు ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ ప్రారంభం



**హైదరాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి):** నగర పరిశుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, దీర్ఘకాలికంగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అతిపెద్ద పారిశుద్ధ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 29 నుంచి జనవరి 31, 2026 వరకు ఈ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ 300 వార్డులను కవర్ చేస్తూ పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నారు. వార్డుల పునర్విభజన అనంతరం నిర్వహిస్తున్న తొలి సమగ్ర పారిశుద్ధ్య డ్రైవ్ ఇదే. నగరాన్ని దీర్ఘకాలంగా పోగుబడిన వ్యర్థాల నుంచి విముక్తం చేయడంతో పాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ పేర్కొంది. ఈ డ్రైవ్‌కు సూక్ష్మంగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నారు. డిసెంబర్ 29న ఫుట్ ఓవర్ బ్రిడ్జిల శుభ్రతతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం, తదుపరి రోజుల్లో ఫ్లై ఓవర్లు ,రోడ్డు పక్కలు, డివైడర్లు, సెంట్రల్ మీడియన్లు, కర్బ్ స్టోన్లు,చెరువులు, నాలాలు, ఫుట్‌పాత్‌లు, పార్కులు , నిర్మాణ–కూల్చివేత వ్యర్థాల తొలగింపు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి విభిన్న కార్యకలాపాలను క్రమబద్ధంగా చేపట్టనున్నారు. ఈ డ్రైవ్‌లో చెత్త నిల్వ ప్రాంతాల పూర్తిస్థాయి నిర్మూలన, పచ్చి వ్యర్థాల తొలగింపు, దీర్ఘకాలంగా పోగుబడిన వ్యర్థాల తొలగింపుకు డ్రైవ్‌లో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. అంతేకాకుండా, లను సెల్ఫీ పాయింట్లుగా మార్చి, గోడచిత్రాలు, రంగోలి డిజైన్లు, మొక్కలు నాటడం ద్వారా నగర సౌందర్యాన్ని పెంపొందించనున్నారు. ఈ మెగా సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమానికి ప్రజల భాగస్వామ్యం కీలకంగా భావించిన జీహెచ్‌ఎంసీ, విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టనుంది. పిల్లలు, యువత, వృద్ధులతో స్వచ్ఛత ప్రతిజ్ఞలు ఈ–వేస్ట్ సేకరణ డ్రైవ్‌లు ,గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీల్లో పునర్వినియోగ వస్తువుల సేకరణ, పాఠశాలల్లో తడి, పొడి, హానికర వ్యర్థాల వేర్పాటు, ఆన్‌సైట్ కంపోస్టింగ్‌పై అవగాహన వంటి కార్యక్రమాలు డ్రైన్ లో భాగంగా అధికారులు పౌర భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు. అలాగే బహిరంగ మూత్ర విసర్జన ,చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయడం, అక్రమంగా వ్యర్థాలు వేయడం వంటి చర్యలపై తక్షణమే స్పందిస్తూ స్పాట్ లోనే బాధ్యులపై జరిమానాలు విధిం చనున్నారు. వీటితో పాటు రోడ్లపై ఉన్న స్క్రాప్ వాహనాలు, పాడైపోయిన ప్రజా మరుగుదొడ్లు తొలగించనున్నారు. ప్రజా మరుగుదొడ్ల పరిసరాల్లో శుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి వినియోగ సౌలభ్యాన్ని మెరుగుపరచనున్నారు. ఈ డ్రైవ్‌ను విజయవంతంగా అమలు చేయాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, వ్యర్థాల నిర్వహణ ఏజెన్సీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన ప్రాజెక్ట్ అధికారులు ప్రత్యేక రిసోర్స్ పర్సన్లను నియమించి లను క్షేత్రస్థాయిలో పరిశీలించను న్నారు. తక్షణ పారిశుద్ధ్య చర్యలు చేపట్టడమే కాకు ండా , దీర్ఘకాలికంగా స్థిరమైన పరిశుభ్రత అలవా ట్లను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ మెగా డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు. మెగా సానిటేషన్ డ్రైవ్ విజయవంతంకు హైదరాబాద్‌ను దేశానికి ఆదర్శ నగరంగా మార్చేందుకు ప్రతి పౌరుడు తనవంతు సహకారం అందించాలని కమిషనర్ కోరారు.

# యువత వ్యాపారం వైపు అడుగులు వెయ్యాలి

- కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- బోడుప్పల్‌లో కుబేర ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం
- ముఖ్య అతిథులుగా మంత్రి గడ్డం వివేక్ , మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ,మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ





**బోడుప్పల్ డిసెంబర్ 28 (జనంసాక్షి):** జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన కుబేర ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ , మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ,మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇలాంటి వ్యాపార సంస్థల ప్రారంభంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధంగా ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణ ఉండాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,ఫీర్జాదిగూడకార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ , బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ డిప్యూటి మేయర్ కుర్రి శివకుమార్ గౌడ్ ,నిర్వహకులు మాజీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్ కుమార్ ,మాజీ వార్డు సభ్యులు బోమ్మక్ రమేష్ ,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బోమ్మక్ విశ్వనాథ్ ,మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోమ్మక్ అజయ్ ,మాజీ కార్పొరేటర్ లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు బోమ్మక్ నిఖిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్వయం ఉపాధికి భారీ ఊతం

- 1,113 మహిళా సంఘాలకు రూ.81.97 కోట్ల రుణ పంపిణీ
- బ్యాంకు లింకేజీ లక్ష్యం రూ.91.60 కోట్లు
- స్త్రీనిధి రుణాల లక్ష్యం పెంపు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (జనంసాక్షి):** మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి రంగంలో రాణించేందుకు ప్రభు త్వం బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి పథకాల ద్వారా భారీగా రుణాలు అందజేస్తోంది. ఈ రుణాలను వినియోగించుకుని మహిళలు వివిధ రకాల కుటీర పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు ప్రారంభిస్తూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో బ్యాంకు లింకేజీ కింద 1,204 మహిళా సంఘాలకు రూ.91.60 కోట్ల రుణాలు మంజూరు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటివరకు 1,113 మహిళా సంఘాలకు రూ.81.97 కోట్ల రుణాలను విజయవంతంగా పంపిణీ చేసింది. మిగిలిన లక్ష్యాన్ని కూడా త్వరలోనే పూర్తి చేసి, లక్ష్యాన్ని మించిపోయేలా రుణాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో బ్యాంకు లింకేజీ లక్ష్యాలను పూర్తిగా సాధించడం ద్వారా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రంలో తొలి ఐదు స్థానాల్లో నిలిచిందని డీఆర్‌డీఏ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాదీ అదే స్థాయిలో ప్రగతి సాధించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

**రుణాల పంపిణీ ఇలా....**

జిల్లా రూరల్ ప్రాంతంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మండలంలో 408 మహిళా సంఘాలకు రూ.31.06 కోట్లు, ఎంసీపల్లిలో 412 సంఘాలకు రూ.25.49 కోట్లు, శామీర్‌పేట మండలంలో 293 సంఘాలకు రూ.25.41 కోట్లు బ్యాంకు లింకేజీ కింద రుణాలు అందజేశారు.

**స్త్రీనిధి రుణాలకు ప్రాధాన్యం...**

అలాగే, వ్యవసాయం, పిల్లల విద్య, ఆరోగ్యం, చిన్న ఉపాధి వ్యాపారాల కోసం స్త్రీనిధి కింద కూడా మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది స్త్రీనిధి రుణాల లక్ష్యాన్ని మరింత పెంచినట్లు అధికారులు తెలిపారు.

**డీఆర్‌డీఏ జిల్లా అధికారి సాంబశివరావు మాట్లాడుతూ...**

“2025%–26 ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని మించి రుణాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. స్త్రీనిధి కింద కూడా మరిన్ని రుణాలు మంజూరు చేస్తాం. రుణాలు తీసుకున్న సభ్యులు ప్రతి నెలా క్రమం తప్పకుండా కిస్తులు చెల్లించాలి” అని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
29 డిసెంబర్ 2025

# అభివృద్ధిలో మధిర ఉరకలు పెట్టాలి

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం
- మున్సిపల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**మధిర, డిసెంబర్ 28 (జనంసాక్షి) :** స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర.. ఈ పట్టణంలో అభివృద్ధినీ ఉరకలు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. దేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగాన్ని కాపాడడానికి 86 మందితో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన అద్భుతమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర పట్టణ ప్రజల అవసరాలు డ్రైనేజీ ఇతర ఏ సేవలకైనా మాకోసం ఒక కార్యాలయం ఉంది, సిబ్బంది ఉన్నారు అన్న భావన కల్పించేందుకు ఈ భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. భారత స్వాతంత్ర సమరానికి పునాది పడింది మధిర పట్టణాల్లోనే, స్వాతంత్ర సమర యోధులకు ఆశ్రయం కల్పించిందని తెలిపారు. గ్రంథాలయ ఉద్యమం ఆంధ్ర మహాసభలకు మధిర కేంద్రంగా కొనసాగిందని వివరించారు. మధిరలో నివసించేందుకు ప్రజలు పోటీ పడుతున్నారని, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని, భూ సేకరణకు నిధులు కూడా కేటాయించామని తెలిపారు. మధిర పట్టణ విస్తీర్ణనతో పిల్ల నుంచి డ్రైనేజీ నీరు బయటికి రాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నట్టు తెలిపారు. ఇళ్లలోంచి వచ్చే నీటిని ట్రీట్మెంట్ చేసి బయటకి పంపుతామని, వరద నీటి కోసం మరో ప్రత్యేక వ్యవస్థను నిర్మిస్తాం తొందర్లోనే వాటికి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం సంబంధిత అధికారులు, వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అదనపు కలెక్టర్ ను ఈ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నియమించాం వారిపైన కలెక్టర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. వర్షం రాగానే కరెంటు స్తంభాలపై చెట్లు పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఈ సమస్యను పరిష్కరించేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఎంత గాలి, వర్షం వచ్చిన కరెంటు సరఫరా నిలిచిపోవడం అనేది ఉండదని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్టే మధిర పట్టణంలోని పేదలు నివసించడానికి జి ప్లస్ టు టవర్స్ తో హౌసింగ్ కాలనీ నిర్మించబోతున్నాం త్వరలోనే ఈ కార్యక్రమానికి భూమి పూజ చేస్తామని డిప్యూటీ సీఎం వివరించారు. కోర్టు కొత్త బిల్డింగ్ పనులు శరవేయంగా సాగుతున్నాయని అన్నారు. మధిర పరిసర ప్రాంతాల్లోని రైతులు వారి ఉత్పత్తులను మధిర పట్టణంలో అమ్ముకునేందుకు, మధిర పట్టణ వాసులకు తాజా కూరగాయలు అందుబాటులోకి తెచ్చేందుకు రైతు బజార్ ఏర్పాటు చేశానని డిప్యూటీ సీఎం అన్నారు. మధిర పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలన్న ఆలోచనతో, మన పిల్లలు చదువుకుంటేనే మధిర పట్టణానికి భవిష్యత్తు ఉంటుందన్న దూరదర్శితో డిగ్రీ, జూనియర్, కళాశాల తోపాటు హై స్కూల్ భవనానికి కొత్త బిల్డింగులు నిర్మిస్తున్నాం ఈ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలిచామని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిరను విద్యా కేంద్రంగా మార్చాలని ఆలోచనతోనే అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ లను తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రపంచీకరణతో పరిశ్రమల్లో కొత్త టెక్నాలజీని వినియోగిస్తున్నారు ఆ పరిశ్రమల్లో ఉపయోగించే యంత్రాలను మన ఐటిఐలో ప్రవేశపెట్టి వాటిని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి మన మధిర నియోజకవర్గానికి చెందిన యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. త్వరలో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పనులకు భూమి పూజ చేస్తానని అన్నారు. మధిర పట్టణంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను మంజూరు చేశామని తెలిపారు. ఈ పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమలు పెట్టుకోవడానికి అవసరమైన కరెంటు, నీళ్లు, రోడ్డు, మార్కెట్ వంటి అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకుంటే పరిశ్రమలు పెట్టుకునేందుకు స్థలాలు కేటాయిస్తాం అన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టే మధిర పట్టణంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు. మధిర పట్టణం మన అందరిదీ పట్టణానికి సమీపంలో అమరావతి నగరం, బందర్ పోర్టు, రైల్వే ట్రాక్, నాలుగు గ్రీన్ ఫీల్డ్ హైవేలు వెళ్తున్నాయి ఇక్కడ ఉత్పత్తి చేసే వస్తువులన్నిటిని సులభంగా రవాణా చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఎవరికి ఏ ఆలోచన ఉన్న తనతో పంచుకోవాలని డిప్యూటీ సీఎం పట్టణ మేధావులు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. మధిర పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతోంది, ఐదు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం, జమలా పురం ఆలయాన్ని టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేస్తున్నాం అభివృద్ధి నియోజకవర్గంలో మొత్తంగా టెంపుల్, ఎకో టూరిజం అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.

# ఆర్థిక అస్థిరతకు ఆలోచనా విధానమే కారణం

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సమాజంలో ఆర్థిక అస్థిరతకు మనిషి ఆలోచనా విధానమే ప్రధాన కారణమని, ఆడంబరాలు, అనవసర ఖర్చులను వీడి అప్పులు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో భాగంగా అనిశెట్టి రజిత వేదిక పై ఆదివారం సాయంత్రం పుస్తక స్ఫూర్తి/పుస్తకం ఒక దారిదీపం చర్చా కార్యక్రమం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, సీనియర్ పాత్రికేయులు కే.శ్రీనివాస్‌లు... ఇద్దరు కలిసి ప్రసంగకర్తలు రమ మేల్కొటే, పాశం యాదగిరి, మాడభూషి శ్రీధర్, గోరటి వెంకన్నలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజ్ఞానం పెరిగినా మనిషి ఇంకా అప్పుల ఊబిలోనే ఉండటం విచారకరమన్నారు. ప్రభుత్వాలు వేల కోట్లు సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తున్నా, ఆ సంపద పేదవాడి ఇంట నిలవకపోవడానికి కారణం కార్పొరేట్ విద్య, వైద్యం పేరిట జరుగుతున్న వృథా ఖర్చులేనని విశ్లేషించారు. 'ప్రభాత' స్ఫూర్తితో గ్రామాల్లోకి.. వచ్చే ఐదేళ్లలో అప్పులు లేని సమాజాన్ని చూడాలన్న లక్ష్యంతో 'ప్రభాత' అనే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. అధికారులు, కవులు, కళాకారులను ఏకం చేసి గ్రామ గ్రామాన నాటికలు, కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. చిన్నప్పుడు పాఠశాలల్లో ఉండే ప్రభాత భేరి స్ఫూర్తిని మళ్ళీ తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.కోటి రూపాయలతో పుస్తకాల పంపిణీ ప్రజల్లో ముఖ్యంగా మహిళలు, యువతలో పఠనాశక్తిని పెంచేందుకు తమ శాఖ తరపున కోటి రూపాయల వ్యయంతో స్ఫూర్తిదాయక పుస్తకాలను కొనుగోలు చేస్తున్నట్లు జూపల్లి ప్రకటించారు. వీటిని గ్రామ పంచాయతీలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలకు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. కేవలం పుస్తకాలు చదవడం ద్వారానే కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయని, అది సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు

- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో 252 జీవోపై విన్నవించాలి
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ



**యాదగిరిగుట్ట (జనంసాక్షి) :** అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252పై రాష్ట్రవ్యాప్తంగా టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంత్రులను, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు వినతిపత్రాలు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానించిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ వివరించారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం టియూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో నంబర్ 252పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు తెలిపిన నేపథ్యంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ఏకగ్రీవంగా కమిటి నిర్ణయిందన్నారు. ఇందులో భాగంగానే ప్రజా ప్రతినిధులకు మొదటగా వినతి పత్రాలు ఇచ్చి, అసెంబ్లీలో వారు చర్చించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. జీవో 252 కారణంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య కార్యాచరణ చేపట్టాలని నిర్ణయిస్తూ, ప్రభుత్వంతో చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం రావాలని, లేనిపక్షంలో పోరాట మార్గాన్ని అనుసరిస్తామన్నారు. డెస్క్ జర్నలిస్టులకు రెండు కార్డుల విధానాన్ని తెచ్చి తీరని అన్యాయం చేసిందని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. పెద్ద పేపర్లతో పాటు మధ్య చిన్న తరహా పత్రికలకు, శాటిలైట్ చానల్స్ కు పెద్ద సంఖ్యలో కార్డులు తగ్గించడం, కేబుల్ చానల్స్ కు రాష్ట్ర స్థాయిలో అసలు కార్డు లేచి లేకుండా చేయడం జీవో ఉద్దేశాన్ని అర్థం చేస్తుందని అన్నారు. జర్నలిస్టులకు అన్యాయం జరిగే ఇలాంటి జీవో సవరణ చేయడం గానీ, నూతన జీవో తీసుకురావడం గాని ఈ ప్రభుత్వం వెంటనే చేయాలని ఆయన కోరారు. ఇళ్ల స్థలాల సమస్యపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. చిన్న పత్రికల ఎంప్యానల్మెంట్ సమస్య పరిష్కారం కోసం సమాచార శాఖ భవన్ ముట్టడి కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుడతామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ మాట్లాడుతూ జీవో 252ను స్పష్టత లేకుండా జర్నలిస్టు యూనియన్లతో సంప్రదింపులు జరపకుండా విడుదల చేశారని ఆరోపించారు. గతంలో జీవో 239 రూపకల్పన సమయంలో నిపుణుల కమిటీ సూచనల మేరకు డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాజా జీవో 252లో ఆ స్ఫూర్తి పూర్తిగా లోపించిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హాజారీ, కోశాధికారి యోగానంద్, రాష్ట్ర టెంజు అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి రమణ, ఐజేయూ జాతీయ నాయకులు భాస్కర్, తిరుపతి నాయక్, రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్యగౌడ్, సుధాకర్, లెనిన్, రాజ్ నారాయణ, రాంగోపాల్, సి హెచ్ .సుధాకర్,నవీన్ కుమార్ యారా తో పాటు అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జర్నలిస్టులు హాజరయ్యారు..

# ఫిలింఛాంబర్ నూతన అధ్యక్షుడిగా డి.సురేష్ బాబు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత కీలకమైన 'తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్' ఎన్నికల పర్వం ముగిసింది. హోరాహోరీగా సాగుతాయని భావించిన ఈ ఎన్నికల్లో 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించింది. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా దగ్గుబాటి సురేష్ బాబు ఎన్నికయ్యారు. మొత్తం 44 కార్యవర్గ సభ్యుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ప్యానెల్ 28 స్థానాలను కైవసం చేసుకోగా, మన ప్యానెల్ 15 స్థానాలకు పరిమితమైంది. ఛాంబర్ పగ్గాలను సమర్థంగా నిర్వహించగల అనుభవం, పరిశ్రమ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న సురేష్ బాబు అధ్యక్షుడిగా రావడంతో టాలీవుడ్‌లో కొత్త ఉత్తేజం కనిపిస్తోంది. ఈసారి కార్యవర్గంలో అనుభవజ్ఞులతో పాటు యువ నిర్మాతలకు కూడా సముచిత స్థానం దక్కింది. ఉపాధ్యక్షులుగా ప్రముఖ నిర్మాతలు సూర్యదేవర నాగ వంశీ, భారత్ చౌదరిలు బాధ్యతలు చేపట్టనున్నారు. పంపిణీ, నిర్మాణ రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్న వీరి ఎన్నిక చిత్ర పరిశ్రమ బలోపేతానికి దోహదపడుతుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సురేష్ బాబు నేతృత్వంలోని టీమ్‌లో సెక్రటరీ (కార్యదర్శి)గా కొల్లా అశోక్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా మోహన్ వడ్లపట్ల, విజయేందర్ రెడ్డి, ట్రెజరర్ (కోశాధికారి)గా ముత్యాల రామదాసు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ సురేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. లోకల్, నాన్ లోకల్ ఇష్యూస్‌ను సాల్వ్ చేస్తామన్నారు. అలాగే రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను కలుస్తామని చెప్పారు. తెలుగు చిత్ర పరిశ్రమను బెటర్ ఇండస్ట్రీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఇక్కడ ఎంప్లాయ్మెంట్ క్రియేట్ చేస్తామని, మేమంతా కలిసి పని చేస్తామని అన్నారు. ఇక్కడ ఏ నిర్ణయమయినా అందరం కలిసే తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఏటీఎంల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

- 5 లక్షల 10 వేల నగదు,2 కార్లు, 7 సెల్ ఫోన్లు ఐరన్ ప్లేట్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సెంట్రల్ జోన్ డిసిపి కవిత




**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 28 (జనం సాక్షి) :** ఏటీఎం కేంద్రాలకు కన్నం వేసి చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర ముఠా కు చెందిన ఏడుగురు నేరస్థులను సిసిఎస్, కాజీపేట పోలీసులు సంయుక్తంగా పట్టుకొని , వీరి నుండి పోలీసులు 5లక్షల 10వేల రూపాయల నగదు, రెండు కార్లు, ఏడు సెల్‌ఫోన్లు, నేరానికి వినియోగించే ఐరన్ ప్లెట్లను మరియు డూప్లికేట్ తాళం చెవులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాజస్తాన్ రాష్ట్రం అల్వార్ జిల్లా మాల్కిడా తాలూకాఉ చెందిన ఆరిఫ్ ఖాన్, సర్ఫరాజ్, యం.ఆష్ మహ్మద్, షాపుస్ ఖాన్, షారూఖాన్, అస్లాం ఖాన్, యం.షారుఖాన్, సమీర్ ఖాన్ నిందిఉతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు సంబందించి వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో వీరి మధ్య పరిచయం వుండటంతో నిందితులందరు కలిసి మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. ఈ సంపాదన వీరి జల్సాలకు సరిపోకపోవడంతో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఓ పరిచయస్తుడి ద్వారా ఎస్.బి.ఐ బ్యాంక్‌కు సంబంధించిన ఏటీఎంలలో నకిలీ తాళం, ఏటీఎంలో టెక్నిక్ ఉపయోగించి ఖాతాదారుల ఖాతాల్లోంచి డబ్బులు దొంగలించేవారు. ఈ తరహా చోరీలపై బ్యాంక్ అధికారులకు పలు ఫిర్యాదులు రావడంతో బ్యాంక్ అధికారులు పెట్రోకంపెనీకి చెందిన పాత ఏటీయం మిషన్ స్థానంలో నూతన ఏటీయంలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ముఠా చోరీలు చేసేందుకు అవకాశాలు సన్నగిల్లడంతో ఈ ముఠా సభ్యులు ఈ తరహా ఏటీయం మిషన్లు వున్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, అంధ్రప్రదేస్, మధ్యప్రదేశ్, పంచిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో మొత్తం 40 కి పైగా చోరీలకు పాల్పడ్డాడరు. ఇదే తరహా చోరీలు చేసేందుకు వరంగల్ ట్రై సిటికి రెండు కార్లలో చేరుకున్న ఈ ముఠా ముందుగా నగరంలో పెట్రో ఏటీయం మిషన్లు వున్న ఏటీయం కేంద్రాలు గుర్తించి గత నవంబర్‌తో నుండి ఇప్పటి వరకు 7 ఏటీయం కేంద్రాల్లో ఈ ముఠా సభ్యులు చోరీలకు పాల్పడి మొత్తం 12లక్షల 10వేల రూపాయల చోరీకి చేసారు. ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు చోరీలకు పాల్పడగా, కాజీపేట, హన్మకొండ, మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చోరీకి పాల్పడ్డారు. నగదు పోయిన విషయం ఖాతాదారు సంబంధిత బ్యాంకులలో ఫిర్యాదు చేయగా, బ్యాంకు వారు థర్డ్ పార్టీ అయిన ఎటిఎం సెక్యూరిటీ మరియు మెయింటెనెన్స్ చేసే సంస్థ అయిన (ఫైనాన్సియల్ సాఫ్ట్ వెర్ సెక్యూరిటీస్ లిమిటెడ్) వాళ్లకు సమాచారం ఇవ్వగా వారు ఈ చోటీలపై పోలీసులకు ఫిర్యాదులు చేయగా అప్రమత్తమైన పోలీసులు, పర్యవేక్షణలో క్రైమ్స్ అదనపు డీసీపీ బాల స్వామి, క్రైమ్ మరియు కాజిపేట్ ఏసిపిలు సదయ్య, ప్రశాంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు చేశారు. పోలీసులు టెక్నాలజీ సాయంతో నిందితులపై నిఘా పెట్టారు. ఆదివారం ఉదయం ఖాజీపేట చౌరస్తా ప్రాంతంలోని పెట్రో కంపనీకి చెందిన ఏటీయం కేంద్రాల్లో తిరిగి చోరీ చేసేందుకు కార్లలో వచ్చి ఎవరు లేని సమయములో ఏటీఎం డోర్ ఓపెన్ చేసి దానికి స్టికర్ అతికించిన ఐరన్ ప్లేట్‌ని బిగిస్తుండగా పోలీస్ వారు రాగ వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు ఈ ముఠా సభ్యులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ ఉన్నతాదికారులతో పాటు సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఏఓ సల్మాన్ పాషా, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ శ్రీనివాస్ రాజు, హెడ్ కానిస్టేబుళ్ళు మషేశ్వర్, శ్రీనివాస్ కానిస్టేబుళ్ళు విష్ణు, కుమారస్వామి, శ్రీధర్, హన్మంతు, వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.

# మిర్యాలగూడ చరిత్రలో అన్నబీమోజు ఆచారి ఒక అధ్యాయం

- జన హృదయ నేత పుస్తక ఆవిష్కరణలో పలువురు వక్తల ఉద్ఘాటన
- పుస్తకాన్ని ఆవిష్కరించిన కౌన్సిల్ చైర్మన్ గుత్తా



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కాలమే, కొందర్ని ఇష్టంగా కంటుందని అలాంటి వాళ్ళే చరిత్రకు కొత్త చరిత్రను అందిస్తారని శాసన మండలి లో ప్రతిపక్ష నేత డా.సిరికొండ మధుసూధనా చారి అన్నారు. విశ్వకర్మియులు నాగరికతకు సృష్టికర్తలని తెలిపారు. మిర్యాలగూడెం నిర్మాణంలో అన్నబీమోజు మదనా చారి అలియాస్ ఆచారి కుటుంబం పాత్ర మరువలేనిదని తెలిపారు. ఆదివారం మిర్యాలగూడలోని కేసీఆర్ కళాభారతి ప్రాగణంలో వందలాది మందితో జరిగిన 'జన హృదయ నేత' అన్నబీమోజు ఆచారి పుస్తకాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధుసూధనా చారి మాట్లాడుతూ ఆచారి జీవించింది తక్కువ కాలం అయిన ఎక్కువ చరిత్రను సృష్టించారని చెప్పారు. ఇలాంటి వాళ్ళు సమాజంలో అరుదుగా ఉంటారని చెప్పారు. 35 సంవత్సరాల ప్రజాస్వామ్య దేశములో రాజ్యాధికార పంపిణి ఏ విధంగా జరిగిందని తాను ప్రశ్నించుకొని రాజకీయ రంగంలోకి వచ్చానని తన ఆత్మను ఆవిష్కరించారు. ఒక విశ్వకర్మియుడిగా నాకు నేను ప్రశ్నించుకోవడం వలనే 1984లో తొలి విశ్వకర్మ శాసన సభ్యుడిగా గెలిచి అసెంబ్లీ కి వచ్చానన్నారు. విశ్వకర్మ జాతీయుడిగా పుట్టినందుకు గర్విస్తున్నానని అన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో జరిగిన వీర తెలంగాణ పోరాటానికి అన్నీ రకాల ఆయుధాలను ఆ పోరాటంలోకి దూకిన యోధులు విశ్వకర్మీయులే అన్నారు. మిర్యాలగూడలో 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న యోధుడు అన్నబీమోజు ఆచారి చరిత్ర ఆలస్యంగా తెలుస్తున్నందుకు చింతిస్తున్నానని దానికి కారణం చరిత్రలో విశ్వకర్మియుల త్యాగాల చరిత్ర ఎక్కడ లిఖించబడకపోవటమే అన్నారు. అన్నబీమోజు ఆచారి పుస్తకం – చారిత్రక కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని అన్నారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ స్నేహితుణ్ణి రక్షించడానికి వెళ్లి ప్రాణ త్యాగం చేసిన త్యాగశీలి ఆచారి అన్నారు. ప్రతి ఉద్యమంలో కార్యకర్తలు ఎన్నో త్యాగాలను చేస్తేనే ఉద్యమాలు విజయాలు సాధిస్తున్నాయని అని అన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్ మాట్లాడుతూ చరిత్ర నాయకులది కాదని త్యాగాలు చేసి, నెత్తురు ధార పోషిన అన్నబీమోజు ఆచారి లాంటి వారిదని చెప్పారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలుగా పనిచేసిన కార్యశూరుల చరిత్రలు మాత్రం ఇంత వరకు చరిత్రకు ఎక్కలేదని అదే అసలు చరిత్రకు పునాది అవుతుందని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి, పట్టణ అభివృద్ధికి అన్నబీమోజు ఆచారి చేసిన సేవకు గుర్తుగా అయన విగ్రహాన్ని మిర్యాలగూడలో ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ అన్నబీమోజు ఆచారి కుటుంబానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా తన తండ్రి తిప్పన చిన్న కృష్ణారెడ్డి కుటుంబానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని ఆప్యాయతల పేగుబంధాలను వివరించారు. ఎమ్మెల్సీ ఎంసి.కోటిరెడ్డి, శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్నబీమోజు ఆచారి చేసిన కృషిని సామాజిక చింతనను ప్రజలతో సంబంధాలను రాజకీయాలకు అతీతంగా ఉండాలని తెలిపారు. మాజీ జెడ్పి చైర్మన్ సి.డి రవికుమార్ మాట్లాడుతూ మిర్యాలగూడ నిర్మాణంలో అన్నబీమోజు కుటుంబం పాత్రను విశ్లేషించి చెప్పారు. నల్లమోతు సిద్ధార్ధ మాట్లాడుతూ అన్నబీమోజు ఆచారి చరిత్ర ఈ నాటి సామాజిక రంగంలో పనిచేస్తున్న యువకులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. పుస్తక రచయిత తాటికొండ రమేష్‌ను సభా వేదిక ఘనంగా సత్కరించింది. అన్నబీమోజు ఆచారి తనయులు జితేంద్ర చారి, తెలంగాణ ఉద్యమకారుడు అన్నబీమోజు నాగార్జున చారిల కృషిని పలువురు వక్తలు అభినందించారు. ఈ సభలో పలువురు బిసి జె.ఎ.సి సంఘాల నాయకులు, విశ్వకర్మ సంఘాల నేతలు, గడగోజు చంద్రశేఖర్, మారం శ్రీనివాస్, ధనావత్ చిట్టిబాబు నాయక్,మండలోజు సైదా చారి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి.షోయబ్ తదితరులు ఉన్నారు..

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370